19-05Pg1exHMNWJQEBPR:Layout 1 5/19/23 12:08 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 108, పేజీలు : 10+6 వెల : 6.50



జల్లికట్టుపై నిషేధం లేదు స్పష్టం చేసిన సుప్రీం కోర్టు 2లో

విశాఖపై మత్తు పడగ భారీగా డ్రగ్స్ సరఫరా 13లో


# పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు

## ● అనంతరం గృహనిర్మాణం చేపట్టాలి ● ఇప్పటికి 3.70 లక్షల నిర్మాణాలు పూర్తి ● వివిధ దశల్లో 8.64 లక్షలు పైగా ఇళ్ల నిర్మాణం ● సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి ఆర్-5 జోన్‌తో సిఆర్‌డిఎ పరిధిలో లబ్దిదారులైన పేదలందరికి ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమాన్ని తక్షణం ఆరంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు వెంటనే ఇళ్లను నిర్మించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. గృహని ర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను నిర్వహించారు.నవరత్నాల్లో భాగంగా పేద లందరికి ఇళ్ళు కార్యక్రమంపై సిఎం జగన్‌కు ఈ సమావేశంలో అధికారులు వివరాలు అందించారు.గడిచిన 45 రోజుల్లో గృహనిర్మాణం కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు.ఇప్పటి వరకు 3.70లక్షల ఇళ్లు పూర్తయినట్లు తెలిపారు.రూఫ్ లెవల్,ఆ పైన నిర్మాణంలో 5.01 లక్షల ఇళ్లు ఉన్నాయన్నారు. త్వరలోనే వీటినిర్మాణం పూర్తవుతుందని అధికారులు వెల్లడిం చారు. మరో 45 రోజుల్లో వీటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.బెస్‌మెంట్ లెవల్ దాటి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు 8.64లక్షలుపైనే ఉన్నాయన్నారు.వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తామని అధికారులు వెల్లడించారు.వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.సిఎం జగన్ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణంలో వాడే మెటీరియల్ నాణ్యతపై ఎప్పుటికప్పుడు పరీక్షలు చేస్తున్నామని అధికారులు స్పష్టం చేసారు. సిఎం ఆదేశాల మేరకు ఇళ్ల లబ్దిదారులైన మహిళలకు మరింత భరోసాఆ బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం అమలు చేస్తు న్నామన్నారు.ఇప్పటి వరకు 11.03 లక్షల మందికి రూ.35వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 11.03లక్షల మందికి రూ.35వేలు చొప్పున రుణాలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. రూ.3886.76 కోట్ల మేరకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. టీడ్కో ఇళ్ళ ఫేజ్-1కు సంబంధించి 1,50,00 ఇళ్లలో ఇప్పటికీ 1.39లక్షలు పూర్తయ్యాయి.30 ప్రాంతాల్లో 5.564 ఇళ్ళు అప్పగించామని అధికారులు వెల్లడించారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. రెండో విడుతకు సంబంధించిన 1,12,092 ఇళ్లు సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యలో లబ్దిదారులకు అంది ≫2



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సిద్ధరామయ్య, డికె శివకుమార్

# సిద్ధరామయ్యే సిఎం

## డిప్యూటీగా డికె

### పిసిసి బాధ్యతలు డికెకు అదనం

### పరిష్కారమైన కర్ణాటక నాయకత్వ వివాదం

**న్యూఢిల్లీ, మే 18:** కర్ణాటక నూతన ముఖ్యమంత్రి ఎంపికలో ఐదు రోజుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా సీని యర్ నేత సిద్ధరామయ్యను కాంగ్రెస్ ఎంచుకుంది. ఇక డిప్యూటీ సిఎంగా డికె శివకుమార్‌ను ఖరారు చేసింది. ప్రభుత్వ ఏర్పాటుపై బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పార్టీలో ఏకాభి ≫2

# టెన్త్ టాపర్లకు సిఎం పురస్కారాలు

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టెన్త్ టాపరులకు సిఎం జగన్ మరో మంచి కబురు చెప్పారు.శాసన సభా నియోజకవర్గంలో టెన్త్‌లో టాపరులుగా నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కా రాలని ఇవ్వాలని నిర్ణయించారు. ఆమేరకు ఆదేశాలు జారీ చేసారు.టెన్త్‌లో రాష్ట్ర,జిల్లా స్థాయిలో టాపరులుగా నిలిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలతో పాటు భారీగా నగదు బహుమతులను అందిస్తుంది. రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి మొదటి స్థానం కింద రూ.లక్ష, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి రూ.75వేలు,3వ స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలు నగదు బహుమానంగా ఇవ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం.జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మొదటి స్థానానికి రూ.50వేలు,రెండవ స్థానం వచ్చిన వారికి రూ.30వేలు,3వ స్థానం వచ్చిన వారికి రూ.10వేలు నగదు బహుమానం అందిస్తారు. సిఎం జగన్ తాజాగా తీసుకున్ననిర్ణయంతో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో

## నియోజకవర్గస్థాయిలో నగదు ప్రోత్సాహకాలు

నిలిచిన వారి రూ.15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.10వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతిని అందిస్తారు. తొలుత ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో ప్రతిభను కన్పరి ్చన విద్యార్థులకు పతకాలు,ధృవీకరన పత్రాలు ఇవ్వాలని భావించింది.అయితే సిఎం జగన్ వారికి కూడా నగదు పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించారు.ప్రతిభా పురస్కార గ్రహీతలందరికి అన్ని స్థాయిలోను మెడల్.ప్రతిభా ధృవీకరణ పత్రం అందిస్తారు.ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో 72.26శాతం ఉత్తీర్ణత లభిస్తుంది.గత ఏడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత బాగానే పెరిగింది.ఈ ఫలితాల్లో 75.38శాతం ఫలితాలో హావా సాధించారు.బాలురుల్లో 69.7శాతం ఉత్తీర్ణతను సాధించారు. రాష్ట్రంలోని 933 స్కూళ్లలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.38 స్కూళ్లలో సున్నా శాతం ఫలితాలు నమోదయ్యాయి.



## 'న్యాయం' నుంచి రిజిజు ఔట్

### అర్జున్ మేఘ్వాల్‌కు అప్పగింత

### కేంద్ర కేబినెట్‌లో మార్పులు

2లో

# రేపు లాసెట్ అర్హత పరీక్ష

## నిమిషం నిబంధన అమలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏపి లా సెట్, ఏపి పిజీఎల్ సెట్-2023 అర్హత పరీక్ష ఈ నెల 20న నిర్వహిస్తు న్నట్లు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు.గురువారం ఏఎన్‌యులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సెట్ నిర్వహణపై మాట్లాడారు.లా సెట్ ద్వారా 3ఏళ్లు, 5ఏళ్ల ఎల్ఎల్‌బి,ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్షను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. ఇందులో సాధించిన ర్యాంక్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉన్న లా కళాశాలలు, అనుబంధ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు. లా సెట్-2022 ప్రకారం రాష్ట్రంలో 8,176సీట్లుకలవు. ప్రస్తుతం వచ్చిన ధరఖాస్తులు మొత్తం 19,014, ఇందులో ఏయు ఏరియా నుంచి 11,096,ఎస్‌వియు ఏరియా నుంచి 6497, ఓయు యూనివర్సిటీ ఏరియా నుంచి 497,నాన్ లోకల్ అభ్యర్థుల నుండి 924దరఖాస్తులు వచ్చినవి.మొత్తం దరఖాస్తులు గత ఏడాది ఆలస్య రుసుముతో చివరి గడువు నాటికి వచ్చిన వాటికంటే అధికంగా ఉండడం విశేషం. 20న మధ్యాహ్నం 3నుంచి 4.30గంటల వరకు ప్రవేశ ≫2






న్యూఢిల్లీలోని అంతర్జాతీయ మ్యూజియం ఎక్స్‌పోలో ఏర్పాటుచేసిన 'మహా గణపతి' విగ్రహం

# సిద్ధరామయ్యే సిఎం

≫ ప్రాయం కుదిరింది. అనంతరం గురువారం మధ్యాహ్నం పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, కర్ణాటక వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎఐసిసి నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, కర్ణాటక విజయం కాంగ్రెస్‌కు ఉత్సాహాన్నిచ్చింది. ఇందుకోసం పార్టీ హైకమాండ్‌తో పాటు నేతలందరూ ఎంతో కృషి చేశారు. మాది ప్రజాస్వామ్య పార్టీ. నియంతృత్వం కాదు, ఏకాభిప్రాయంపై మాకు నమ్మకం ఉంది. కర్ణాటక కాంగ్రెస్‌లో గొప్ప నేతలున్నారు. ఈ నెల 14 కార్ణాటక శాసనసభాపక్ష సమావేశం నిర్వహించాం. అందులో సిఎం ఎవరనేదానిపై ఎమ్మెల్యేల అభిప్రాయం సేకరించాం. అనంతరం సిఎంగా సిద్ధరామయ్య పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఇక రాష్ట్ర ఏకైక ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ బాధ్యతలు చేపడుతారు. దీంతో పాటు రాష్ట్ర పిసిసి అధ్యక్ష బాధ్యతలను కూడా ఆయనే నిర్వహిస్తారు. వచ్చే యేడాది పార్లమెంట్ ఎన్నికల వరకు డికె ఈ బాధ్యతల్లో కొనసాగుతారు అని అన్నారు. అయితే మే 20న నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించింది.

సిఎం పదవి కోసం సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికె శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో ముఖ్యమంత్రి ఎంపిక కాంగ్రెస్‌కు క్లిష్టంగా మారింది. ఈ క్రమంలోనే సుదీర్ఘ మంతనాలు జరిపిన పార్టీ హైకమాండ్, సిఎంగా సిద్ధరామయ్య వైపే మొగ్గుచూపింగది. అయితే దీనికి అంగీకరించిన డికె శివకుమార్, తొలుత తన బెట్టు కొనసాగించారు. ఈ క్రమంలోనే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం అర్ధరాత్రి దాటే వరకు ఇరువర్గాలతో చర్చలు జరిపారు. అటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు కూడా డికెతో మాట్లాడారు. శివకుమార్ డిప్యూటీ సిఎం పదవి తీసుకునేలా సోనియా ఆయనను బుజ్జగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ప్రయోజనాల కోసం అధిష్టానం నిర్ణయాన్ని అంగీకరించానని డికె శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని కూడా ఆయన అన్నారు.

**హైకమాండ్ తీర్పును శిరసావహించాల్సిందే: డికె**

న్యాయస్థానాల్లో జడ్జిలు ఇచ్చిన తీర్పును శిరసావహించినట్లే పార్టీపరంగా హైకమాండ్ ఆదేశాలను పాటించాల్సిందేనని కర్ణాటక డిప్యూటిసిఎం అభ్యర్థి డికెశివకుమార్ స్పష్టంచేసారు. సుదీర్ఘంగాజరిగిన సంప్రదింపుల తర్వాత సోనియా జోక్యంతో దిగివచ్చి ఆమెనిర్ణయానికి గౌరవం ఇస్తూ పార్టీపరంగా ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించి డికెఎస్ మాట్లాడుతూ ఒకసారి మనం అంగీకరిస్తే హైకమాండ్ నిర్ణయానికే వదిలివేయాలని ఆతీర్పును మనం ఆమోదించాల్సిందేనని అన్నారు. కోర్టుల్లో అనేక వాదనలు జరుగుతుంటాయి. చివరకు జడ్జి ఇచ్చే తీర్పు ఒక్కటే మనం పాటించాల్సి ఉంటుందని డికె శివకుమార్ అన్నారు. మొత్తం 135 మంది ఎమ్మెల్యేలు ఒక్కటిగా ఉన్నారని, హైకమాండ్ నిర్ణయానికి వదిలివేసినట్లు శివకుమార్‌చెప్పారు. కర్ణాటక ప్రజలకు ముందే చెప్పానని, వ్యక్తిగత ప్రయోజనాలు తర్వాత ముందు పార్టీశ్రేయస్సు ప్రయోజనాలే ముఖ్యమని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డామని, ఈ విజయం నా ఒక్కడిదీ కాదని, లక్షలాది పార్టీ కార్యకర్తలు శ్రమించడంవల్లనే విజయం సాధించారని అన్నారు.

# పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు

≫ స్తామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. గుడివాడలో 8,912 టిడ్కో ఇళ్ల పంపిణికి సర్వం సిద్ధం చేస్తున్నామని అధికారులు తెలి పారు. ఇళ్ల నిర్మాణాల్లో నీటి సరఫరా విద్యుత్తు చాలా ముఖ్యమైన అంశాలుగా గుర్తించాలన్నారు. కాలనీల్లో నిర్మాణాల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు పెట్టుకున్న 90 రోజుల్లో ఇళ్ల పట్టా ఇవ్వాలన్నారు. కాలనీల నిర్మాణంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీ వెలుపల హైటెక్ రీతిలో బస్టాప్ తీర్చిదిద్దాలన్నరు. డిజైన్లు ఇతరత్రా అంశాలపై ఇప్పటికే కొన్ని సూచనలు చేసామన్నారు. ఇళ్ల నిర్మాణంపై లబ్దిదారుల నుంచి ఆప్షన్లు వెంటనే తీసుకోవాలన్నారు. ఆప్షన్లు త్వరగా చేస్తేనే పనులకు కార్యచరణ పూర్తవుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో నీటి సరఫరా, విద్యుత్తు చాలా ముఖ్యమైన అంశాలన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలపై డిపిఆర్‌లు సిద్ధం చేయాలన్నారు. మెటీరియల్ టెండర్లును సత్వరం పూర్తి చేసే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు.ఇళ్ల పట్టాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.లేఅవుటుల్లోనే వాటిని ఇవ్వాలన్నారు.ఇళ్ల స్థలాలకు సంబంధించి పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కలెక్టర్లు చూడాలన్నారు.ఎక్కడైతే దురుద్దేశ పూర్వకంగా కేసులు వేసి అడ్డుకున్నారో ఆ కేసులను త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు.పాలనలో పారదర్శకతను ఒక స్థాయికి తీసుకుని వెళ్లామన్నారు. రేషన్ కార్డు 10 రోజుల్లో, పెన్షన్ కార్డు 10రోజుల్లో ఆరోగ్యశ్రీ 20 రోజుల్లో ఇవ్వాలన్నారు.కలెక్టర్లు నిర్ణీత సమయంలోనే దరఖాస్తులను పరిశీలించి వారికి లబ్ది జరిగేలా చూడాలన్నారు.సంతృప్త స్థాయిలో మనం పథకాలు అమలు చేస్తున్నామన్నారు.అర్హులందరికి కుడా తప్పకుండా ఇంటి పట్టారావాలన్నారు. అనర్హులకు ఎవ్వరికీ రాకూడదన్నారు.దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి పెట్టుకున్న నిబంధనలను చూసుకుంటూ నిర్ణీత కాలంలోగా పట్టా ఇవ్వాలన్నారు.ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమన్నారు.ఇంతటి బృహత్తర స్థాయిలో చరిత్రలోనే ఎన్నడులేని రీతిలో ఈ కార్యక్రమం జరిగిపోయిందన్నారు.ప్రతి కలెక్టరు పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అక్క చెల్లెమ్మల ముఖాల్లో సంతోషం కనిపిస్తోందన్నారు, ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వాన్ని,ప్రజా ప్రతినిధులను దీవిస్తున్నారని తెలిపారు. కేసులద్వారా ఆగిపోయిన ప్రాంతాల్లో లబ్దిదారుల మనసులో అలజడి ఉంటుందన్నారు. వారికి భరోసా కల్పించే విధంగా వారి లేఖలు ఇవ్వాలన్నారు.కేసులు పరిష్కారం కాగానే వారికి వెంటనే ఇంటి స్థలాలు ఇస్తామని వారికి చెప్పాలన్నారు. మార్చి 31లోగా గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలు, బలక్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎంసీయూ). అంగన్‌వాడీ సెంటర్లు, విలేజీ క్లినిక్కులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రాధాన్యతా పనులను గుర్తించి అనుకున్న పనులన్ని పూర్తి చేయాలన్నారు. గోదాములు కోల్టుస్టోరేజీలు, డ్రైయింగ్ ప్లాట్‌పాం, కలెక్షన్ సెంటరు, ప్రైమరీప్రాసెసింగ్ ఎక్విప్‌మెంటు, అసేయింగ్ అక్విప్‌మెంట్, ప్రొక్యూర్‌మెంట్ అక్విప్‌మెంట్ తదితర సదుపాయాల కోసం ఈ భూములు కావాలన్నారు.ముఖ్యమంత్రి జగన్ సూచించినట్లుగానే జియో ట్యాగింగ్ చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎక్కడా నిధుల కొరత ఉండకూడదనే అంశంపై సీరియస్ ఫోకస్ పెట్టాలన్నారు.

వైఎస్సాఆర్ జగనన్న కాలనీల్లో ప్రతి రెండువేల జనభాకు ఒక అంగన్‌వాడీ ఉండాలన్నారు.ప్రతి 1500ల నుంచి అయిదువేల ఇళ్లకు సంబంధించి గ్రంథాలయం అందుబాటులో ఉండాలన్నారు. పట్టణాలు, నగరాల్లో మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరలకు ప్లాట్లు ఇవ్వడం ద్వారా ఏర్పాటు కానున్న కాలనీల్లో కుడా మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలనే అంశంపై జగన్ అధికారులకు సిఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సీఆర్డీయే ప్రాంతంలో పేదల ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సిఎం జగన్ అన్నారు.ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం వేగంగా ఇళ్లు నిర్మించడానికి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు కచ్చితమైన కార్యచరణ ఉండాలన్నారు.

సిఆర్డీఎ ప్రాంతంలో ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంతో పాటుగా నిర్మించిన టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కోల చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.సాయి ప్రసాద్, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీఎస్ కె.విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్,ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సీసీఎల్ఏ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్, టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండీ లక్ష్మీషా, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కేంద్ర కొత్త న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

# 'న్యాయం' నుంచి రిజిజు ఔట్

**న్యూఢిల్లీ, మే 18:** కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ న్యాయమంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్లు రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్ మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా, ఇకపై వీటితోపాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా కేబినెట్ హోదా లేకుండా న్యాయశాఖకు స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలికాలంలో ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు ప్రస్తుతం భూవిజ్ఞాన శాస్త్రశాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చూస్తుండగా, ఇప్పుడు ఆశాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధితోపాటు పలు శాఖలున్నాయి. వచ్చేయేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజస్థాన్ నుంచి ఎంపీగా ఉన్నారు. ఈ యేడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# రేపు లాసెట్ అర్హత పరీక్ష

≫ పరీక్ష జరుగుతుంది. అభ్యర్థులను 15-5-2023నుంచి లా సెట్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందుతున్నారు.హాల్ టిక్కెట్ తప్పనిసరిగా టెస్ట్ సెంటర్, ఎగ్జామినేషన్ హాల్ వద్ద చూపించాలి. లేకపోతే ఎగ్జామ్‌కు అనుమతించరు. విద్యార్థులు తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డు ఒకటి తప్పనిసరిగా తీసుకొని ఎగ్జామ్‌కు రావాలి.ఈ పరీక్షకు మొత్తం 84ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలి. టెస్ట్ సెంటర్‌కు అభ్యర్థులను మధ్యాహ్నం 1.30నుంచి 3.00గంటల వరకు అనుమతిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. అభ్యర్థులు తప్పనిసరిగా మధ్యాహ్నం 3లోపల పరీక్ష హాలుకు తప్పనిసరిగా రావాలి. అభ్యర్థులు కాలిక్యూలేటర్, మ్యాథ మెటికల్ టేబుల్స్, పేజర్లు,సెల్‌ఫోన్స్,వాచెస్,లాడ్జి స్పెటికల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఎటువంటి పేపర్స్ తీసుకురావడం నిషేధించినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో లా సెట్ 2023 చైర్మన్,ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్,రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:18/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 576371
2nd Prize Rs.7000/- 56083
3rd Prize Rs.3500/-
01278 23812 26234 27853 33385
54490 60290 71396 91146 97866
4th Prize Rs.200/-
0754 2006 2252 3941 4168 4760 5769
6062 7872 8994
5th Prize Rs.100/-
1414 3119 5044 6130 6436 6562 7013
8157 8207 8855
6th Prize Rs.50/-
0112 1450 2661 4487 6029 7343 8807
0231 1597 2744 4497 6118 7466 8951
0311 1847 2956 4549 6127 7523 9098
0324 2105 2995 4711 6227 7525 9198
0342 2245 3021 4747 6457 7731 9259
0408 2264 3111 4813 6516 7822 9313
0420 2299 3202 4953 6545 7887 9385
0463 2334 3234 5054 6549 8017 9438
0503 2352 3262 5137 6714 8194 9719
0714 2453 3292 5152 6815 8228 9890
0917 2477 3299 5246 6991 8231
1015 2492 3471 5324 7008 8442
1147 2522 3729 5560 7217 8470
1209 2591 4077 5757 7253 8783
1302 2613 4368 5856 7311 8804

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 223764
2nd Prize Rs.7000/- 25599
3rd Prize Rs.3500/-
02762 19161 23097 34397 42807
45000 53298 55084 89910 92941
4th Prize Rs.200/-
1513 1559 1619 3515 5709 5817 7528
7813 8512 9977
5th Prize Rs.100/-
0117 2625 2732 4431 5193 6216 6653
7624 8193 9798
6th Prize Rs.50/-
0144 1310 3417 4537 5682 7115 8993
0153 1423 3486 4566 5708 7185 9140
0527 1991 3494 4613 5793 7721 9479
0531 2042 3509 4634 6027 7755 9507
0534 2053 3548 4743 6064 7853 9538
0628 2128 3590 4789 6112 8006 9593
0805 2484 3781 4793 6131 8059 9674
0979 2492 3792 5034 6275 8225 9773
1053 2533 3858 5080 6295 8326 9830
1102 2686 3885 5109 6326 8351 9994
1142 3017 3938 5115 6564 8388
1154 3028 3996 5149 6684 8551
1211 3099 4328 5369 6782 8836
1270 3201 4368 5387 6846 8909
1281 3211 4379 5552 7098 8910

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:18/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 184230
2nd Prize Rs.7000/- 18822
3rd Prize Rs.3500/-
04363 06745 34159 35195 35966
39911 47198 62558 76757 98562
4th Prize Rs.200/-
0424 0552 1698 1917 3258 4057 5906
6309 8950 8980
5th Prize Rs.100/-
1907 2489 2899 3032 5927 6832 7039
7342 7626 9372
6th Prize Rs.50/-
0066 1254 2935 4013 6191 7590 9109
0148 1360 2956 4179 6207 7653 9184
0158 1410 3008 4254 6341 7687 9365
0206 1464 3026 4258 6437 7713 9558
0225 1720 3039 4301 6519 7766 9650
0340 1725 3050 4420 6563 8011 9702
0375 1816 3144 4422 6651 8020 9707
0385 1894 3198 5199 6795 8149 9733
0645 2106 3295 5445 6850 8327 9868
0682 2252 3468 5507 6970 8470 9891
0732 2341 3588 5675 7013 8489
0870 2533 3618 5713 7139 8515
1000 2581 3635 5898 7170 8760
1186 2679 3785 5910 7343 8871
1243 2863 3965 6092 7485 8897

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 742726
2nd Prize Rs.7000/- 22070
3rd Prize Rs.3500/-
02121 07766 10364 17084 18000
28015 46067 67829 69919 92329
4th Prize Rs.200/-
4388 6027 6386 6567 6815 7798 9154
9197 9586 9636
5th Prize Rs.100/-
1388 3929 4583 4931 5028 5763 7124
7175 8124 8848
6th Prize Rs.50/-
0087 1292 2730 3840 5607 7435 8937
0207 1624 2752 3878 5776 7530 8990
0481 1631 2992 3957 5874 7904 9002
0487 1724 3016 4207 5988 7946 9125
0489 1942 3182 4302 6078 8033 9184
0503 1963 3187 4318 6104 8064 9327
0757 1992 3315 4458 6148 8070 9347
0978 2099 3355 4580 6278 8118 9441
0987 2128 3455 4607 6425 8196 9560
0998 2137 3494 4673 6522 8236 9938
1024 2179 3508 4773 6625 8284
1054 2335 3727 5044 6631 8473
1189 2393 3769 5218 6728 8647
1195 2533 3805 5319 6746 8759
1259 2595 3831 5372 7072 8773

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:18/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 525918
2nd Prize Rs.7000/- 73365
3rd Prize Rs.3500/-
03737 05440 43610 44105 62759
63249 74615 96564 97366 98960
4th Prize Rs.200/-
0876 1113 1646 2288 3461 5340 5705
5789 7937 8401
5th Prize Rs.100/-
1177 1412 1608 5128 5283 6341 6765
7097 9396 9471
6th Prize Rs.50/-
0135 1712 3270 4539 6539 7346 9007
0247 1716 3484 4691 6556 7475 9033
0319 1764 3569 4716 6653 7647 9092
0501 2097 3624 5021 6720 7843 9479
0504 2111 3634 5104 6831 8027 9649
0523 2309 3764 5569 6869 8152 9778
0693 2338 3853 5765 6977 8154 9784
0884 2443 3914 5768 6984 8454 9870
0959 2556 3952 5984 7026 8492 9877
0963 2636 3953 6067 7071 8618 9930
0992 2815 4062 6184 7088 8623
1241 2999 4147 6234 7122 8846
1477 3096 4165 6328 7133 8902
1589 3111 4183 6379 7190 8930
1699 3225 4232 6460 7210 8992

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 819436
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
15678 28333 33516 39195 56038
63809 67118 86592 91601 97887
4th Prize Rs.200/-
2996 3059 3116 6774 7412 8053 8375
8703 9238 9648
5th Prize Rs.100/-
1079 1936 3524 4219 5650 6037 8704
9309 9535 9918
6th Prize Rs.50/-
0018 1734 3484 5068 6034 7459 8596
0068 1854 3526 5083 6146 7478 8834
0222 1899 3611 5089 6215 7522 9070
0405 2012 3708 5306 6280 7627 9077
0605 2189 3730 5418 6431 7654 9203
0695 2373 3826 5420 6441 8012 9302
0810 2561 3831 5427 6516 8077 9519
1122 2762 3840 5465 6605 8090 9657
1150 2790 3945 5561 6625 8110 9694
1318 2902 4181 5658 6776 8190 9870
1434 3119 4190 5743 7185 8272
1502 3145 4334 5755 7200 8314
1519 3211 4696 5845 7282 8432
1691 3341 4866 5946 7320 8557
1714 3365 4934 5964 7360 8567

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:18/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 759810
2nd Prize Rs.7000/- 05466
3rd Prize Rs.3500/-
03728 09486 24483 32917 51868
64624 71244 71866 79976 88120
4th Prize Rs.200/-
1439 1514 1905 3040 5048 6244 8412
9178 9435 9527
5th Prize Rs.100/-
1496 2277 2315 2775 5353 5772 6525
8030 8208 9130
6th Prize Rs.50/-
0122 1342 2475 4865 5853 6935 8873
0192 1423 2533 4966 5935 7015 8921
0265 1456 2578 5133 5952 7101 8944
0304 1482 2796 5201 5974 7371 8977
0354 1649 2834 5209 6140 7529 9124
0418 1735 3024 5255 6161 7752 9184
0460 1758 3208 5343 6231 7816 9428
0589 1811 3586 5348 6280 7861 9467
0644 1836 3641 5355 6343 7885 9891
0713 2072 3853 5434 6354 8140 9946
0761 2268 4436 5523 6549 8270
1078 2313 4525 5530 6550 8449
1150 2360 4611 5556 6803 8456
1190 2363 4623 5748 6821 8645
1269 2386 4841 5797 6892 8766

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 839295
2nd Prize Rs.7000/- 96765
3rd Prize Rs.3500/-
08546 22265 25169 37456 38955
40851 48819 68650 70594 85064
4th Prize Rs.200/-
0230 0751 0836 2006 3344 3590 5286
5619 7319 9931
5th Prize Rs.100/-
1292 1919 2636 4684 5459 6077 6404
6507 6857 7052
6th Prize Rs.50/-
0116 1746 2696 3883 5615 6901 9044
0366 1763 2775 3965 5712 6906 9379
0370 1829 2845 4319 5733 7393 9443
0386 1839 2989 4330 6025 7424 9470
0434 1881 2998 4344 6108 7460 9492
0465 1973 3026 4400 6275 7509 9571
0557 2051 3162 4517 6303 7523 9607
0631 2111 3226 4527 6336 7552 9714
0711 2138 3304 4565 6474 7627 9861
0900 2214 3327 4635 6498 7700 9992
1071 2228 3393 4671 6525 7729
1151 2238 3426 4965 6656 7967
1427 2496 3574 4989 6674 8233
1508 2634 3704 5164 6764 8726
1730 2640 3713 5492 6781 8895

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:18/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 153532
2nd Prize Rs.7000/- 42418
3rd Prize Rs.3500/-
21798 21869 38443 65022 69015
70809 71322 83403 84540 92208
4th Prize Rs.200/-
1677 2189 2460 2565 5415 6121 7164
7986 8254 8461
5th Prize Rs.100/-
0406 0572 1345 2370 2506 2842 4905
5103 6479 8860
6th Prize Rs.50/-
0220 1572 2683 4708 6348 8467 9310
0313 1831 2846 4809 6516 8495 9329
0534 1844 3309 4831 6549 8589 9376
0583 1877 3384 5159 6973 8646 9458
0611 1883 3659 5183 7175 8668 9610
0695 1996 3665 5242 7754 8779 9615
0747 2067 3866 5336 7877 8791 9771
1077 2077 3900 5355 7882 8793 9785
1133 2288 4210 5508 8056 8811 9900
1205 2352 4241 5536 8147 9036 9985
1221 2440 4280 5562 8165 9189
1241 2564 4373 5641 8209 9212
1370 2649 4374 5751 8213 9217
1390 2668 4538 5784 8339 9248
1519 2674 4585 6280 8452 9305

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 647451
2nd Prize Rs.7000/- 67194
3rd Prize Rs.3500/-
15463 20821 31698 38042 48888
50786 52609 73662 82378 96030
4th Prize Rs.200/-
0706 2767 4913 6032 6128 6848 7153
7482 8429 9403
5th Prize Rs.100/-
0543 1963 2163 4744 5764 7195 7410
7412 7965 8708
6th Prize Rs.50/-
0217 1728 3733 5236 6863 7705 9152
0310 2008 3837 5323 6956 7778 9406
0331 2219 3958 5342 6971 7780 9445
0413 2356 4024 5450 6980 7886 9518
0568 2586 4253 5496 7005 7993 9528
0658 2684 4294 5711 7025 8064 9648
0808 2809 4311 5792 7055 8404 9852
0913 2839 4412 6167 7132 8434 9909
0930 2865 4439 6200 7140 8469 9917
1115 3091 4455 6671 7252 8643 9972
1130 3163 4672 6733 7312 8674
1178 3305 4698 6748 7359 8681
1198 3327 5046 6750 7369 8899
1658 3537 5127 6751 7378 8962
1704 3706 5152 6765 7493 8974

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:18/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 417920
2nd Prize Rs.7000/- 63837
3rd Prize Rs.3500/-
17449 17719 28239 39332 41985
52968 63511 74637 85844 96363
4th Prize Rs.200/-
0160 1533 1864 4087 4446 4679 5149
7552 7641 8715
5th Prize Rs.100/-
4461 4786 6352 6455 8726 8774 8837
9016 9223 9659
6th Prize Rs.50/-
0418 2212 3950 5422 6843 7617 8751
0449 2558 4105 5466 6870 7726 9070
0730 2612 4116 5604 6984 7777 9199
0759 2856 4332 5622 6985 7854 9202
0818 2891 4395 5806 7073 7883 9261
0903 3097 4539 5893 7107 8022 9450
0918 3152 4562 6008 7235 8026 9481
1010 3165 4620 6087 7258 8076 9674
1095 3255 4866 6149 7306 8097 9773
1102 3445 4961 6305 7310 8166 9978
1156 3566 5253 6317 7337 8167
1187 3691 5308 6351 7356 8203
1412 3719 5320 6544 7386 8273
1661 3884 5354 6557 7409 8288
2052 3946 5362 6687 7411 8732

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 984638
2nd Prize Rs.7000/- 62118
3rd Prize Rs.3500/-
16713 27485 38339 49392 51320
62494 73803 84429 84834 95479
4th Prize Rs.200/-
0081 1585 1666 2164 3215 3606 5126
7174 7245 8734
5th Prize Rs.100/-
1181 2298 2652 3202 3217 5490 7462
9128 9346 9376
6th Prize Rs.50/-
0320 1783 2722 3968 5762 6962 8367
0463 1793 2820 4050 5822 7206 8699
0628 1874 3021 4600 5848 7388 8747
0674 1878 3049 4966 5867 7395 8941
0731 1887 3122 5181 6116 7571 9218
0764 1924 3310 5215 6231 7650 9252
0765 1941 3328 5337 6312 7740 9350
0826 1944 3425 5364 6331 7792 9728
0940 2011 3450 5428 6405 7856 9774
0958 2047 3594 5478 6411 8035 9865
1169 2228 3759 5519 6474 8076
1235 2427 3772 5583 6582 8083
1249 2429 3777 5607 6710 8267
1257 2488 3783 5680 6756 8300
1492 2504 3932 5751 6793 8342

# జల్లికట్టుపై నిషేధం లేదు..

## స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, మే 18:** తమిళనాడులో నిర్వహించే జల్లికట్టుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో జల్లికట్టును అనుమతించే తమిళనాడు ప్రభుత్వ చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. జల్లికట్టు తమిళనాడు సాంస్కృతిక వారసత్వంలో భాగమని శాసనసభ ప్రకటించినప్పుడు, న్యాయవ్యవస్థ అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని తెలపదని వ్యాఖ్యానించింది. ఇది క్రీడ సాంస్కృతిక వారసత్వంలో భాగమని, సాంప్రదాయక క్రీడా కాదని చెప్పడానికి ఎలాంటి రుజువు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈక్రమంలో జల్లికట్టు పోటీలపై ఎలాంటి నిషేధంలేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. జంతువులతో కూడిన క్రీడలను అనుమతించేందుకు మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు రూపొందించిన ఇలాంటి చట్టాలను అత్యున్నత న్యాయస్థానం కూడా సమర్థించింది. ఈ సవరణల రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది.

తమిళనాడులో పొంగల్ పండుగ సమయంలో ఈ జల్లికట్టు ఆటను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ క్రీడపై గతంలో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2014లో సుప్రీంకోర్టు జల్లికట్టుపై నిషేధం విధించింది. ఈ క్రీడ జంతువులపై హింస నివారణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అప్పట్లో కోర్టు పేర్కొంది. అయితే ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాట పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ క్రమంలోనే జల్లికట్టును ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ చట్టం నుంచి తొలగిస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

కాగా 2017లో జల్లికట్టును అనుమతిస్తూ చట్టం తమిళనాడు ప్రభుత్వం చట్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై గతేడాది విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం, జల్లికట్టులో హింస ఉంటుందని, అంత మాత్రానా దాన్ని నెత్తుటి క్రీడ అనలేమని పేర్కొంది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా సర్వోన్నత న్యాయస్థానం దీనిపై తీర్పు వెలువరించింది. జల్లికట్టుపై తమిళనాడు చేసిన చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది.

# సైకో పాలనకు చరమగీతం!

## వైఎస్సార్సీ ఆగడాలపై చంద్రబాబు ధ్వజం



గురువారం ఎస్.కోట నియోజకవర్గంలో రోడ్‌షోలో పాల్గొన్న చంద్రబాబు

**విజయనగరం, మే18 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో సైకో పాలనకు చమరగీతం పాడే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్డు షోల్లో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధోగతిపాలు చేసారని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి సైకో మాదిరిగా తయారయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ఆగడాలపై ధ్వజమెత్తిన చంద్రబాబు వైఎస్సార్సీ పాలనలో ప్రతీ గ్రామంలోనూ సైకోలను తయారు చేసారని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్ పాలనలో అన్నీ బాదుడే బాదుడు అని, రాష్ట్రంలో నిత్యవసర సరుకులను విపరీతంగా పెరగడానికి కేంద్రమే కారణమని ముఖ్యమంత్రి తప్పుడు మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్ ధరలు పెరిగాయని, ఇంటి పన్నులు విపరీతంగా పెంచారని ఆరోపించారు.

జగన్ పాలన పట్ల అందరిలో అభద్రతా భావం నెలకొందని, ఈ ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గరపడ్డాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపకపోతే రాష్ట్రంలో మరింత అదోగతిపాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, మీసాల గీత, కె.ఎ.నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, ఆర్.పి.భంజ్‌దేవ్, కోండ్రు మురళి, కిడారి శ్రవణ కుమార్‌తో పాటు జిల్లా పార్టీ నాయకులు కరణం శివరామకృష్ణ, ఐవిపి రాజు, టిడిని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.బి.ఎ.రాంప్రసాద్, అధిక సంఖ్యలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**19-5-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అమావాస్య రా.08-31; భరణి ఉ.07-06
వర్జ్యం రా.07-17 ల 08-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విశేష వార్తలు తెలుస్తాయి.

**మిథునం:** శుభకార్యాలకు అనుకూలం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అధికారుల వత్తిడి ఉంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** శుభ వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**ధనుస్సు:** స్వల్ప ధన లాభ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వ్యాపారులకు లాభం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శిలాతోరణం దాకా భక్తుల క్యూలైన్లు

## సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల, మే 18ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు..ఆపై వారాంతం కలిసి రావడంతో గురు వారం ఉదయానికి తిరుమలలో సామాన్యభక్తుల అదనపు క్యూలైన్లు ఆలయానికి మూడుకిలోమీటర్ల దూరం వరకు చేరాయి. క్యూలైన్లలో భక్తులు అల్పాహారం, అన్నప్రసాదాలు సత్వరం అందరికీ పొందటంతో వృద్ధులు, పిల్లలు, షుగర్వ్యాధి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గురువారం ఉదయం 7గంటలకు ఈ వెలుపల క్యూలైన్లోకి చేరిన భక్తులకు ఉదయం 11.30గంటల వరకు కూడా అల్పాహారం, అన్నప్రసాదాలు అందలేకపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. వేసవిసెలవులతో కలియుగవైకుంఠం తిరుమల కొండ లక్షలాదిమంది భక్తులతో కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులుపోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వద్దకు చేరాయి.ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడు తోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !
CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు
ఎం.వి.ఆర్. వినాయగర్ సెంటర్
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేదీ.04-04-2023

**శ్రీ నీలపు అప్పల రెడ్డి,** డోర్ నెం.19-22-69, సర్వే నెం.36, ప్లాటు నెం.3229, నెల్లిముక్కు ఆర్హెచ్ కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం జిల్లా-530044.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

**విషయం: శ్రీ నీలపు అప్పలరెడ్డి గారు ఖాతా నెం.05226015002376 హౌసింగ్ లోన్ పొందియున్నారు.**

**మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎంవిపి కాలనీ బ్రాంచి నుండి మీరు శ్రీ నీలపు అప్పలరెడ్డి, గారు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.**

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 31-03-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | హౌసింగ్ లోన్: 05226015002376 | రూ.12,50,000/- | రూ.7,29,744 పై.+ తదుపరి వడ్డీ |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం **తేది.03.04.2023** నాటి లెటర్ సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా **తేది.31-03-2023**న నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.31-03-2023** నాటికి బకాయి మొత్తము **రూ.7,29,744/-**(అక్షరాల ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా-530044, పెదగంట్యాడ ఆర్హెచ్ కాలనీ, నెల్లిముక్కు, సర్వే నెం.36, ప్లాటు నెం.3229లోని 107 చ॥గ॥ల స్థలం అందు డోర్ నెం.19-22-69తో గల ఆర్సిసి నివాస భవనం. **ఆస్తి హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.3228, **దక్షిణం :** రాస్తా, **పడమర :** ప్లాటు నెం.3230, **ఉత్తరం :** ప్లాటు నెం.3234

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.7,29,744/-**(అక్షరాల ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 18-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !
CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు
ఎం.వి.ఆర్. వినాయగర్ సెంటర్
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేదీ.04-04-2023

**శ్రీ గొంప నాయుడు బాబు,** తండ్రి: జి.అప్పలనాయుడు, డి.నెం.1-25, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా-535101. **వేరొక చిరునామా:** డి.నెం.2-23, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా-535101.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

**విషయం: గొంప నాయుడు బాబు గారు ఖాతా నెం.05226015001592 హౌసింగ్ లోన్ పొందియున్నారు.**

**మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎంవిపి కాలనీ బ్రాంచి నుండి మీరు శ్రీ గొంప నాయుడు బాబు గారు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.**

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 31-03-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | హౌసింగ్ లోన్: 05226015001592 | రూ.10,00,000/- | రూ.7,21,780.86 పై.+ తదుపరి వడ్డీ |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం **తేది.03.04.2023** నాటి లెటర్ సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా **తేది.31-03-2023**న నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.31-03-2023** నాటికి బకాయి మొత్తము **రూ.7,21,780.86 పై.** (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఒక వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)+ కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా-535101, కొత్తవలస మండలం, నిమ్మలపాలెం గ్రామం, సర్వే నెం.16-6లో 435.6 చ॥గ॥లు అందు డోర్ నెం.1-25తో గల నివాస భవనం **ఆస్తి హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** గంప పైడి నాయుడు గారి ఖాళీ స్థలం, **పడమర :** గంప సూరిబాబు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** గంప సత్యనారాయణ గారి ఖాళీ స్థలం.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.7,21,780.86 పై.** (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఒక వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 18-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్


# 29న శ్రీహరికోట నుంచి కొత్త నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం

## స్వదేశీ మార్గదర్శి వ్యవస్థ రక్షణ రంగాలకు ఎంతో మేలు

**శ్రీహరికోట (తడ), మే 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పక్కా స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటోంది. సమస్త భారతదేశం మరియు దేశ సరిహద్దుకు అవల వైపు 1500 కిలోమీటర్ల దాకా నావిక్ కవరేజి ఉండేవిధంగా నావిగేషన్ ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇప్పటికే ఏడు ఉపగ్రహాల సమూహంతో భారత నావిగేషన్ వ్యవస్థ పటిష్టమైంది. అయితే ఈ సమూహంలో ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ఉపగ్రహ సేవలు నిలిపోయాయి. ఈ పాత నావిగేషన్ ఉపగ్రహం స్థానంలో కొత్త నావిగేషన్ ఉపగ్రహాన్ని ఈ నెల 29న శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఎన్విఎస్-01 పేరుతో ఈనావిగేషన్ శాటిలైట్ను ఇస్రో రూపొందించింది. ఎన్విఎస్- 01 ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ఉపగ్రహం స్థానంలో పనిచేస్తుందని ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. అధునాతన సాంకేతిక మరియు సామర్థ్యాలను కలిగి ఉన్న ఈ కొత్త ఉపగ్రహం అంతరిక్షంలోని కక్ష్యకు చేరితే 12 సంవత్సరాలు పాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు. ఇప్పటికే భారత్ ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఏ, 1బి, 1సి, 1డి, 1ఇ మరియు 1ఎఫ్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. ప్రస్తుతం ఈ ఏడో ఉపగ్రహం ఈ సమూహంలో చేరి దేశానికి దిక్సూచి సేవలను అందించనుంది.

**విదేశీ ఉపగ్రహ వ్యవస్థలపై ఆధారపడకుండా...**

నావిగేషన్ సేవ అవసరాల కోసం ప్రత్యేకించి వ్యూహాత్మక రంగాల కోసం విదేశీ ఉపగ్రహ వ్యవస్థలపై ఆధారపడకుండా ఈ నావిక్ స్వదేశీ వ్యవస్థ రూపొందించబడింది. అమెరికన్ జిపిఎస్, రష్యన్ గ్లావ్నాస్, యూరోప్ గెలిలియో, చైనా బీడౌ వంటి ఇతర గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (జిఎన్ఎస్ఎస్) సిగ్నల్లతో నావిక్ ఎస్పిఎస్ సిగ్నల్స్ పరస్పరం పనిచేసే అవకాశముంది. అయితే జిపిఎస్ వంటి వ్యవస్థలపై ఆధారపడటం ఎల్లప్పుడూ నమ్మదగినది కాదని భారత శాస్త్రవేత్తలు గుర్తించారు. వారి వారి వ్యవస్థలు ఆయా దేశాల రక్షణ ఏజెన్సీలచే నిర్వహించబడుతున్న కారణంగా కీలక సమయంలో మన దేశ రక్షణ వ్యవస్థకు కొన్ని దేశాల ఆంక్షలవల్ల సేవలు నిలిచిపోతున్నాయి. ప్రత్యేకించి యుద్ధ సమయంలో జరిగిన వివిధ కారణాల వల్ల నావిగేషన్ సేవలు లేదా వాటి డేటా భారతదేశానికి అందే అవకాశం లేదని కూడా అంటున్నారు. రక్షణ రంగ పటిష్టత కోసం స్వదేశీ నావిగేషన్ ఆధారిత సేవలను అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నారు. దేశీయ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మంత్రిత్వ శాఖలను కూడా ప్రోత్సహించాలని అనుకుంటోంది. ఈ తరుణంలో ఈనెల 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా శ్రీహరి కోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి కొత్త నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం జరుగుతోంది. 2016న ప్రయోగించిన ఉపగ్రహం స్థానంలో ప్రస్తుత ఉపగ్రహం పనిచేసేలా తయారు చేయడంతో ఈ ఉపగ్రహ ప్రయోగ విజయం దేశ ప్రజలకు, ముఖ్యంగా నావిగేషన్ మరియు సమయ అవసరాలను తీర్చడానికి అత్యవసరంగా ఉంది. ఇదిలావుంటే ఈ ఏడు ఉపగ్రహాల సమూహం అహర్నిశలు పనిచేసే గ్రౌండ్స్టేషన్ల నెట్వర్క్తో నావిక వ్యవస్థ రూపొందించ బడింది. ఈ సమూహంలోని మూడు ఉపగ్రహాలు భూస్థిర కక్ష్యలోనూ, మరో నాలుగు ఉపగ్రహాలు వంపు తిరిగిన జియోసింక్రనస్ కక్ష్యలోఉండి దేశానికి సేవలు అందించనున్నాయి.

# స్పీడ్ అందుకున్న వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ ఉత్పత్తులు

## జాతీయ స్థాయిలో విజయవంతమైన ప్రయోగం

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త:** స్వదేశీ స్వర కళాకారులు.. తమ స్వీయ స్వర ప్రావిణ్యంతో రూపొందించిన వాటిని సువిశాల భారతావనిలోని రాష్ట్రాల్లో.. ప్రాంతాల్లో తమ దైనందిన కార్యక్రమా లను ఓ పక్క చూసుకుంటూనే.. మరో పక్క జీవన పోరాటం సాగి స్తున్న నిత్య శ్రామికుల శ్రమను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం గత 2022-23 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్లో ప్రకటించిన, 25/03/2022 నుంచి జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా వన్ స్టేషన్-వన్ ప్రోడక్ట్ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. హస్తకళా, వస్త్ర చేనేత, సంప్రదాయ వస్త్రాలతోపాటు ఇటీవల కాలంలో ప్రనజలు తమ తమ ఆరోగ్యంపట్ల కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధను దృష్టిలో ఉంచుకుని వ్యాధి నిరోధక శక్తి పెంపొందించే తృణ ధాన్యాలు, సిరి ధాన్యాలు, చిరుధాన్యాల వ్యాపారాన్ని ప్రోత్సహిం చాలనే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ తాజాగా రైల్వే స్టేషన్లలో వన్స్టేషన్- వన్ప్రోడక్ట్ల వ్యాపార సంస్థను పెంపొందించిన ఈ నూతన విధానంపై ప్రయాణికుల నుంచి సానుకూల స్పందన లభించడంతో ఈ విధానం వేగం పుంజుకుంది.

**స్పీడ్ అందుకున్న వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ ఉత్పత్తులు :**

దక్షిణ మధ్య రైల్వేలో, వన్స్టేషన్ వన్ప్రోడక్ట్ కాన్సెప్ట్ను మొదట ఆరు రైల్వే స్టేషన్లలో 30 రోజులకుగాను ప్రవేశపెట్టారు. చివరికి, అద్భుత మైన స్పందన లభించడంతో, పైలెట్ ప్రాజెక్ట్ కింద జోన్లోని డెబ్బై రైల్వే స్టేషన్లలో అవుట్లెట్లు విస్తరించాయి. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వే అంతటా ఉన్న 72 రైల్వే స్టేషన్లు, 4 రాష్ట్రాలలో అంటే దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలో స్థానిక ఉత్పత్తులకు అధిక ఆదరణ అందించే వన్ స్టేషన్ వన్ప్రోడక్ట్ యొక్క 77 అవుట్లెట్లతో కవర్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో విజయవాడ, నెల్లూరు, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, గుడివాడ మొదలైన వాటితో సహా ముప్పై-ఐదు రైల్వే స్టేషన్లు, ఒక స్టేషన్లో ఒక ఉత్పత్తి యొక్క 37 స్టాల్స్తో కవర్ చేయడం జరిగింది. తద్వారా స్థానిక చేతి వృత్తుల వారి జీవనోపాధి, సంక్షేమానికి ప్రధాన ప్రోత్సాహం లభిస్తోంది. కొన్ని ఉత్పత్తులలో సాంప్రదాయ కలంకారి చీరలు వంటి స్థానిక నేత కార్మికుల చేనేతలు ఉన్నాయి. జనపనార ఉత్పత్తులు, అనుకరణ ఆభరణాలు, చెక్క హస్త కళలు, గిరిజన ఉత్పత్తులు, ఊరగాయలు, మసాలా పొడులు, పాపడాలు వంటి స్థానిక వంటకాలు, షెల్ పెయింటింగ్స్, రైస్ ఆర్ట్ మొదలైనవి. ఆంధ్రప్రదేశ్లో చేతితో పెయింట్ చేయబడిన పత్తి వస్త్రాకు ప్రసిద్ధి చెందింది. దీనిని కలంకారి అని పిలుస్తారు. కలంకరి కళలో రెండు విలక్షణమైన శైలులు ఉన్నాయి. అవి శ్రీకాళహస్తి, శైలి, మచిలీపట్నం శైలి. ఈ కలంకారి ముద్రణల ఇతివృత్తం చాలా వరకు పౌరాణికమైన, ప్రక్రియలో పదిహేను దశలు ఉంటాయి. కలంకారి చీరలు, చేనేత వస్త్రాల కోసం ఎనిమిది అవుట్లెట్లు అంకితం చేయబడ్డాయి. ఇది స్థానిక నేత కార్మికులు చిల్లర వ్యాపారుల ఇబ్బందికి బదులు ప్రజలకు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించడానికి అనుమతిస్తుంది. ఈ అవుట్లెట్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి రైల్వే స్టేషన్లకు వచ్చే ప్రయాణికులలో అలంకారి కళను మరింత ప్రాచుర్యం పొందేందుకు సహాయపడుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుసంపన్నమైన, విభిన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. ఇది వివిధ హస్తకళల పరిణామానికి బీజం వేసింది. చెక్కతో చెక్కడం అనేది రాష్ట్రంలోని పురాతన సాంప్రదాయ చేతిపనులలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ చెక్క పనిలో గృహోపకరణాల నుంచి బొమ్మలు, ఇతర బొమ్మల వరకు వివిధ వస్తువులు ఉన్నాయి. వుడెన్ కట్లరీ, ఎటిపొక్క లక్కర్వేర్ బొమ్మలతో సహా స్థానిక కళాకారులచే చెక్క హస్త కళల అమ్మకం కోసం వన్స్టేషన్ వన్ ప్రోడక్ట్ యొక్క ఆరు అవుట్ లెట్లు ఏర్పాటు చేయబడ్డాయి. వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ పథకం స్థానిక కళాకారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు గొప్ప అవకాశం కల్పిస్తుందని జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్తెలిపారు. ప్రయాణి కులకు చుట్టు పక్కలప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రైల్వేస్టేషన్లను సరిపడా స్థలమని అన్నారు.

**స్థానిక కళాకారులచే విజయ గాథలు :**

వెలగపూడి ఎంటర్ప్రైజెస్కు చెందిన కృష్ణ కుమారికి గుంటూరు రైల్వే స్టేషన్లో పర్యావరణ అనుకూలమైన జూట్ బ్యాగులను విక్రయించి నందుకు గాను ఓఎస్ఓ అవుట్లెట్ లభించింది. తన అనుభవాన్ని పంచుకుంటూ కుమారి మాట్లాడుతూ.. ఇంతకు ముందు, మేము సరైన మార్కెటింగ్ ప్లాట్ఫాం కోసం కష్టపడ్డాము, అయితే మా ఓఎస్ఓపి స్టాల్ను వచ్చిన తర్వాత, వెలగపూడి ఎంటర్ప్రైజెస్ రోజువారీ అమ్మకం రూ.5వేలు, పండుగ సీజన్లో సుమారు 7వేలు వరకు క్రయ విక్రయాలు జరుగుతున్నాయి.

మేము మహిళలు, అణగారిన వర్గాలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాము. ఇది మాకు అదనపు ఆదా యాన్ని సంపాదించడానికి ఒక మార్గంగా ఉంటుందని ఆమె చెప్పారు. గుడివాడకు చెందిన నేత కార్మికురాలు కలంకారి చీరల విక్రయం కోసం గుడివాడ రైల్వే స్టేషన్లో ఓఎస్ఓపి అవుట్లెట్ను కేటాయించిన సి.కనకరత్నం మాట్లాడుతూ.. కలంకారి చీరలు నేయడం వెనుక ఉన్న కృషి గుర్తించబడదు. ఎందుకంటే ఇది హోల్ సేల్కొనుగోలుదారులు, రిటైలర్ల నుంచి కనీస ఆదాయాన్ని పొందుతుంది. మేము మా ఉత్పత్తులను ప్రజలకు నేరుగా విక్రయించగలుగుతున్నందున ఇది ఇప్పుడు మారిపోయింది. ఇది మాకు మంచి కస్టమర్ మార్కెట్ను మాత్రమే కాకుండా మా స్థానిక ఉత్పత్తులకు ప్రాతినిధ్యం వహించే విశ్వాసం, సంతృప్తిని కూడా ఇస్తుంది.

# గురువుకు హోమాలు: అభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 18 ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలు పూర్తి అయి ఫలితాలు వెలువడటంతో ఆ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకులు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. ఇక వేసవి సెలవులతో విద్యార్థులు వారి తల్లి దండ్రులు, తెలుగు రాష్ట్రాల్లో పదవతరగతి,ఇంటర్ ఫలితాలు వెలువడటంతో భక్తి భావంతో వాయు లింగేశ్వరుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడింది.

**ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవత లకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు. ఈ ఆలయంవద్ద ప్రతి గురు వారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణఉంది. తమిళ నాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయ దారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆల యాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషే కాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు,పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్ర మాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూ షణం ఏర్పాట్లు పర్యవేక్షించారు.స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# వివేకా హత్య కేసులో సిబిఐకి ఎటువంటి వాంగ్మూలం ఇవ్వలేదు

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి కేసులో సిబిఐ తన వాంగ్మూలం తీసుకుందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజయ్ కల్లం వ్యాఖ్యానించారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిబిఐ అధికారులు తన వద్దకు వచ్చి వివేకానంద హత్య కేసులో విచారించి, వాంగ్మూలం నమోదు చేసారంటూ కొన్ని సామాజిక మాధ్యమాలు, మీడియాలోవచ్చినకథనాలు ప్రచారం చేయడం పూర్తి అవాస్తవమన్నారు. ఉహాజనీతంగా ప్రచారంలోకి తీసుకుని వచ్చిన విషయాన్ని సిబిఐ ఖండించాలన్నారు.



# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఈనెల 20వతేదీ నుండి 25వరకు బంగారుతాపడం విమానగోపురం మహాసంప్రోక్షణ జరగనున్న విషయం విదితమే. మహాసంప్రోక్షణ ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఇందులో భాగంగా గోవిందరాజస్వామి సన్నిధితో బాటు ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలకు, పూజాసామాగ్రి, గోడలు నీటితో శుద్ధిచేశారు. అనంతరం నామకోపు, గంధంపొడి, శ్రీచూర్ణం. కస్తూరి పసుపు, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిని పవిత్రజలాన్ని ఆలయ మంతటా సంప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. తిరుపతికి చెందిన మణి ఆలయానికి పరదాలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ రవికుమార్, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు,సూపరింటెండెంట్ మోహన్రావు, ఆలయ ఇన్స్పెక్టర్ ధనంజయులు, అర్చకులు పాల్గొన్నారు.

# టిడిపి-జనసేనతో పొత్తు

## సిపిఐ రామకృష్ణ వెల్లడి

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేనతో పొత్తుపెట్టుకుని ముందుకు వెళ్లే దిశలో ఆలోచన చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ స్పష్టం చేసారు.జనసేన పవన్ కల్యాణ్తో బిజెపితో పొత్తు వద్దని నచ్చచెబుతామన్నారు.సిపిఐ రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ బిజెపితో పొత్తు పెట్టుకుని వెళ్తాడా? టిడిపితో కలిసి వెళ్తాడా ?తెలియవలసి వుందన్నారు.పవన్ బిజెపిని దూరం పెడితే, టిడిపి, జనసేనతో కలిసి తాము పొత్తులో ముందుకు వెళ్తామన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతమైతే టిడిపి- జనసేన పార్టీలతో తాము కలిసి పనిచేస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో తాము పొత్తులతో పనిచేస్తామన్నారు. బిజెపితో కలిసి పోటీ చేయ వద్దని జనసేనతో తెల్చి చెబుతామన్నారు. గతంలో పాచిపోయిన లడ్డూలు, మంచి లడ్డూలు ఎలా అయ్యాయో చెప్పాలని పవన్ కల్యాణ్ను నిలదీస్తామన్నారు. పోలీసుల దయా దాక్షిణ్యాలపై ఆధార పడేలా జీవో నెంబరు1 ఉందన్నారు. విజ్ఞత లేకుండా మరల జీవో ఇస్తామనడం పోలీసు రాజ్యం నడపాలనా? పోలీసు రాజ్యం నడపడానికి సిఎం అవసరమా? అన్నారు. పోలీసు రాజ్యం నడపాలంటే డిజిపిని సిఎం సీట్లో కూర్చోపెట్టాలన్నారు. కొత్త జీవోతెస్తే మేం ప్రత్యక్ష ఆందోళనకు సమాయత్తం అవుతామన్నారు.

ఇళ్ల స్థలాలు అంశం కంటే ముందు అమరావతి రాజధాని ఉందా లేదా చెప్పాలన్నారు. రాజధాని విశాఖపట్టణమా? అమరావతా? స్పష్టమైప ప్రకటన ఇవ్వాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలుగా సెంటు భూమి ఇస్తే ఏమీ సరిపోతుందన్నారు.ఇందిరాగాంధీ హయంలో అయదు సెంట్లు ఇచ్చారన్నారు. ఇప్పుడు సెంటు భూమి ఏం చేసుకోవాలన్నారు. కనీసం రెండు, మూడు సెంట్లు భూమి ఇవ్వాలన్నారు. ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇచ్చి, ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. సిఎం జగన్ పేదలను బిక్షగాళ్లగా చూస్తున్నారన్నారు. ఆయన పేదల పట్ల ప్రేమ లేదన్నారు. సంక్షేమ కార్యక్రమాలు పేదలకు సరిగ్గా అందటం లేదన్నారు.

# తిరుమలలో భారీ వర్షం



**తిరుమల,మే 19 ప్రభాతవార్తప్రతినిధి:**అల్పపీడనం ప్రభావం,వాతావరణంలో మార్పులతో గురువారం మధ్యాహ్నం తిరుమలలోభారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచి మధ్యాహ్నానికి వర్షం రూపంలో వేసవి వేడినుంచి ఉపశమనం కలిగించింది. ఉష్ణోగ్రత 40డిగ్రీలుతో ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాలుగా తిరుమలలోనూ ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయి. ఈ సమయంలో వరుణదేవుడు పలకరింపుతో వచ్చాడు. గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల వీధుల్లో వర్షపునీరు ప్రవహించింది. కాటేజీల ప్రాంతాల్లో, ఆలయ ముందు భాగంలో భారీ వర్షానికి నీటిమయంగా మారాయి.

ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి అయిన భక్తులు సేద తీరారు. వానకు తడిసినా తిరుమలలో ఎండ నుంచి ఉపశమనం కలిగిందని ఆనందంతో వర్షంలోనూ తడుస్తూ కనిపించారు. సాయంత్రం కూడా చిరుజిల్లులు పడుతూనే ఉన్నాయి. గురువారం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. చలిగాలులు వీస్తున్నాయి.

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఎం మహాపాదయాత్రకు శ్రీకారం

## జూన్ 20న భద్రాచలం నుంచి ప్రారంభం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్

**చింతూరు మే 18 ప్రభాతవార్త :** పోలవరం నిర్వాశితులకు న్యాయం జరిగేలా జూన్ 20 నుంచి సిపిఎం మహాపాదయాత్ర ప్రారంభిస్తున్నట్టు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం చింతూరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ముంపు మండలాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పునరావాసం ఊసేలేదని, కేంద్రం పోలవరం ముంపు మండలాల ప్రజలను ముంచటానికే చూస్తుందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఇచ్చిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలినాయి తప్ప ఒరిగింది ఏమిలేదని ఆయన అన్నారు. పోలవరం నిర్వాశితుల సమస్యలపై జూన్, జూలై నెలల్లో ఆందోళన తీవ్రతరం చేసి రాజధాని వరకు మహాపాదయాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు.గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తామని,రాష్ట్ర ప్రజల దృష్టి పోలవరం నిర్వాశితుల వైపు మళ్లేలా చేస్తామని,నష్టపరిహారం ఇవ్వకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని, అవి కూడా తూతూ మంత్రంగానే జరుగుతున్నాయని,జూన్ 15 నాటికే వరద నివారణ చర్యలు చేట్టి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని గత ఏడాదిలాచేస్తే ఈసారి ఆందోళన చేపడతామన్నారు.


**CENTURION UNIVERSITY OF TECHNOLOGY AND MANAGEMENT**
Tekkali Village, Nelimarla Mandal,
Vizianagaram - 535003, Andhra Pradesh

**Appointment of the Vice-Chancellor**

**Persons with distinguished Academic and Research experience as Professor in an University system or in an equivalent position in a reputed Research / Academic organization may apply.** The selection process will involve both public notification and talent search.

**Centurion University of Technology and Management, Andhra Pradesh Private Universities (Establishment and Regulations) Act No.3, 2016.** In a short span of time, it has made a name for itself in its mission of developing skill ecosystem and becoming leader in skill integrated higher education in the country. It is looking for a suitable candidate for the position of Vice-Chancellor to deepen and widen this mission.

**The Vice-Chancellor being the principal executive and academic officer of the University is expected to be :**

- A visionary with proven leadership qualities, administrative capabilities as well as teaching and research credentials;
- Having outstanding academic record throughout and a minimum of 10 years' experience as a Professor in a University system or in an equivalent position in a reputed academic/research/industrial organization;
- Preferably having Industry experience; and
- Not more than 57 years of age as on the closing date of receipt of applications of this advertisement.

**SALARY AND SERVICE CONDITIONS**

- The salary and perks shall be as per the rules of Government of AP & UGC. However, for the candidate with right experience and potential, financial compensation will not be a constraint.
- The terms and conditions of the services will be those as set forth in the Act and Statutes of the University.

**PROCEDURE FOR APPOINTMENT**

- Appointment will be made by the President of the University from a panel of names recommended by the Selection Committee under the provisions of the CUTM AP Act.
- The advertisement and the format of application are available on the website http://www.cutm.ac.in | http://www.cutmap.ac.in

Candidates with relevant qualifications and experience as per (UGC, AICTE etc.) for the above position may send their complete CV to: careers@cutm.ac.in on or before 18th June 2023

19-5Pg4 :Layout 1 5/19/23 12:10 AM Page 1



వార్త

మంచి పనిని మించిన పూజలేదు.
మానవతను మించిన మతం లేదు.
-అంబేద్కర్

# ఆపన్నులను ఆదుకోవాలి!

వర్షంలో తలకడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్లుగా ఉంది రైతుల పరిస్థితి. అకాల వర్షాలతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈదురు గాలులతో కూడిన వడగండ్ల అకాల వర్షాలను చూస్తే ప్రకృతి రైతులపై పగబట్టిందా? లేక పిచ్చిబట్టిందా? అన్నట్లుగా ఉంది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విపత్కర పరిస్థితులు మరింతగా అలముకుంటున్నాయి. గడచిన రెండు,మూడు నెలలుగా కురుస్తున్న అకాల వర్షాలతో లక్షలాది ఎకరాల్లోని అనేక పంటలు ధ్వంసమయ్యాయి. చేతికి అందివస్తుందనుకుంటున్న మొక్కజొన్న,వరి లాంటి పంటలు నీటిపాలయ్యాయి. ఈ వడగండ్ల వర్షాలు రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిణమించాయి. ఉద్యానవన పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాది పాటు కష్టపడి పెట్టుబడంతా పెట్టి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని సాగు చేసిన మామిడి పంట ఈ వడగండ్లవానతో తుడిచిపెట్టుకుపోయింది. ఇక పత్తి, మిర్చి, కూరగాయలు తదితర పంటలన్నీ నీటిపాలై రైతు లకు కష్టాలే మిగిల్చాయి. కోతలు కోసి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షాలకు తడిచిపోయింది. చివరకు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కూడా నీటిపాలైందంటే ఎవరిని నిందించాలి.? రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వేదికలెక్కి చెప్పుకునే పాలకులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యానికి కూడా రక్షణ కల్పించలేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఎంతోకష్టపడి పండించిన ధాన్యం మార్కెట్ యార్డులకు తెచ్చిన తర్వాత నీటిపాలైందంటే ఏమనుకోవాలి?ధాన్యాన్ని వర్షం నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? రైతులు మార్కెట్లో తమ ధాన్యాన్ని అమ్ముకున్నందుకు వివిధ పన్నుల రూపేణ చెల్లించిన డబ్బు వారికి కనీస వసతులు కల్పించడానికి వెచ్చించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కాదు. ఆ నిధులు వెచ్చిస్తున్న తీరు చూస్తే ఆవేదన కలుగుతుంది. మార్కెట్ యార్డ్ నిర్వహణ ఒక మాయాజాలంగా మారింది. వ్యవసాయరంగంలో లోటుపాట్లు కష్టనష్టాలు తెలిసిన రైతుల ప్రతినిధులను పాలకమండళ్లలో నియమిస్తే కొంతలో కొంత రైతులకు మేలు జరిగేది. కానీ ఏనాడో ఎన్నికలకు స్వస్తి పలికారు. తమ తోకలుగానో, భాకాలుగానో ఉంటూ ఎన్నికల్లో పోటీచేయలేనివారిని , ప్రజలతో తిరస్కరించబడిన వారిని ఆ పాలకమండళ్లలో నియమిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా వందలాది కోట్లరూపాయలు నిల్వఉన్నా రైతుల సమస్యలను పరిష్కరించేవైపు వెచ్చించలేకపోతున్నారు. పాలకమండళ్లకు ఎయిర్‌కండిషన్ రూమ్‌లు,వాహనాల కొనుగోలులో ఉన్న శ్రద్ధ రైతులకు కనీస వసతులు కల్పించడంలో చూపడం లేదు. మార్కెట్‌ను రైతులను వదిలేసి తమకు అన్నివిధాలుగా లాభసాటిగా ఉండే రోడ్లకో, మరే ఇతర పనులకో నిధులు వెచ్చిస్తున్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్నది. చాలా ప్రాంతాల్లో మార్కెట్ కమిటీలు రైతుల సంక్షేమం కంటే దళారుల పక్షాన్నే పనిచేస్తున్నాయేమోననిపిస్తున్నది. పాలకులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను ఇప్పటికైనా అధ్యయనం చేయించాలి.ప్రకృతిపరంగా జరుగుతున్న నష్టాలను ఎలాగూ నియంత్రించలేరు.కనీసం తమ పరిధిలో చర్యలుతీసుకొని నష్టాలను తగ్గించేప్రయత్నంచేయాలి. మార్కెట్ యార్డుకు వచ్చిన రైతుల ఉత్పత్తులకు పూర్తి రక్షణ కల్పించాలి. ఒకసారి మార్కెట్ యార్డుకు రైతులు తమ పంటలను చేర్చితే వాటికి ఇబ్బందులు ఉండవనే నమ్మకం రైతుల్లో కల్పించాలి.ఇక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం వెచ్చిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు వాస్తవంగా వారికి చేరుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు.స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వ్యవసాయరంగంపై వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో పదోవంతు నిజమైన రైతులకు చేరి వుంటే భారతదేశంలో వ్యవసాయరంగం పరిస్థితి ఇలావుండేది కాదు. దీనికితోడు పాలకులు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు వ్యవసాయరంగానికి శాపంగా పరిణమిస్తున్నాయి. గ్రామీణ ఉపాధి పథకం వాస్తవంగా పనిలేని సమయాల్లో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. కానీ వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల సమస్యతో లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోతున్నాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధరలు వ్యవసాయరంగంపై కోలుకోలేని దెబ్బతీస్తున్నది. సాగు విషయంలో కానీ, రవాణా విషయంలో కానీ రైతులపై మోయలేని భారంపడింది. ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పటికీ ఆ బాలారిష్టాల నుండి బయటపడడం లేదు.కొందరు సాంకేతిక సిబ్బంది, మరికొందరు అవినీతి అధికారుల చేతివాటానికి అదుపులేకుండాపోతున్నది. ఫలితంగా రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇక ప్రకృతివైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పలువిమర్శలకు దారిస్తున్నది.పరిస్థితి కళ్లకుకట్టినట్లు కన్పిస్తున్నా కేంద్రం చేయూత నందించకపోవడం దురదృష్టకరం. రబీసీజన్ దాదాపు ముగిసిపోయింది. ఈనెల 25న రోహిణికార్తె ఆరంభంతో ఖరీఫ్‌సాగు ప్రారంభమవుతుంది.అందుకు రైతులకు పెట్టుబడి అవసరం. చేసినకష్టం నీటిపాలైంది. ఇప్పుడు మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.సర్వేలు,యిరు కమిటీలు,సమీక్షలు, నివేదికలంటూ కాలయాపనకు ఇదితరుణం కాదు. ఆపదలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాల్సిన సమయమిది. రైతుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం సమాజానికి క్షేమం కాదు.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కానీ మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

# అమెరికాతో దౌత్యసంబంధాలు మెరుగుపడేనా?

**ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలో చొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

నేడు ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు మానవ సంబంధాల తీరులో కొనసాగక కేవలం మెటీరియల్ లాభాల కోసమే జరుగుతున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలకంటే బహుళ ప్రయోజనిత సంబంధాలుగా మారాయి. 2020 తరువాత విశ్వంలో అనేక పరిణామాలు చేసుకొని దేశాలను మానవాళిని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. 2020లో ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన వాటిలో ఎపిడమిక్-19 వలన మానవాళి బాగా నష్టపోయింది. పరిసరాలు,పర్యావరణంలో పలు మార్పులు చేసుకొన్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా గతంలోవలె ప్రపంచ దేశాలకు ఇచ్చే డైరెక్షన్‌లో మార్పులు వచ్చాయి. ఆ మార్పులు ఇండియా-అమెరికా ఆర్థిక దౌత్యసంబంధాలలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి.కొవిడ్-19 ఎపిడమిక్ అనంతరం రష్యా తన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలను నియంత్రించుకొని ఒక గ్రూపుగా మెయింటెన్ చేయాలనే ప్రయత్నంలో రష్యా మాట ఉక్రెయిన్ వినకపోవడంతో రష్యా-ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ తరపున పశ్చిమ దేశాలు, అమెరికాతోసహా మద్దతునిచ్చాయి. ఉక్రెయిన్ తరపున యుద్ధానికి మద్దతు నిచ్చాయి.నాటో దేశాలలో ఉక్రెయిన్ చేరాలని నిర్ణయించింది. ఈ అంశాలు ఇండియా-అమెరికా దౌత్యసంబంధాల మీద ప్రభావం చూపడమేకాక ఇండియా తటస్థ విధానాన్ని అవలంబించి అమెరికా హెచ్చరికలను ఖాతరు చేయకుండా వ్యవహరిస్తుంది. ఇందుకు కారణం ఇండియా గత 70 సంవత్సరాల నుండి రష్యాతో రక్షణ సామాగ్రి, రక్షణ ఉత్పత్తులు, పెట్రోలియం దిగుమతులు చేసుకొంటోంది. దానితో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా ఉక్రెయిన్ తరపున మద్దతు నిస్తూ రష్యాపై అనేక ఆర్థిక, రక్షణ దిగుమతులపై ఆంక్షలు విధించి అన్ని దేశాలు రష్యాతో వాణిజ్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని సూచించింది. కాని ఇండియా అమెరికా ఆంక్షలు పాటించకుండా రష్యాతో రక్షణ ఉత్పత్తుల దిగుమతులు 92 శాతం ఆధారపడి ఉంది. అదేవిధంగా దిగుమతులను కొనసాగించుతూ అమెరికా హెచ్చరికలు పాటించడం లేదు. అదేవిధంగా ఇండియాపై చైనా సరిహద్దులలో దాడులు చేస్తే ఎవరు రక్షించుతారు? ఇండియా 1962లో ఉన్నట్లుగా లేదు. జవసత్వాలు కలిగి తనను తాను పరిరక్షించుకొనగలదు. ఇలాంటి ప్రతికూల వాతావరణంలో కూడాగత ఆర్థికసంవత్సరంలోభారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా మారింది. ఇండియా,



అమెరికా దేశాల మధ్య ఆర్థిక బంధం పెరగడం ఇందుకు కారణం. అమెరికా ఇండియాకు ఎమ్ఎఫ్ఎన్ మోస్ట్ పవర్డ్ నేషన్ హోదాను ఇచ్చింది. అంతేగాక ఇండియాను చైనాను నియంత్రించే క్రమంలో వాడుకొంటుంది. వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారం భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం7.65శాతం వృద్ధితో 12,855 కోట్ల డాలర్లకు చేరింది.అమెరికా ఇండియాను పొటెన్షియల్ మార్కెట్‌గా ఎంచుకుంది. దానితో అమెరికాకు ఎగుమతులు 2.81శాతం పెరిగి 7,831 కోట్ల డాలర్లకు చేరుకోగా దిగుమతులు 16శాతం పెరిగి 5,024 కోట్ల డాలర్లకు చేరుకొంది.అదే సమయంలో చైనాతో ద్వైపాక్షిక వాణిజ్యం 1.5శాతం క్షీణించి 11,542 కోట్ల డాలర్లకు తగ్గడంతో చైనా రెండోస్థానానికి దిగజారింది. ఢిల్లీ, వాషింగ్టన్‌ల మధ్య ఆర్థికబంధం మరింత పటిష్టమయింది. రాబోయే సంవత్సరాలలో కూడా ఇదే వాణిజ్య స్థితి కొనసాగుతుందని భావిద్దాం. అదే రీతిలో ఇండియాతో వాణిజ్య సంబంధాలలో భారత భాగస్వామ్య దేశాలుగా మూడోస్థానంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సౌదీఅరేబియా నాలుగోస్థానంలో సింగపూర్‌ఐదవ స్థానాల్లో ఉన్నాయి. కానీ రాజకీయ దౌత్యపరంగా అమెరికా ఆధీనంలో మెలగక తటస్థ విధానాన్ని అవలంబించుటవలన తిరిగి పాకిస్థాన్ వైపు అమెరికా కన్నువేసి పాకిస్థాన్ రక్షణ సహాయానికి రెండు బిలియన్ డాలర్లను పునరుద్ధరించింది. మరోవైపు రష్యాతోనున్న రక్షణ ఉత్పత్తుల సంబంధాలను తగ్గించుకొంటుంది. అమెరికా ప్రైవేట్ కేపిటల్ ఇండియాకు అధికంగా చేరుతుంది. 1950 నుండి అమెరికా ఇండియా ప్రభుత్వరంగంలో పెట్టుబడులు పెట్టకుండా ప్రైవేట్ వాణిజ్యానికి ప్రాధాన్యత నిచ్చింది. దానితో ఇండియాలో పర్యావరణం, క్లైమేట్ మార్పుల రంగంలో పెట్టుబడులు పెట్టింది. ప్రభుత్వరంగంలో ఇండియా అమెరికా నుండి యురేనియాన్ని దిగుమతి చేసుకొని విద్యుత్ ఉత్పత్తిరంగంలో ఉపయోగించుకొంది. ఇండో అమెరికా వాణిజ్యం కమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగంలో పెరిగాయి. ఇండియన్స్ అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టి ఇండియాకు అమెరికా డాలర్లు చేర్చుటకు పలు విధాలుగా కృషి చేస్తున్నారు. స్పేస్ రంగంలో ఇండియా అమెరికాతో జతకలిసింది. దానితో ఇండియా స్పేస్‌రంగం కూడా ప్రైవేటీకరణతో ప్రైవేట్ వ్యక్తులు రాకెట్ లాంచింగ్ కేంద్రాలను మెయింటన్ చేస్తున్నారు. ఒకవైపు ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలోచొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం. ●

# కాంగ్రెస్ నేతలు గుణపాఠం నేర్చుకుంటారా?

డా.సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ వ్యూహం పన్నితే మోడీ దుర్నిరీక్షుడు కాదని నిరూపించింది. కర్ణాటక ప్రజల విశ్వాసం పొంది 2024 ఫైనల్ ఎన్నికలకు సిద్ధం అని చెప్పకనే చెప్పింది. ఎట్టకేలకు ఐక్యత రాగంతో దక్షిణాదిలో బిజెపి విస్తరణను అడ్డుకోగలిగింది. అయితే ఈ సంబురం ఎన్నాళ్లు? గెలవడం వేరు. ఆ గెలుపును నిరంతరం కాపాడుకోవడం వేరు. ఎందుకంటేమ్యాజిక్ ఫిగర్ దాటక అవకాశం కోసం మద్దతిచ్చి ప్రభుత్వాలను కూల్చడం అనే అపురూపమైన అలవాటున్న కాంగ్రెస్‌కు గొంతులో ఏలక్కాయపడ్డట్టు అయింది. అదే మెజార్టీ సీట్లు గెలిపించి తప్పు చేశామా? అనే భావనకు కన్నడీలు మల్లగుల్లాలు పడుతున్న తీరుకు నిదర్శనం. అసలే కాంగ్రెస్‌లో మితిమీరిన ప్రజాస్వామ్యం. మెజార్టీ ఉండి కూడా నిర్ణయం తీసుకోకుండా, నియంత్రణ చేయకుండా గ్రూపు రాజకీయాలు కొనసాగిస్తుందా? అంటే అవుననే అనిపిస్తున్నది. సిద్ధారామయ్య, డి.కె శివకుమార్‌లను సమన్వయం చేస్తుందా? ఐదేళ్లు బతకనిస్తుందా? అంటే అవుననే అనిపిస్తుంది. రాజస్థాన్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్ పైలెట్ సారథ్యంలో మెజార్టీ సాధించిన తర్వాత అనుభవజ్ఞులని, యువకుడని, సమన్వయం చేయకుండా తత్సారం చేసే, పేలవమైన నిర్ణయాలతో తన్నుకొని చచ్చే పరిస్థితి అధిష్టానంతెచ్చింది. ఎనుకటికి ఒక సామెత ఉంది. పురెకు పుట్టిన బుద్ధి పుడుకలతోనే పోతుందన్నట్లు నాన్నుడు ధోరణితో వాస్తవ పరిస్థితిని గ్రహించక, కర్ణాటకలో ప్రతిపక్షాలకు ఊతమిచ్చే విధంగా ఆస్ట్రోలాజీ చెప్పుతున్నది. తొమ్మిది ఏళ్ల కాంగ్రెస్ పక్కన పెట్టినా ఇంకా బుద్ధిరాలేదా? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ఏం సందేశం ఇస్తారు? తప్పుచేసి మళ్లీ గుణపాఠం నేర్చుకుంటారా? కోడలికి బుద్ధి చెప్పిన అత్తా తెడ్డ నాకినట్లు బిజెపియేతర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను కించపర్చి, విమర్శిస్తూ వచ్చిన మోడీ ఇప్పుడు సంక్షేమ పథకాలు కాకుండా అదే ఉచితాలతో కన్నడ అధికారం పీఠం కైవసం చేసుకునేందుకు ప్రధానమంత్రి స్థాయిలో 25 కిలోమీటర్ల రోడ్‌షో చేసింది. దక్షిణాదిన అడుగుపెట్టాలనుకున్న మోడీ-షాల పతనం అంచున నిలబడ్డారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి, అవినీతిపై పోరాటం మా నైజం అని చెప్పుకునే బిజెపి 40 శాతం కమిషన్ ప్రభుత్వం నిలబెట్టడం కోసం శాశ్వతంగా మైనార్టీలకు దూరమై, గెలవాలనే ఆరాటంతో పాల ప్యాకెట్లు, గ్లాసులు ఉచితం అంటూ అపఖ్యాతిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు



ప్రధాని మోడీని ప్రశ్నించే అవకాశం విపక్షాలకు లభించలేదు. ఆయన కుళ్లతంత్రాలు, పసిగట్టి ప్రశ్నించడం మొదలెట్టింది కెసిఆర్ మాత్రమే. రాజకీయ చదరంగంలో ఎత్తుకుపైఎత్తులేసి నట్టు కుస్తీ గోదలో పట్టుబట్టి పల్టీ కొట్టించినట్లు ట్వంటీ-20 మ్యాచ్‌లో సూపర్ ఓవర్ చివర్లో సిక్సర్ కొట్టినట్లు ఇలాగే ఉండాలి. రాజకీయం అంటే మునివేళ్ల మీద నిలబెట్టి తొడగొట్టి గెలవాలి. రాజకీయం అంటే దీటుగా, నాటుగా, చాటుమాటుగా కొంచెం మోటుగా పోటాపోటీగా వేటాడుతున్నట్లు కాటేస్తున్నట్లే ఉండాలి. రాజకీయం అంటే ఆటఒక్కడే ఆడుతుంటే ఆటబొమ్మలై బొమ్మలాట చూడడంలో ఆనందం ఏముంటుంది. కబడ్డీ ఆడుతుంటే ప్రత్యర్థి చెస్ ఆడుతుంటే ఏం మజా ఉంటుంది. వార్ వన్‌సైడ్ అయితే ఏముంటుంది మజా? కర్ణాటక రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపిల ప్రచారం పోరాటం నువ్వానేనా అన్నట్లుగా సాగిన కాలం చాలాచెద్దది. మనం టైం బాగాలేకుంటే తట్టేపామై కరుస్తుంది. తొమ్మిదిఏళ్లుగా ఎదురులేని రాజకీయంలో ఎందరినో వేటాడి, ఆటాడుకున్న ఇద్దరు గుజరాతీలకు కర్ణాటకలో కొట్టిన దెబ్బకు గిలగిల కొట్టుకోకతప్పలేదు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లుగానే కాంగ్రెస్‌కి 135 సీట్లు ఇచ్చి ప్రజలు పట్టం కట్టినారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తీరుణంలో అధికార పార్టీ బిజెపి, కాంగ్రెస్‌ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్ని తానై ప్రచారాన్ని నిర్వహించారు. అమిత్‌షా పరుష పదజాలంతో ప్రతిపక్షాలను నిందించడదాకపోయారు.యాద్యూరప్పను పక్కనబెట్టి బలమైన సామాజిక వర్గాన్ని దూరం చేసుకున్నారనే విమర్శ ఉంది. దక్షిణాదిన విస్తరించాలంటే కర్ణాటక గెలుపు అవసరమని ప్రాధేయపడ్డారు. కాంగ్రెస్ తరపున రాహుల్ భుజస్కంధాలపై వేసుకొని సిద్ధరామయ్యను, డికె శివకుమార్ సమన్వయం చేసి రంగంలోకి దిగినారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్థానికుడు కావడం కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా సాగించిన పోరాటంలో జనతాదళ్(ఎస్) చతికలపడ్డది. మత విద్వేషాలను రగిలిస్తే ఎల్లకాలం చెల్లనేరదని రుజువు చేసింది. బిజెపి మైనార్టీల రిజర్వేషన్లపై లబ్ధి పొందాలని భావించింది. అవకాశం కోసం మాట్లాడిన బిజెపికి సెల్యూలరిస్టులు కర్రకాల్చి వాత పెట్టినారు. 2018 ఎన్నికల్లో జనతాదళ్ (ఎస్‌కు 37 సీట్లు, వస్తే 2023లో బిజెపి బిటీంగా నమ్మినందునే 19సీట్లతో సరిపెట్టుకోవాల్సివచ్చింది. ఉత్తరాదిన సన్నగిల్లిన మోడీ ప్రభావం దక్షిణాదిన ఊపిరిపోస్తుందని కలలుకన్నారు. 38 సంవత్సరాలలో అధికారంలో ఉన్న ఏ పార్టీకి పునరుద్ధరణ చేయలేదు.జనతాదళ్(ఎస్) అవసరం ఉండొద్దన్న భావంతో కాంగ్రెస్‌కు పట్టంకట్టినారు. కుక్కతోక వంకర అన్నట్లుగా 13న ఫలితాలు వస్తే సిఎం అభ్యర్థిని ఎంపిక చేయడానికే కాంగ్రెస్ అధిష్టానానికి ఐదు రోజులు పట్టిందంటే పార్టీలో పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.●

## ప్రజావాక్కు



### కాంగ్రెస్‌లో అంతేగా..అంతేగా

కర్ణాటక ఎన్నికలు ముగిసికాంగ్రెస్ గెలిచిమూడు రోజులైంది. అధికార పగ్గాలు ఎవరి చేతికివ్వాలో అన్నది తేలడం లేదు. పగ్గాలుచేబూనడానికి సిద్ధరామయ్య సంసిద్ధంగా ఉన్నానంటుండగా, వీల్లేదు అది నేనేనంటు శివకుమార్ శివాలెత్తుతున్నారు. ఇద్దరూ ముందుండి గెలుపులో ముఖ్య భూమిక పోషించిన వారే కనుక పేచీ తేల్చడానికి అధిష్ఠానం పెద్ద కసరత్తే చేస్తూ వస్తోంది. ఒకప్పటిలా నా మాటే శాసనం అని చెప్పే పరిస్థితి దానికి లేదు.అలాచెప్తే పార్టీ నాశనం కొనితెచ్చినట్టే.పదవి దక్కని రెండోవాళ్లు ఈజీగా పార్టీ భవిష్యతుని రోడ్డు మధ్యదీపం చేయగలరు.పదవీకాలం రెండుగా విభజించి వయసుదృష్ట్యా సిద్ధరామయ్యకి మొదటిదఫా అవకాశం ఇచ్చి, తరువాత భాగం శివకుమార్‌కి ఇస్తామని ఒప్పించగలిగితే అధిష్ఠానం బాగా పర్ఫార్మెన్స్ చేసినట్టే చూడాలి మరి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కన్నడ తీర్పు.. కలిగేనా కనువిప్పు!

కర్ణాటక ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. ఊబిలో ఇంకిపోతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ కర్ణాటక ఫలితంచేయూత లాంటిది అనిచెప్పవచ్చు. స్పష్టమైన ఆధిక్యం ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రిని ఎంచుకోవడంలో మాత్రం తడబడుతుంది.ఇదివారికితరతరాలుగా వస్తున్న సాంప్రదాయంగా అనిపిస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇదేకొనసాగింది. యువకెరటాలు జ్యోతిరాధిత్యసింధియా, సచిన్ పైలట్‌లను కాదని కమల్‌నాథ్, అశోక్ గెహ్లోట్‌లను మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా నియమించారు.కానీ చివరకు మధ్యప్రదేశ్‌లో అధికారం కోల్పోవాల్సి వచ్చింది.కన్నడనాట సిద్ధరామయ్య,డి.కె శివకుమార్‌ల మధ్యనాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎఐసిసి ఈసాంప్రదాయానికి ముగింపు పలకాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, హైదరాబాద్

### న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

రాష్ట్రంలోఅమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి.ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇడుపులపాయ భూములు పంచండి!

అమరావతి రాజధానిలో మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర హైకోర్టుఇప్పటికే మాండమస్ తీర్పుఇవ్వడం జరిగింది. అమరావతి రాజధాని విషయంలో సుప్రీంకోర్టులో భూముల వినియోగంతోసహా పలుఅంశాలు విచారణ దశలో ఉండగా ముఖ్యమంత్రిఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఆర్భాటంగా భూముల పంపిణీ చేయడం న్యాయవ్యవస్థను ధిక్కరించడమే అవుతుంది.న్యాయస్థానాలు ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిచట్టఉల్లంఘనలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రిపై రాజ్యాంగ పరమైనచర్యలకు కేంద్రాన్ని ఆదేశించాలి. అలాగే ముఖ్యమంత్రి గారికి పేదలపై అంత ప్రేమ ఉంటే ముందు అక్రమంగా తమ ఆధీనంలో ఉన్న వెయ్యి ఎకరాల ఇడుపులపాయ భూములను పేదలకు పంచాలి. వెయ్యి ఎకరాలు ఆక్రమించి పెత్తందారుగా ఉంటూ పేదల పక్షాన పోరాడుతున్నాని చెప్పడం సిగ్గుచేటు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వెకిలి వ్యాఖ్యలు తగదు!

చంద్రబాబుఅంటే గుర్తుకువచ్చేది వెన్నుపోటే అంటూ ముఖ్యమంత్రి అధికార వేదికలపై నుంచి వెకిలి వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ! ఆరోజు ఎన్టీఆర్‌కు వ్యతిరేకంగా మెజారిటీ శాసనసభ్యుల ఒత్తిడి మేరకు చంద్రబాబు తప్పనిసరిపరిస్థితుల్లో తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును శాసనసభస్పీకర్ రాష్ట్రగవర్నర్ కూడా ధృవీకరించారు. న్యాయస్థానం కూడా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీనే అసలైన తెలుగుదేశం పార్టీగాతీర్పు ఇవ్వడం జరిగింది. ఇలా జరిగిన చరిత్రను వక్రీకరించి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయడమే అవుతుంది. ముఖ్యమంత్రి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేక ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగడం సిగ్గుచేటు.నిజానికి జగన్‌మోహన్ రెడ్డి వారం రోజుల్లోసిపిఎస్ రద్దుచేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చి వెన్నుపోటు పొడిచారు. మద్య నిషేధమం అని మహిళలకు వెన్నుపోటు పొడిచారు.ప్రజలందరినీ వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రిగా జగన్ ఖ్యాతి గడించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఇదేమి చోద్యం

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు.ఇదెక్కడిచోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా!

-రాశి, హైదరాబాద్

# ప్రజల హక్కులపై నియంత్రణ సమంజసమా?

చిమ్మె.జాన్ బర్నబాస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ.నెం 1/2023 జనవరి నెల 2వ తేదీన అమలులోనికి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరైనా ర్యాలీలు, సభలు, సమావేశాలు పెట్టుకోవాలంటే 'అనుమతి'ని తప్పనిసరి చేస్తూ,రహదారులపై సభలు,సమావేశాలు నిర్వహించడంవల్ల అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడినవారు, సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారనే నెపంతో వాటన్నింటికీ కొన్ని కొత్తనియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. నిబంధనలను ఉల్లంఘిస్తే ర్యాలిని నిలిపివేయించి,సమావేశమైన వారిని అక్కడ నుంచి పంపించివేసే అధికారం పోలీసులకు ఉంటుంది. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసే పరిస్థితి ఉంటుంది. 1861లో చేసిన పోలీసు చట్టంలోని నిబంధనలను ఇప్పుడు వర్తింపచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, భారత రాజ్యాంగం ప్రసాదించిన 'భావ ప్రకటనా స్వేచ్ఛ' అధికరణం 19(1) (డి)కు పూర్తిగా విరుద్ధం అంటూ 12మే నెల 2023న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, దానికి అనుబంధంగా మరికొంతమంది ప్రతిపక్షపార్టీలు కూడా ఇంప్లీడ్ అయ్యాయి.రహదారులపై ప్రజారవాణాకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నది ప్రభుత్వఉద్దేశ్యం అయినా దశాబ్దాలుగా ఈ దేశంలోని ఉన్నతన్యాయస్థానాలు రహదారులపై శాంతియుత వాతావరణంలో సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడాన్ని హక్కుగా గుర్తించాయి.రాజ్యాంగం అమలులోనికిరాకపూర్వం నుంచి రహదారులపై సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడం హక్కుగా ఉన్నవిషయాన్ని హిమ్మత్‌లాల్ కేసులో సుప్రీంకోర్టు గుర్తుచేసింది. శాంతియుత సమావేశాలు నిర్వహించుకోవడం పౌరుల ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ రూపకర్తలు గుర్తించారని సుప్రీంకోర్టు తెలియచేసిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పులో స్పష్టపరిచారు. రహదారులపై ప్రయాణానికి అవరోధం కలిగిస్తే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. కాబట్టి సభలు, సమావేశాలకు అనుమతులివ్వకపోవడం సబబని జి.ఓలో ప్రస్తావించారు. కేవలం అరుదైన, ప్రత్యేక సందర్భాల్లోనే అనుమతి ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అందులో పేర్కొన్నారు. ఆ అరుదైన ప్రత్యేకసందర్భాలేమిటో వివరించడంలో ప్రభుత్వం విఫలమైంది. అనుమతులు నిరాకరించే విషయాలలో అధికారులకు ఏకపక్ష అధికారాలు కల్పించారు. ఈ ఉత్తర్వులు రహదారులు, వీధుల్లో అనుమతులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాలను సూచించాలని ఆదేశించినట్లున్నాయి. అధికారుల విచక్షణ మేరకు అనుమతిలివ్వాలని పోలీసు చట్టంలో తెలియచేశారు. జి.ఓ.నెం 1/2023 అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. జి.ఓ.నెం 1ద్వారా చట్ట నిబంధనలను ఉల్లంఘించి, అధికారాలను నియంత్రణలోనికి తీసుకోవడమే అవుతుంది. సమావేశాలు, ఊరేగింపుల వల్ల రహదారులపై ట్రాఫిక్‌కు అవరోధం కలుగుతుందని స్థానిక అధికారి భావించినప్పుడు పోలీసు చట్టంసెక్షన్ 30(2) ప్రకారం ముందస్తు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. ప్రతికేసునూ స్థానిక అధికారి సొంత విశ్లేషణ చేసినిర్ణయం తీసుకోవాలని చట్టం చెబుతోంది.ప్రజాశాంతికి విఘాతం కలుగుతుందని నిర్ణయానికి వచ్చాకే అనుమతి తీసుకోవాలని కోరవచ్చు. అధికారులు విచక్షణాధికారాన్ని వినియోగించుకునే అవకాశం, పరిస్థితి లేకుండా జీ.ఓ.నెం.1 చేస్తోంది. కేవలం అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ వారికే ఉపయోగపడేలా జి.ఓ.నెం 1ను ఉపయోగించుకుంటున్నారు. ఆ విధంగా అధికారులను ఆదేశిస్తున్నారు. ఒక చోట జరిగిన ప్రమాదాన్ని సాకుగా చూపి ప్రతిచోటా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే హక్కును కాలరాయడం సమంజసం కాదు. జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమిటో విశ్లేషించి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. అంతేకానీ రహదారులపై సమావేశాలను అనుమతులపై స్థానిక అధికారుల విచక్షణను తీసేయడం సరికాదు. ప్రమాదాల నివారణ పేరుమీద పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించేలా జి.ఓ.నెం1తీసుకొని రావడం విచారకరం.అది పౌర హక్కులను కాలరాయడమే అవుతుంది.వ్యక్తులు, రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, సమావేశాల విషయంలో జి.ఓ.నెం.1లో పేర్కొన్న ఆంక్షలు సహేతుకంగాలేవు. ఇందులో షరతులు చాలా తీవ్రంగా ఉన్నాయి. మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సమతౌల్యం చేస్తూ, సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలనీ, అనుమతులనిచ్చే సమయంలో సహేతుకమైన మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం పార్లమెంటు, ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఉన్నతాధికారులు వినియోగించే మార్గాలున్న ప్రాంతాలలో జరిగిన నిరసన ప్రదర్శనల విషయాలలోనూ సహేతుకమైన షరతుల మేరకు అనుమతులివ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చారిత్రకంగా సాంస్కృతికంగా, రాజకీయంగా రహదారులపై సభలు, సమావేశాలు, ఊరేగింపులు,నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో ఉటంకించింది.సభలు, సమావేశాలు నిర్వహణకు సహేతుకమైన షరతులు విధించే అధికారమే ప్రభుత్వానికి ఉంటుంది. ఆ షరతులు సైతం మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే ఉండాలి అంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛహక్కు ముందువరుసలో ఉంటుంది.ఇంతటి విలువైన హక్కును ఏఒక్కరూ హరించడానికి వీలులేదు.జి.ఓ.నెం1 ద్వారా కల్పించిన అధికారాలు ఏకపక్షంగానూ, అపరిమితంగానూ ఉన్నాయి. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు ఈ జి.ఓ తెచ్చామని ప్రభుత్వంఅంటూ ఉన్నప్పటికీనీ,ఆ జి.ఓ అంతిమ ఫలితంమాత్రం రాష్ట్రంలో రహదారులపై అన్నిరకాల సమావేశాలను నిషేధించేలా ఉందని రాష్ట్రహైకోర్టు ప్రధానన్యాయ మూర్తి అభిప్రాయపడ్డారు. జి.ఓ.నెం.1న్యాయపరీక్ష ముందు నిలువనందున దానిని కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.చట్ట నిబంధనలకు లోబడి ప్రభుత్వం భవిష్యతులో సరైన మార్గదర్శకాలు రూపొందించుకోవచ్చంటూ కూడా రాష్ట్రహైకోర్టు, రాష్ట్రప్రభుత్వాని కి సలహా ఇచ్చింది. అంతేకాకుండా రాజకీయ సమావేశాలు, రోడ్‌షోలకు రహదారులపై అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఒక వ్యక్తి వేసిన ప్రభుత్వానికి అనుకూలమైన వ్యాజ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్‌కోర్టు కొట్టివేసింది. ప్రజాస్వామిక హక్కులను, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ తెచ్చిన ఈ జి.ఓ.నెం1/2023కి వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు,ప్రతిపక్షపార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా వైకాపాకు కూడా ఈ జి.ఓ.నెం1 వర్తిస్తుందని చెప్పిన ప్రభుత్వం తమ పార్టీ వారుఎన్ని ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించినా అడ్డు చెప్పలేదు ఏ పోలీసు అధికారి కూడాను.పైగా కొన్నివేల మందితో పెద్ద శబ్దాలతో బాణ సంచాకాలుస్తూ ఊరేగింపులు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలుకూ,పింఛన్లపంపిణీకి కూడా బహిరంగ సభలు నిర్వహించారు. అదే సమయంలో ఏ ప్రతిపక్షపార్టీకానీ, ప్రజాసంఘం కానీ ర్యాలీనిర్వహించాలంటే దానిని అనుమతించలేదు సరికదా దానికి అడ్డంకులు కల్పించారు. ప్రతిపక్ష పార్టీలను, ప్రజల వద్దకు వెళ్లనీ యకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా జి.ఓ.నెం1 తీసుకొచ్చి దానిని మూర్ఖంగా అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. 'బ్రిటీష్ ప్రభుత్వం ఇలాంటి జి.ఓ. తెచ్చి ఉంటే భారత స్వాతంత్ర్యోద్యమం జరిగేదా? 75 సంవత్సరాల్లో ఎవరూ రహదారులపై సభలుపెట్టలేదా? మనం ఏరోజుల్లో ఉన్నామో, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థంకావడంలేదు. అంటూ విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొని ఉంది. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితికి అద్దంపడుతున్నాయి. ●

(రచయిత: అడ్వకేట్ ఏపి హైకోర్టు అమరావతి)

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## విదేశీ విద్యలో అర్హుల సంఖ్యను తగ్గించి అవకతవక నిర్ణయాలు తీసుకోవద్దు

### విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు జగన్ : ట్విట్టర్ ద్వారా గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద విద్యార్థులు ప్రభుత్వం సాయంతో విదేశి విద్య అభ్యసించాలనుకునే వారికి క్యూఎస్ ర్యాకింగ్‌లో టాప్ 200లో ఉన్న విశ్వ విద్యాలయాల్లో సీట్లు పొందిన వారికి సాయాన్ని అందిస్తామని గత ఏడాది చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 50 విశ్వవిద్యాలయాల్లో సీట్లు పొందిన వారికి మాత్రమే సాయాన్ని అందిస్తామని మాట మార్చి పేద విద్యార్థుల ఆశలు మీద నీళ్లు చల్లారు. గత ఏడాది టాప్- 200 అని ఇప్పుడు సబ్జెక్టుల వారీగా టాప్-50 వర్సిటీల్లో ప్రవేశాలని నిబంధనలు పెడుతున్నారు. ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ, మిగతా 7లో

## మాటూరి చారిటబుల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు




విశాఖపట్నం , మే 18, ప్రభాతవార్త

మాటూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వుడానగర్ ఫేష్ 1, హెచ్ఈజి-13, (మాటూరి ఇల్లు ఎదురుగా) మజ్జిగ చలివేంద్రం గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మాటూరి మిగతా 7లో

## పేద తరపున పోరాటంలో జగన్ ప్రభుత్వం విజయం

### - అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదు

### - సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం జరిగిన న్యాయపోరాటంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విజయం సాధించిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం ఆయన ఈ అంశంపై తనదైన శైలిలోస్పందించారు. అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిందని తెలిపారు. ఈ విజయం పేదల విజయం అని ఆయన అభివర్ణించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని మిగతా 11లో

# మత్స్యకార సంఘ నేతలతో చంద్రబాబు భేటీ


7లో



## ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ఎప్పటికప్పుడు అనుసరించాలి

### -ఈవిఎం గొడౌన్లు సిద్ధం చేయాలి

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా


11లో

## చిత్తశుద్ధితో వాలంటీర్లు చేసే సేవ మానవత్వాన్ని పెంపొందిస్తుంది

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు




7లో

## పేదవారి కోసమే టిడ్కో పక్కా ఇల్లు

-అనారోగ్యం బాధితురాలికి రూ.25 వేలు ఆర్థిక సహాయం
-గేటెడ్ కమ్యూనిటి వసతులతో టిడ్కో ఇల్లు - అన్ని వసతులతో టిడ్కో ఇల్లు
-మా హయాంలోనే టిడ్కో ఇల్లు పూర్తి -టిడ్కో ఇల్లు ప్రారంభిస్తే మాకు పేరువస్తాదని అడ్డుపడుతున్న జగన్ ప్రభుత్వం





7లో

## ట్రాఫిక్ అంశాలపై సమన్వయ సమావేశం

### -ట్రాఫిక్ రద్దీకు కారణాలపై చర్చ -232 సీసీటీవీ కెమెరాల మరమ్మత్తుల అవసరం ఉంది

### -విశాఖ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ



11లో

## ఎస్పీ కార్యాలయానికి కంప్యూటర్ల వితరణ




నక్కపల్లి, మే 18, (ప్రభాతవార్త)

హెటిరో సంస్థ సిఎస్ఆర్ నిధుల నుంచి అనకాపల్లి జిల్లా ఎస్పి కార్యాలయానికి 10 డెస్క్‌టాప్ కంప్యూటర్లను గురువారం ఎస్పి కార్యాలయంలో అందజేశారు. ఆరు లక్షల ఏభైవేలు విలువ చేసే ఈ పది కంప్యూటర్లను జిల్లా ఎస్పి కె.వి.మురళీకృష్ణకు చైర్మన్, రాజ్యసభ సభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ బండి పార్ధసారధిరెడ్డి ఆదేశాల మేరకు హెటిరో సంస్థ ఉపాధ్యక్షులు ప్రభాకర్, అసోసియేట్ ఉపాధ్యక్షులు కుల్లాయిరెడ్డి, ఫైనాన్స్ జిఎం ఎం.సుబ్బారెడ్డి, సిఎస్ఆర్ హెడ్ సుధాకర్, హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ జి.ఎం.రాజారెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సెక్యూరిటీ ఎన్.ఎస్.ఎన్.మూర్తి, శ్రీనివాస్‌ల సమక్షంలో అందజేశారు. ఈమేరకు ఉపాధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ చైర్మన్ పార్ధసారధిరెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, తాగునీరు, పల్లెల అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణం ఇలా అనేక విధములుగా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. సంస్థ చేస్తున్న సిఎస్ఆర్ కార్యక్రమాలను జిల్లా ఎస్పి మురళీకృష్ణకు కొల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలు వివరించగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఆ ప్రాంతంలో ఇటువంటి సంస్థ ఈ విధమైన కార్యక్రమంలో చేపట్టడం అభినందనీయమని అన్నారు. జిల్లా ఎస్పి కార్యాలయానికి కంప్యూటర్లను ఇంత మొత్తంలో సమకూర్చినందుకు చైర్మన్, కంపెనీ ప్రతినిధులకు ఎస్పి కృతజ్ఞతలు తెలిపారు. హెటిరో సంస్థ మరింతగా సమాజ సేవలో పాల్గొనాలని, పేద ప్రజలకు ఉపయోగపడాలని కోరారు. హెటిరో సంస్థ మరింతగా అనేక ప్రాంతాల్లో సిఎస్ఆర్ కార్యక్రమాలను పది మందికి ఉపయోగపడేవిధంగా అటు ప్రభుత్వానికి, ఇటు ప్రైవేటు ప్రాంతాలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి (పరిపాలన) బి.విజయభాస్కర్, అనకాపల్లి డిఎస్పి వి.సుబ్బరాజులు ఉన్నారు.




## జనసేన పార్టీ నుంచి 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు





విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం సెజ్ కాలనీ దిబ్బపాలెం గ్రామం ప్రస్తుత వార్డు నెంబరు గుర్రం సూరిబాబు మాజీ వార్డు మెంబరు, సెజ్ కాలనీ దిబ్బలపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నుంచి సుమారు 20 కుటుంబాలకు మిగతా 7లో

# విశాఖపై మత్తు పడగ..!



7లో

ప్రశాంతతకు మారుపేరైన విశాఖ నగరం మత్తుకు కేరాఫ్ అవుతోంది. మత్తు మాఫియా చేతుల్లో వెళ్లిపోతోంది. నార్కోటిక్స్ డ్రగ్స్, మత్తు ఇంజక్షన్లు, టాబ్లెట్ల వినియోగం ఎక్కువైంది. విద్యార్థులే టార్గెట్‌గా మత్తు ముఠాలు తెగబడుతున్నాయి. ఒడిశా, వెస్ట్ బెంగాల్ నుంచి దిగుమతవుతున్న మత్తు ఇంజెక్షన్లు ఇక్కడి యువతను చిత్తు చేస్తున్నాయి. దీంతో పోలీస్ కమిషనర్ డాక్టర్ సిఎం త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు డ్రగ్స్ రవాణా, విక్రయలపై టాస్క్‌ఫోర్స్, ఎస్ఈబి విభాగ పోలీసులు దృష్టి సారించి, దూకుడు పెంచి.. విక్రేతలను పట్టుకున్నారు. గత మూడు రోజులుగా సీతమ్మధార, పిఎంపాలెం, అల్లిపురం ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలపై దాడులు నిర్వహించి 7 వేల పెంటజోసిస్ లాక్టేట్ ఇంజక్షన్లతో పాటుగా 21 కేజీల గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**- ఖరగ్పూర్ నుంచి విశాఖకు మత్తు ఇంజెక్షన్లు - పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాలతో రంగంలోకి ఎస్ఈబి, టాస్క్‌ఫోర్స్ - డ్రగ్స్ రవాణా, విక్రయాలపై నిఘా - సీతమ్మధార, పిఎంపాలెం, అల్లిపురం ప్రాంతాల్లో దాడులు - 8 మంది డ్రగ్ పెడ్లర్స్ అరెస్ట్ - 7 వేల పెంటజోసిన్, లాక్టేట్ ఇంజక్షన్లు, 42 కేజీల గంజాయి, 8 సెల్‌పోన్లు, రూ. 7వేలు స్వాధీనం**

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో వాలీబాల్ పోటీలు



నక్కపల్లి, మే 18 ప్రభాతవార్త

క్రీడల వలన ఆరోగ్యంతో పాటు మనస్సు ఉల్లాసంతో ఉత్తేజపరుస్తాయని రిసోర్సు పర్సన్ వెటర్నరీ అసిస్టెంటు జోగేశ్వరరావు అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో గురువారం వేసవి విజ్ఞానశిబిరం శిక్షణాకార్యక్రమంలో భాగంగా జోగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో పాల్గోవాలని సూచించారు. గ్రంధాలయఅధికారి కెజనార్ధన్ ఆద్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందినవారికి జూన్ 11వతేదీన బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందచేస్థామని ఈతెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ది కమిటీచైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లర్ల న్యాయపోరాటానికి బోయపాడు క్రీడాకారులు సంఘీభావం

నక్కపల్లి, మే 18 ప్రభాతవార్త



భారతరెజ్జర్లు సమాఖ్యఅధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద అందోళన చేస్తున్న భారతరెజ్జర్లుకు నక్కపల్లి మండల బోయపాడు క్రీడాకారులు సంఘీభావం తెలిపారు. ఈసంధర్భంగా ఎపిరైతుసంఘం జిల్లాప్రధానకార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ భారతరెజ్జర్లు సమాఖ్యఅధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్జర్లుపై సెక్సువల్ వేదింపులకు పాల్పడ్డారనే వీడియోటేపులు ఆధారాలతో సహా ఢిల్లీపోలీసులకు పిర్యాదుచేసారు. అందోళన ప్రారంభించి 4నెలలు అవుతున్నా కేంద్రప్రభుత్వం స్పందించకపోవడం అత్యంతదుర్మార్గమైన చర్య అని ఆవేదన చెందారు. వెంటనే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా మహిళాక్రీడాకారులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎంనానాజీ, నాయకులు పిక్కికొండలరావు, మఠంరామచంద్రరావు, గరికిన ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేవరకూ పోరాడతాం

### ఆకులుకట్టుకుని వినూత్న నిరసన



నక్కపల్లి, మే 18 ప్రభాతవార్త

హెటిరోడ్రగ్స్ మందుల పైపులైన్లకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న మహాశాంతియుత ధర్నా నేటికి 531రోజులు పూర్తిచేసుకున్న సంధర్భంగా ఈరోజు మత్స్యకారులు ఆకులు కట్టుకుని వినూత్ననిరసన తెలిపారు. ఎన్నిఇబ్బందులు ఎదురైనా న్యాయం జరిగేవరకూ పోరాటం కొనసాగిస్థామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు అప్పలరాజు, సిఐటియు జిల్లాకమిటీసభ్యులు ఎంనానాజీ, నాయకులు గోసలసోమేశ్వరరావు, చేపలసోమేష్, మైలపల్లిదారాజు, మైలపల్లినరేష్, మైలపల్లిబాపూజీ, పిక్కిరాజు, వాసుపల్లి నూకతాత, చోడిపల్లిరాజు పాల్గొన్నారు.

## నామవరం దేవవరం గ్రామాల్లో పర్యావరణ జీవనశైలిపై ప్రతిజ్ఞ

పాయకరావుపేట, మే 18 ప్రభాతవార్త



ఫారెస్టు డిపార్టుమెంటు నిర్వహిస్తున్న లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్లెడ్జ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పాయకరావుపేట నియోజకవర్గం నామవరం, దేవవరం గ్రామాల్లో పర్యావరణ జీవనశైలిపై కూలీలతో ప్రతిజ్ఞచేయించారు. ఎలమంచిలి రేంజ్ ఆఫీసర్ జిఅనిల్ కుమార్, పాయకరావు పేటఫారెస్టుఆఫీసర్ ఎల్ .విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కూలీలతో పర్యావరణం కోసం జీవనశైలి కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణం పరిరక్షించేందుకు తన రోజువారీ జీవనశైలిలో ఏదైనా మార్పు తీసుకువస్థానని అదేవిధంగా పర్యావరణ అనుకూల ప్రాముఖ్యతలు గురించి తనకుటుంభసభ్యులకు స్నేహితులకు ఇతరులకు నిరంతరం గుర్తుచేస్థానని ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో నామవరం సర్పంచ్ కురందాసుశివ, దేవవరం వైసిపినాయకులు నరసింహమూర్తి, బీట్ఆఫీసర్ కెరమణమ్మ, అసిస్టెంటు బీట్ఆఫీసర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి నిర్వాహకం వల్ల రెండు గ్రామాల ప్రజలు

### ఊర్లువదిలి వెళ్ళిపోయే పరిస్థితుల నుంచి గట్టెంకించండి-ఫిషరీస్ ఎడితో సర్పంచ్ వంకారమణ

పాయకరావుపేట రూరల్, మే 18 ప్రభాతవార్త



ఇద్దరు రొయ్యల చెరువుల వ్యాపారుల నిర్వాహకం వల్ల రెండు గ్రామాలకు చెందిన మత్స్యకార ప్రజలు గ్రామాలను వదిలి వెళ్ళిపోయే పరిస్థితులు సంభవించాయని ఆసమస్యనుండి గట్టెంకించాల్సిందిగా వెంకటనగరం గ్రామసర్పంచ్ వంకారమణ ఫిషరీస్ ఎడి ప్రసాద్ తో అన్నారు. పాయకరావుపేట మండలం వెంకటనగరం, రాజానగరం గ్రామాలకు చెందిన మత్స్యకారులు రొయ్యలచెరువుల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం గ్రామంలో పరిస్థితులను సమీక్షించేందుకు విచ్చేసిన ఫిషరీస్ ఎడి ప్రసాద్ కు తెలిపారు. రొయ్యలచెరువుల సాగువ్యాపారులు చేస్తున్న నిర్వాహకం వల్ల గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పారు. కుళాయిలలోనుండి త్రాగునీటి బదులు మురుకునీరు బంకమట్టి వస్తున్నాయని, భూగర్భజలాలు పూర్తిగా ఉప్పునీటిమయం అయినట్లు తెలిపారు. గత10 రోజులుగా తాగునీటికోసం మత్స్యకారులు దాహార్తితో గొంతెండిపోతున్న పరిస్థితులు ప్రత్యక్షంగా ఉన్నాయన్నారు. రొయ్యలచెరువులకు ఎటువంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు సాగిస్తున్నారని అన్నారు. తక్షణం అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన రొయ్యలచెరువులపై చర్యలు తీసుకుని గ్రామాలప్రజలను కాలుష్యంనుండి కాపాడాలని ఫిషరీస్ ఎడికి సర్పంచ్ వంకారమణ తెలియచేసారు.

## గూటూరును పరామర్శించిన మంత్రి దాడిశెట్టిరాజా

పాయకరావుపేట, మే 18 ప్రభాతవార్త



పాయకరావుపేట మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస్ ను రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టిరాజా పరామర్శించారు. గూటూరు శ్రీనివాస్ ఇటీవల హార్టు కంప్లైంట్ రావడంతో వైద్యంచేయించుకుని తిరిగి పాయకరావుపేట తన ఇంటికి వచ్చారు. శ్రీనివాస్ తో స్నేహసంబంధాలు ఉన్న దాడిశెట్టిరాజా ఇంటికి వచ్చి పరామర్శించి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని శ్రీనివాస్ కు ధైర్యం చెప్పారు. గూటూరుశ్రీనివాస్ ఎప్పుడూ ప్రజల సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించేవ్యక్తి. ఎవరికి ఏసమస్య వచ్చినా సమస్యలు ఎదురెళ్ళి పరిష్కరించేవ్యక్తుల్లో గూటూరు ఒకరు. గూటూరు ఆరోగ్యం బాగోలేకపోవడంతో అనేకమంది దిగాలు చెందారు. ఇంటికివచ్చి పరామర్శిస్తున్నారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేసేవ్యక్తుల్లో ఒకరు. ఈకార్యక్రమంలో ఏలూరిబాబు, దేవవరపుకళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## 19 నుంచి ఆస్పత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమ్మె

పాడేరు, మే 18,ప్రభాతవార్త

తమ వేతన డిమాండ్ల పరిష్కారం కోసం అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ లోని ప్రభుత్వ ఆస్పత్రిల శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ గార్డులు శుక్రవారం నుంచి తమ విధులను బహిష్కరించి సమ్మెకు దిగుతున్నారు.ఈ నెల 3వ తేదీన పాడేరులో నిర్వహించిన ఈ కార్మికుల జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో పాడేరు,అరకు,చింతపల్లి,ముంచంగిపుట్టు ఆస్పత్రుల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులు,సెక్యూరిటీ గార్డుల అధిక సంఖ్యలో హాజరై 19 నుంచి సమ్మె చేపట్టేందుకు నిర్ణయించి ఆయా ఆస్పత్రి యాజమాన్యాలకు సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది.15 రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు కానరాకపోవడంతో సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధం అవుతున్నారు.సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడందారుణమన్నారు.జీఓ ప్రకారం ప్రతి కార్మికుడికి 16వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని,కానీ కార్మికులకు రూ/- 19,700 రూపాయలు చెల్లిస్తున్నారని మరికొన్ని ఆస్పత్రుల్లో 9,500 రూపాయలు చెల్లిస్తున్నారని పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా చెల్లించటంలేదని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగుతున్నట్లు కార్మికులు పేర్కొన్నారు.

## డిగ్రీ పరీక్షలలో ఉత్తమఫలితాలు సాధించిన శ్రీప్రకాష్ విద్యార్థులు

### 10కి10 గ్రేడ్ సాధించిన మాకినీడు నందిని

పాయకరావుపేట రూరల్, మే 18 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షాఫలితాలలో శ్రీప్రకాష్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యార్థిని మాకినీడు నందిని ఎంపిసిఎస్ గ్రూపులో 10కి10 గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు డిగ్రీకళాశాల ప్రిన్సిఫాల్ డాక్టర్ కెవీరాజు తెలిపారు. ఎమ్ సిసిఎస్ లో కెరేణుక 9.6 ఎంఇసిఎస్ లో కెశిరీష 9.53 బయోటెక్ లో టిసౌజన్య 9.5 ఎంపిసిలో కెరేష్మ 9.5 సిబిజెడ్ లో బిఉషశ్రీ 9.2 బికామ్ లో పివిసాయివాణి 9 పాయింట్లు సాధించినట్లు వీరాజు తెలిపారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్ వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, వైస్ ప్రిన్సిఫాల్ పెనుగొండసుబ్బారావు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## 'జై మోదకొండమ్మ' సినిమా పాటను, పోస్టర్ ను ఆవిష్కరించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మే 18,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ చరిత్ర ఆధారంగా పోలాకి శివ దర్శకత్వంలో తెరకెక్కించిన జై మోదకొండమ్మ సినిమాకు సంబందించిన ఒక పాటను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ మోదకొండమ్మ చరిత్ర ఆధారంగా సినిమాను రూపొందించటం ఎంతో అభినందనీయమన్నారు. శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సినిమా చిత్రీకరణతో అమ్మవారి చరిత్ర మరింత ఖ్యాతి చెందనుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆశా భావం వ్యక్తం చేసారు.దర్శకుడు పోలాకి శివ మాట్లాడుతూ జైమోదకొండమ్మ సినిమా చిత్రీకరణ పూర్తయిందని ప్రస్తుతం ఎడివటింగ్ దశలో ఉందని ఈ సంవత్సరం ఆగస్టు నాటికి సినిమా విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నామని దర్శకుడు శివ పేర్కొన్నారు. జై మోదకొండమ్మ సినిమా పాట.పోస్టర్ అవిష్కరణలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శివాజీరాజా,ఎపి ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,వైసిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు తెడబారికి సురేష్ కుమార్,స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ కురబోయిన సింహాచలం,దిలీప్,ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి నవర కొండబాబు,సీనియర్ జర్నలిస్టు పి.సత్యనారాయణ,వైసిపి నాయకులు కొట్టగుల్లి నాగేంద్ర,అల్లాడ నాగేష్,సర్పంచ్ వంతాల రాంబాబు,వైసిపి యువజన నాయకులు చెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు అమలు



### జిల్లా కార్మిక శాఖ అధికారిణి టి.సుజాత

పాడేరు,మే 18,ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేసవిలో ఎండ తీవ్రత నుండి రక్షణ పొందటానికి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కార్మికు శాఖ జిల్లా అధికారిణి టి.సుజాత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రత నెలకొన్న నేపధ్యంలో తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.సేవా రంగాలు,వాణిజ్య సంస్థలు,పరిశ్రమలు.నిర్మాణ రంగం,ఇటుకల పరిశ్రమ,కర్మాగారాలలో ఆయా యాజమాన్యాలు తగిన వేసవి జాగ్రత్తలు పాటిస్తూ అమలు చేయాలని జిల్లా కార్మికశాఖ అధికారిణి సుజాత ఆదేశించారు.ప్రభుత్వ సూచనలు అమలు చేసి కార్మికుల పనివేళలు ఉదయానికి సాయంత్రానికి మార్పు చేయాలని ఆమె సూచించారు.పనిచేసే ప్రాంగణంలో త్రాగునీటి సదుపాయం,తగిన నీడ సౌకర్యాలు కల్పించాలన్నారు.వేడి గాలులు,వడ దెబ్బలు తగల కుండా నియంత్రణ పదార్థాలు అందుబాటులో ఉంచాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఆరోగ్యశాఖ సహాయంతో వైద్య సేవలు అందించాలన్నారు.వడదెబ్బ తగినప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ,అవసరమౌన ఔషాదాలు,అంబులెన్స్ లను అందుబాటులో ఉంచి కార్మికులకు అందించాలని ఆమె సూచించారు.పరిశ్రమలలో తగిన నీడ,వెలుతురు ఉండే విధంగా ఊర్పాట్లు చేయాలని జిల్లా కార్మిక శాఖ అధికారిణి టి.సుజాత ఆదేశించారు.

## టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన గిడ్డి-ఈశ్వరి

పాడేరు, మే 18,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్ చారి గిడ్డిఈశ్వరి మర్యాధపూర్వకంగా కలిసి పూలబొకెను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో నెలకొని ఉన్న పలు సమస్యలను అధినేత చంద్రబాబుదృష్టికి గిడ్డిఈశ్వరి తీసుకువెళ్లారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఎం మహాపాదయాత్రకు శ్రీకారం

### జూన్ 20న భద్రాచలం నుంచి ప్రారంభిస్తాం - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్

చింతూరు మే 18 ప్రభాతవార్త



పోలవరం నిర్వాశితులకు న్యాయం జరిగేలా జూన్ 20 నుంచి సిపిఎం మహాపాదయాత్ర ప్రారంభిస్తున్నట్టు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ పెర్కొన్నారు.గురువారం చింతూరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ముంపు మండలాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని,పునరావాసం ఊసేలేదని,కేంద్రం పోలవరం ముంపు మండలాల ప్రజలను ముంచటానికే చూస్తుందని ఆయన మండిపడ్డారు.ముఖ్యమంత్రి జగన్ పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఇచ్చిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలినాయి తప్ప ఒరిగింది ఏమిలేదని ఆయన అన్నారు.పోలవరం నిర్వాశితుల సమస్యలపై జూన్,జూలై నెలల్లో ఆందోళన తీవ్రతరం చేసి రాజధాని వరకు మహాపాదయాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు.గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తామని,రాష్ట్ర ప్రజల దృష్టి పోలవరం నిర్వాశితుల వైపు మళ్ళేలా చేస్తామని,నష్టపరిహారం ఇవ్వకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని,అవి కూడా తూతూమంత్రంగానే జరుగుతున్నాయని,జూన్ 15 నాటికే వరద నివారణ చర్యలు చేట్టి ప్రభుత్వం సిద్దంగా ఉండాలని గత ఏడాదిలా చేస్తే ఈ సారి ఆందోళన చేపడుతామని అన్నారు.ఉపాధిహామి దొడ్డిదారిన ఆపవేయటానికి కేంద్రం చూస్తుందని,గతంలోలా కాకుండా ఇప్పుడు రెండుపూటల పనిచేపిస్తూ వేతనాలు తగ్గించారని,చెల్లింపులు కూడా సరిగా లేవని,ఉపాధి హామి పనిజరిగేచోట సౌకర్యాలు కల్పించాలని వాటి ఊసేలేదని ఆయన విమర్శించారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సింది పోయి ,ఉన్న భూములను ఆదాని,అంబానికిలకు కట్టబెట్టె ప్రయత్నం జరుగుతుందని ఆయన అన్నారు.ఇటువంటి సమస్యలపై ఆందోళనలు చేపడుతామని ,తునికాకు బోనస్ ఇవ్వకుండా తునికాకు కార్మికులను మోసం చేస్తున్నారని ,ఆ సమస్యపై జిల్లా కలెక్టర్ను కలిసి వివరిస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం,వి.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్,కార్యదర్శి వర్గ సభ్యులు లోత రామారావు,కుంజా సీతారామయ్య,జిల్లా కమిటి సభ్యులు సత్యనారాయణ,మేకల నాగేశ్వరరావు,పల్లపు వెంకట్,సీసం సురేష్,ఐవి,పాయం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బైక్ డీకొన్న ప్రమాదంలో వైద్యసేవలు పొందుతున్న చిన్నారి మృతి



రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ వైకుంతపురం గ్రామసమీపంలో ఈనెల 15 తేదీన ఆర్టీసీ బస్సు బైక్ డీకొన్న ప్రమాదంలో సామర్లకోటకు చెందిన కొప్పిశెట్టి త్రినాధ రాజరమేష్ అక్కడికక్కడే మృతి చెందటం జరిగింది. ఇదే ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేబ్రోలుకు చెందిన గూడూరు ప్రవల్లిక (12) గురువారం ఉదయం ఏడు గంటలకు వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.షరీప్, హెడ్ కానిస్టేబుల్ విళ్ళా కిషోర్, హోంగార్డు లావణ్య పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో అన్నదానం

రాజవొమ్మంగి, మే 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం జరిగింది. విశాఖపట్టణంకు చెందిన సిద్ధార్థ, విజయ దంపతులు అన్నదాన ఏర్పాట్లను చేసినట్లు కమిటీవారు తెలిపారు. సాయిబాబా ఆలయం అభివృద్ధి, అన్నదానం చేయాలనుకునే భక్తులు కమిటీవారిని సంప్రదించాలని తెలియజేస్తున్నారు.

## అడవివరం శాఖ గ్రంథాలయంలో సంస్కృత శ్లోకాలు పఠనం, శిక్షణ



పెందుర్తి మే 18 ప్రభాతవార్త

అడవివరం శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం, శ్లోకాలు పఠనంపై శిక్షణ ను సింహచలం దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు గోడవర్తి .సీతారామచార్యులు వల్లించి శిక్షణ ఇచ్చారు. సంస్కృత శ్లోకాలు అధ్యయనంతో భాష, భావం సులభతరమవుతుందన్నారు. రీసోర్స్ పర్సన్ లుగా విచ్చేసిన యోగ విజ్ఞాన సమితి వ్యవస్థాపకులు బి.బి.రాజేంద్రప్రసాద్, కార్మిక నేత జి.సూర్యనారాయణరాజులు విద్యార్థులకు, మెడిటేషన్, నీతికథలు, నేర్పించారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ ఎవిఎస్ భాను పాఠకులు, బి.సూర్యమోహన్, మహేంద్ర ,జి.కిరణ్ కాంత్, ఎం.అజయ్, జి.వరలక్ష్మి తదితరలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్, బిస్కెట్లు అందజేశారు.

## సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ.1.89 లక్షలు

పెందుర్తి, మే18, ప్రభాతవార్త



సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. 1,89,90,670లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0.124.600 మిల్లి గ్రాముల, వెండి 14.565.000 గ్రాములు.. 29 రోజులకు యూఎస్ఏ 11 డాలర్లు, సింగపూర్ -12 స్వామివారికి సమర్పించారని కార్యనిర్వహణాధికారి వి.త్రినాద్ రావు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

## నాటిన మొక్కలను ఎందుకు నరుకుతున్నారు

### చెట్లను నరికేవారిపై చర్యలు తీసుకోవాలి - పర్యావరణ ప్రియులు



యలమంచిలి, మే 18 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మునిసిఫల్ అధికారులు ప్రతిసంవత్సరం కొన్నిలక్షల ఖర్చుతో మొక్కలు నాటేకార్యక్రమం చేపడుతున్నారు. ఈ మొక్కల వలన స్వచ్ఛమైన ఆక్సీజన్ ఎండాకాలంలో బాటసారులు సేదతీర్చడానికి నీడను ఇస్తున్నాయి. కానీ ప్రస్తుతం ఎలమంచిలి ప్రధానమైన రోడ్డు ప్రక్కన గతప్రభుత్వ హయాంలో రోడ్డుప్రక్కన మొక్కలు నాటారు. నేడు పెద్దవిగా ఉన్న ఈ మొక్కల వల్ల ఎండాకాలంలో ఎంతో ఉపయోగపడుతున్నాయి. అయితే కొంతమంది తమషాపులు రోడ్డుమీదకు కనపడటంలేదన్న సాకుతో ఈమొక్కల కొమ్మలను నరికేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిఫల్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మొక్కలు నాటడం ఎందుకో వాటిని నరకడం ఎందుకని పలువురు పర్యావరణ ప్రియులు ప్రశ్నిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే సుమారు 14లక్షలు వ్యయంతో ఎలమంచిలి పట్టణంలో సన్యాసమ్మ చెరువు వద్ద వైయస్సార్ విగ్రహంనుండి రైల్వేస్టేషన్ వరకూ శ్మశానవాటికవద్ద మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఇదేవిధంగా కొన్నిసంవత్సరాల క్రిందట లక్షలు ఖర్చుతో ఈ విధంగానే మొక్కలను నాటారు. కానీ నేడు వాటికొమ్మలను నరికివేస్తుంటే చెట్లు బోసిపోతున్నాయి. ఇప్పటికైనా మున్సిఫల్ అధికారులు స్పందించి అనవసరంగా చెట్లను నరికేవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## యువత విద్యతోపాటు క్రీడలవైపు దృష్టిసారించాలి

### ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు

యలమంచిలి, మే 18 ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిఫాలిటీ పరిధిలో పెద్దపల్లి 20వ వార్డు శ్రీవేమాంభికా అమ్మవారి పండుగసంధర్భంగా ఎమ్మెల్యే కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం ఎమ్మెల్యే యువిరమణమూర్తిరాజు, డిసిసిబి మాజీచైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపుగోవింద్ ఈపోటీలను ప్రారంభించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే యువిరమణమూర్తిరాజు మాట్లాడుతూ క్రీడలు వ్యాయామాలతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తుందని యువత విద్యతోపాటు క్రీడలవైపు కూడా దృష్టి పెట్టాలని అన్నారు. ఇలాంటి క్రీడాపోటీలను ఏర్పాటుచేసినందుకు వేమాంభికా అమ్మవారి కమిటీసభ్యులను అభినందించారు. ఈపోటీల్లో ప్రధమబహుమతి గెలుపొందినవారికి రూ50వేల నగదును ప్రకటించారు. ద్వితీయబహుమతిగా రూ25వేలు, తృతీయ బహుమతిగా రూ 12వేల500, ఇస్తున్నట్లు టోర్నమెంటు కమిటీవారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ వైస్ చైర్మన్ గుప్తా, రూరల్ ఎస్ఐ సన్నిబాబు, దాసరికుమార్, దాసరిగణేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## పెద్దప్పతల్లిని దర్శించిన పప్పల

యలమంచిలి, మే 18 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిఫాలిటీ 22 వ వార్డు అగ్రహార గ్రామంలో గల శ్రీశ్రీశ్రీపెద్దప్పతల్లి పండుగమహోత్సవం సంధర్భంగా గురువారం మాజీపార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పట్టణఅధ్యక్షులు గొర్లెనానాజీ,గ్రామకమిటీగొర్లెవెంకటశ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి బొద్దపుశ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు నమ్మిరమణ, ఐటిడిపి పెయ్యలరామకృష్ణ, గుర్రాలరాము, గొర్లిదుర్గాప్రసాద్, రాఘవరావు, వికోటిబాబు, సుబ్బయ్యనాయుడు, గుర్రాల లక్ష్మణ్, అజయ్, ఎంఅప్పా రావు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

కొయ్యూరు, మే18, ప్రభాతవార్త



మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో గురువారం గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మితోపాటు ఎంపిపి బడుగురమేష్ బాబు, వైస్ ఎంపిపి అంబటినూకాలమ్మ, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం తదితరులు గ్రామంలోని గడపగడపకూ వెళ్లి వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న, చేయబోతున్న సంక్షేమ,అభివృద్ధిపనులను వివరించారు. ఒక్కో కుటుంబం వైసిపిప్రభుత్వం వల్ల పొందిన లబ్ధిని వివరిస్తూ మరలా సిఎంగా జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఇంకా మండలఅధికారులతోపాటు సర్పంచ్ లఫోరం మండలఅధ్యక్షుడు ముసిలినాయుడు, రత్నంపేట పాటిశేఖర్, వైసిపినేతలు రీమెలగంగాధర్, సావిత్రి, నర్సిక్రిష్ణ, గోకిరిచిన్నారావు, గుమ్మాచిన్ని, సూరెడ్డి నర్శింహమూర్తి, నర్సి కిరణ్ తదితరనేతలు, కార్యకర్తలు, వెలుగు,ఎన్ఆర్ఇజిఎస్, గ్రామసచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎండతీవ్రతకు కుప్పకూలిన ఉపాధికూలీ

### రాజేంద్రపాలెం పిహెచ్ సిలో ప్రధమచికిత్స-నర్సీపట్నం తరలింపు



కొయ్యూరు, మే18, ప్రభాతవార్త

ఉపాధిపనిలో నిమగ్నమై ఉండగా ఎండతీవ్రతను తట్టుకోలేక ఓ ఉపాధికూలి అకస్మాత్తుగా కుప్పకూలిపోయి అపస్మారకస్థితికి చేరుకున్న అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రివాడ పంచాయితీ, సిడతమామిడి గ్రామానికిచెందిన కొంతమంది జాతీయగ్రామీణ ఉపాధిహామీపనుల్లో భాగంగా గతకొంతకాలంగా గ్రామానికి దరిలోని సాగుభూముల్లో ఉపాధిపనులు చేస్తున్నారు. ఇందులోభాగంగా గురువారం కూడా పనులుచేస్తుండగా పిడతమామిడి గ్రామానికి చెందిన ఉపాధికూలీ సుర్ల మల్లిరాజు పనిచేస్తూ ఎండతీవ్రతను తట్టుకోలేక అకస్మాత్తుగా కుప్పకూలిపోయి అపస్మారకస్తితికి చేరుకోవడంతో సహచరకూలీలు, కుటుంబీకులు హుటాహుటిన బాధితుడికి సపర్యలుచేసి రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి తరలించగా, అక్కడ వైద్యసిబ్బంది ప్రధమచికిత్స అందించారు. అయితే బాధితుడు సుర్ల మల్లిరాజుకు ఒకకాలు, ఒకచేయి స్పర్శ కోల్పోవడంతో బాధితుడ్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లిరాజు ఆరోగ్యపరిస్తితి నిలకడగా ఉన్నట్టు కుటుంబీకులు తెలిపారు. కాగా ప్రస్తుతం ఎండలతీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు పనివేళల్లో మార్పులుచేయడంతోపాటు, పనిప్రదేశాల్లో టెంట్లు, మజ్జిగలు ఏర్పాటుచేయాలని పలువురు ఉపాధికూలీలు కోరుతున్నారు.

## జనసేన పార్టీ నుంచి 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

5వ పేజీ తరువాయి

యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు, (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే కన్నబాబురాజు, తేజలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యలో అర్హుల సంఖ్యను తగ్గించి అవకతవక నిర్ణయాలు తీసుకోవద్దు

5వ పేజీ తరువాయి

బీసీలకు విదేశీ విద్య అవకాశం లభించేలా సరళతర నిబంధనలు పెట్టకుండా సబ్జెక్టుల వారీగా అనే నిబంధన ఎందుకనేది మీకైనా అర్థమవుతుందా జగన్ అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు వర్గాల పిల్లలు విదేశాలలో ఉన్నత చదవులు చదువుకుని అభివృద్ధిలోకి రావాలన్న అలోచనతో ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీ కాపు, ఈబీసీ, మైనారిటీ విద్యార్థలకు కూడా ఆర్థికసహాయానిన అందించే పథకాలను అమలకు చంద్రబాబ నాయుడు శ్రీకారం చుట్టారు. అంబేద్కర్ విదేశీ విద్యానిధి ఎన్టీఆర్ విదేశీ విదాయదరణ పేర్లతో అమలైన ఈ పథకాల కింద 15 దేశాల్లో పీజీ, పిహెచ్డి, ఎంబీబీఎస్ వంటి ఉన్నత చదువులు చదివేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులకైతే రూ. 15 లక్షలు ఈబీసీ, కాపు విద్యార్థులైతే రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ రకంగా మొత్తం 4,528 మంది విద్యార్థులకు రూ. 377.7 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చిన మూడేళ్ల పాటు ఈ పథకాలను పట్టించుకోకుండా గత ఏడాది చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన అంబేద్కర్ ఓవర్సిస్ విద్యానిధి పథకం నుంచి అంబేద్కర్ పేరును తీసివేసి మీపేరు పెట్టుకున్నారు. ఏకంగా అంబేద్కర్ వంటి ఒక మహాశయుని పేరును తొలగించి అంబేద్కర్ ని అవమానించడమేకాక, ఇప్పుడు 50 విశ్వవిద్యాలయాల్లో సీట్లు పొందిన వారికి మాత్రమే సాయానిన అందిస్తామని మాట మార్చి ఆ పథకానికి కూడా తూట్లు పొడిచారు. విదేశీ విద్యలో అర్హుల సంఖ్యను తగ్గించి డబ్బులు మిగుల్చుకునేందుకు మీ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఇష్టారాజ్యంగా నిభందనలు తీసుకొస్తూ పేదవారికి విదేశీ విద్యకు దూరం చేస్తున్నారు. ఇలాంటి అవకతవక నిర్ణయాలు తీసుకుని విద్యార్థుల జీవితాలతో ఆడుకొవద్దు జగన్ అని అన్నారు.

## మాటూరి చారిటబుల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

5వ పేజీ తరువాయి

శ్రీనివాసరావు దంపతులను ఎంఎల్ఏ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు వార్డు అధ్యక్షులు వెలుగలు పరశురాముడు, (మెడికల్‌బాబు) చేగొండి శ్రీనివాసరావు, యోహానున నిర్మల, శ్రీనివాస్ పట్నాయక్, బాలకృష్ణ పత్తిపాటి ప్రసాద్, ఆర్మీరాజు, పట్నాలరాజు, కాసిం కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో వాలంటీర్లు చేసే సేవ మానవత్వాన్ని పెంపొందిస్తుంది

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని ఖండివరం గ్రామంలో మూడవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రి, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని అవ్వా తాతలతో కలిసి వారితో సరిసమానంగా అరుగులపై కూర్చుని సరదాగా కాలక్షేపం చేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఇళ్ల కాలనీలో భాగంగా 144 మంది లబ్ధిదారులకు లేఅవుట్లు, స్వంత గృహాలు మంజూరు చేశారు. గ్రామంలో 1090 నివాసాలను దర్శించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి సంక్షేమ పథకాల గూర్చి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. తమకు కేటాయించిన 50 ఇళ్లలో ప్రజలకు అందించవలసిన సేవలు సరిగా నిర్వర్తించని వాలంటీర్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం అనంతరం చిన్నారులతో ముచ్చటించి వారికీ తినుబండారాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ రాజాబాబు, నాయకులు, కురచ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్, పాల సంఘం డైరెక్టర్ శ్రీరంరెడ్డి సూర్యనారాయణ, ఎంపీడీవో మండల గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార సంఘ నేతలతో చంద్రబాబు భేటీ

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

విశాఖలో మత్సకారులు, మత్స్యకారులు సంఘం నాయకులతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తిక్కవారిపాలెం ఎంపిటీసీ, వైసీపీ నేతలు చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అన్ని వర్గాలను దెబ్బతీసిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి అని అన్నారు. సముద్రంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులకు డెత్ సర్టిఫికేట్ సకాలంలో అందిస్తామని తెలిపారు. మత్స్యకారుడిని అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం టీడీపీ అని తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో మత స్యకారులకు రూ. 10,000 తప్ప ఏదైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ముద్దులు పెట్టి తల నిమిరిన జగన్ ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపై మత్తు పడగ..!

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

భవిష్యత్తుకు పునాది వేసుకోవాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతూ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు. మత్తుకు బానిసవుతూ చెడుమార్గం వైపు వెళ్తున్నారు. ఆ తరహా యువత ఆసరాన్ని ఆసరా చేసుకొని కొందరు మత్తులు, ఇంజక్షన్ల రూపంలో డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ నగరంలో డ్రగ్స్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. గురువారం విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ డీసీపీలు ఆనంద్‌రెడ్డి, విద్యాసాగర్ నాయుడు, నాగన్నలతో కలిసి వివరాలను వెల్లడించారు.

### రైల్వే క్వార్టర్స్‌లో ముగ్గురు అరెస్ట్

వెస్ట్‌బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో మత్తు ఇంజక్షన్లు తక్కువ ధరకు కొనుగోలు చేసే విశాఖ నగరంలోని యువతకు అమ్ముతున్నారని సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అల్లిపురం పోలీసులు నిఘా వేశారు. ఈమేరకు అల్లిపురం రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న కల్లా హరి వద్దు రాఘవరావు అలియాస్ భీమిలి హరి, పట్టిత రవి, కాటా చిరంజీవి అనే డ్రగ్ పెడ్లర్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2100 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, 21 కేజీల గంజాయి, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రమేయమున్న పితాని అప్పలరాజు అలియాస్ చిన్న, పితాని రవి, శ్యామ్, వాసుపల్లి జగదీష్‌లను అరెస్ట్ చేయాల్సి ఉంది. బీమ్లా కండెవాలు అనే వ్యక్తి నుంచి ఒక ఇంజక్షన్ బాక్స్‌ను రూ. 2500లకు కొని ఒక్కో ఇంజక్షన్‌ను రూ. 250 నుంచి రూ. 300 వరకు విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

### అల్లిపురంలో ముగ్గురు అరెస్ట్

టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లిపురం ప్రాంతంలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం నిఘా వేసి సాయి నరసింహ లాడ్జి దగ్గర, అల్లిపురం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈమేరకు డ్రగ్స్ విక్రయిస్తున్న బోద శ్రీను అలియాస్ లాలా, బోధ లక్ష్మి, గొల్ల వెంకటసాయిలను అదుపులోకి తీసుకొని వారి నుంచి 2050 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, 21 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 7 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఖరగ్‌పూర్‌కు చెందిన దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది.

### సీతమ్మధార, పిఠంపాలెంలో ఇద్దరు అరెస్ట్

ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే ఇంజక్షన్లను అనధికారికంగా కొందరు డ్రగ్స్ పెడ్లర్స్ విక్రయాలు జరుపుతున్నట్టు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సీతమ్మధార పెందుర్తి ఎస్ఈబీ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిఘా పెట్టారు. ఈమేరకు కనకపు వీధి, సీతమ్మధారలో మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఖరగ్‌పూర్‌కు చెందిన గుండు ఉమా మహేష్‌ను అదుపులోకి తీసుకొని 3000 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రమేయమున్న ఖరగ్‌పూర్‌కు చెందిన బిమల్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది. పిఠంపాలెం, మధురవాడ ప్రాంతంలో మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న బెవర వెంకటేష్‌ను అరెస్ట్ చేసి అతని నుంచి 100 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఖరగ్‌పూర్ నుంచి తక్కువ ధరకు ఇంజక్షన్లను కొనుగోలు చేసుకొని ఒక్కో ఇంజక్షన్ రూ. 300లకు విక్రయిస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. అలాగే డ్రగ్స్‌కు అలవాటు పడిన 15 మందికి మార్పు కార్యక్రమం ద్వారా కౌన్సెలింగ్ చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

### శస్త్రచికిత్సలు చేసే సమయంలో ఉపయోగించే డ్రగ్

మత్తు పదార్థాలకు మనిషి ఒక్కసారి అలవాటు పడితే ఆ అలవాటు నుంచి దూరం కావడం అసాధ్యం. ఆ మత్తుకు బానిస కావాల్సిందే. కేవలం మత్తును ఆస్వాధించడం కోసం ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే కొన్ని రకాల ఇంజక్షన్లను అధికారికంగా ఉపయోగిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. ఆ విధమైన డ్రగ్స్‌కి అలవాటు పడిన యువత అవకాశాలను ఆసరాగా తీసుకుని డ్రగ్ పెడలర్స్ అనధికారికంగా ఖరగ్‌పూర్ నుంచి మత్తు ఇంజక్షన్లను రవాణా జరిపి విశాఖలో యువతకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఆ విధమైన మత్తు ఇంజక్షన్లను వాడటం వలన అనారోగ్యం, డోసు ఎక్కువైతే ప్రాణాలు పోయే అవకాశం ఉన్నాడని అలాగే లేని పోని అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున మత్తు ఇంజక్షన్లకు అలవాటు పడొద్దని సూచించారు.

## గిరిజన సంఘం 8వ మహాసభ విజయవంతం

పాడేరు,మే 18,ప్రభాతవార్త



గిరిజన సంఘం అల్లూరి జిల్లా 8వ మహాసభలు పాడేరు కేంద్రంలో విజయవంతంగా జరిగాయి. మహాసభలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన హక్కులు,చట్టాలు అమలుకై గిరిజన పోరాటాలు ఉధృతం చేస్తామని 1/70 చట్టం, అటవీహక్కుల చట్టం, పీసా చట్టం అమలు చేయాలని, హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలని, గిరిజన సాంస్కృతి కాపాడాలని కిల్లో సురేంద్ర పిలుపు నిచ్చారు. ఈ సభలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ జూన్8,9 తేదీల్లో గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అరకువేలీలో జరగనున్నాయని ఈ మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులపై చేస్తున్న దాడిని వ్యతిరేకంగా ఉద్యమాన్ని గిరిజన సంఘం నిర్మిస్తుందన్నారు. బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని,ఆదివాసి పోస్టులను భర్తీ చేయాలని, జీఓ నంబర్ 3 చట్టబద్దత కల్పించాలని,మాతృభాషా విద్యావాలంటీర్లను రెగ్యూలర్ చేయాలని,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. ఈ మహాసభలో గిరిజన సంఘం నాయకులుపాలికి లక్కు, సర్మయ్య, ఎం.ఎం.శ్రీను, టి.సూర్యనారాయణ, కుమారి, కొండలరావు, కృష్ణారావు, నర్సయ్యనాయుడు, ఎల్.సుందరరావు, నారాయణ, బిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్లూరి జిల్లా గిరిజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అల్లూరి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు ధర్మాన పడాల్, కార్యదర్శిగా పి.బాలదేవ్, కోశాధికారిగా కె.నర్సయ్యలను ఎన్నుకున్నారు.

## పేదవారి కోసమే టిడ్కో పక్కా ఇల్లు

విశాఖపట్నం, మే 18,ప్రభాతవార్త

వేపగుంటలో టిడ్కో లబ్ధిదారులతో నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో టిడ్కో గృహాలు చాలా బాగా నిర్మించాము.. నేను ముఖ్యమంత్రి అయ్యాక పేదవాడికి సొంత ఇల్లు ఒక కళగా భావించి రెండు విధాలుగా గవర్నమెంట్‌తో డబ్బు తీయించి టిడ్కో ఇల్లు ప్రారంభించాము. ఏదో ఒక మురికివాడగా ఇల్లు నిర్మించేవాళ్లము. ఇందులో 365, 430 స్క్వేర్‌యార్డ్స్ 7,55,000 ఇల్లు 30వేల కోట్లప్రాజెక్టు ఇది. ఇందులో 3లక్షల ఇల్లు పూర్తిచేసాము. ఉచితంగా ఇల్లుకట్టిస్తామని మేము చెప్పాము. లోపల 40 నుంచి 60 అడుగుల రోడ్డు వేయించాము. పార్కులు, డ్రైనేజ్, అంగన్‌వాడీ, కాంపౌండ్‌లు మీ ఆస్తుల విలువ పెంచాలని కృషిచేశాము. ఎక్కడికక్కడ పైపులు, వాటర్‌తో సహా అన్ని వసతులు పూర్తిచేశాము. ఇది మీ ఇల్లు మీకు నచ్చిన కలర్ వేసుకోండి. సుందరంగా ఉండే ఇల్లు రాష్ట్రం, కేంద్రం కొంత మొత్తాలను ఇచ్చాము. ఈరోజు మిమ్మల్ని అప్పుల ఊబిలోకి ఈ ప్రభుత్వం నెట్టివేసింది. ఇది చాలా బాధాకరమైన విషయం అని నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పేద వాళ్ళను నిర్వీర్యం చేయడం, మీ మీద హక్కు సిఎం జగన్మోహనరెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. అలాట్‌మెంట్ ఇచ్చారు, 30 వేలు కట్టమన్నారు, స్థలం ఇస్తామనిచెప్పి బినామీగా పెట్టారన్నారు. టిడ్కో ఇల్లు వచ్చిన వారు ఇల్లు ఎలా నిర్మిస్తున్నారో చూసుకోమని చెప్పాను నిర్లక్ష్యం చేశారు. అద్దెలు కట్టుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఆరోగ్యం బాగో లేక ఇబ్బందులు పడుతున్నాము పేదరాలికి 25 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ నుంచి మంజూరు చేశారు. కాంక్రీట్, స్టీల్‌తో పేదవాడికి ఇల్లు మీ ఆలోచనా విధానంతో లేఅవుట్లు అత్యున్నతప్రమణాలతో తయారు చేయించాము. గేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా ఇల్లు నిర్మించాము, సిరామిక్ టైల్స్‌తో బాత్‌రూమ్‌లు, టాయిలెట్‌లు నిర్మించాము. గ్రానైట్‌తో గచ్చులు, లేటెస్ట్ కలప, రోడ్లు, డ్రైనేజ్‌లు వేయించాము, పిల్లల ఆటపాటలకు పార్కులు పేదవాడికి మనసు ప్రశాంతంగా అన్ని వసతులతో జీవిస్తున్నామన్న ఆలోచనతో ఉండాలనిచేసాము, అక్కడ 7 లక్షల 26 వేల మందికి ఇల్లు కట్టించాము. మీ అందరి ఆమోదంతో చేయాలన్న ఉద్దేశ్యంతో చేసాము. ఇప్పుడు ఆయన వచ్చాడు. కట్టించింది నేను, కట్టినా అది నాకు పేరు వస్తాది కనుక టిడ్కో ఇల్లు జరగకుండా జగన్ ఆపేసాడు. టిడ్కోఇల్లు కడితే అతను కట్టినా అతనికి పేరు నాకు వస్తాది. నేను జ్ఞాపకం రాకూడదు కనుక ఈ ఇల్లు నిలిపేసి పేదలకు నానా యాతన పెట్టాడు. వారి మనుషులకు ఇల్లు కేటాయించాడు. అదికాకుండా సెంట్ భూమి ఇస్తామని మళ్ళ డబ్బు కట్టమన్నాడు, ఇప్పుడు వన్‌టైమ్ సెటిల్‌మంట్ అని మళ్లా డబ్బులు కట్టించుకునాన్నాడు. పేదవాడు ఉండడానికి వసతులు లేనిప్రదేశంలో, అనుకూలంగా లేని ప్రాంతాల్లోను, ముంపునకు గురైన అమరావతిలో ఉపాధి కూడా ఉండాలి, ప్రాంతాల్లో మీకు ఇల్లు కట్టించింది. కోర్టు జడ్జిమెంట్ ప్రకారం, ఇది అమ్మడానికి వీలులేదు, టిడ్కో ఇల్లు నేను ఇచ్చిన ఆస్తి ఇది వదులుకోవద్దు, జగన్ ప్రభుత్వం నాలుగేళ్ళలో కనీసం పది ఇల్లు కట్టలేదు జగన్ ప్రభుత్వం. 110 మంది మత్స్యకార కులానికి ఇల్లు ఇచ్చారని, బలవంతంగా ఇల్లు కట్టమన్నారు. ఐదు లక్షలకు వడ్డీ కట్టాల్సిన బాధ్యత ఉంది. అది నేనే అధికారంలో ఉంటే ఆ ఐదు లక్షలు ప్రభుత్వమే కట్టి ఇచ్చేవాడినన్నారు. ఇల్లు ఇస్తామని చెప్తున్నారు. ఇది కూడా ఆడబిడ్డ పేరిట ఇచ్చాను. నేను అండగా ఉంటా. ఇంకొక సంవత్సరమే. ఈ లోపల సైకో కాలం చెల్లుతుంది. ఇది దోపిడీ ప్రభుత్వం, పేద వారిని అవహేళన చేసే పరిస్థితి వచ్చింది. పేద వాడు తిరుగుబాటు చేస్తే ఈ ముఖ్యమంరతి పారిపోయే పరిస్థితి ఇవస్తుంది. మీ అందరికి అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, పల్లా శ్రీనివాస్, బుద్దా నాగజగదీష్, పలువురు నాయకులు, కార్యకర్తలు, టిడ్కో ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నెట్‌వర్క్ ఆసుపత్రుల బంద్ వాయిదా

**తక్షణ అవసరాలకై రూ. 368 కోట్లు విడుదల చేయనున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఇఒ హరీంద్ర ప్రసాద్**

**ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోషియేషన్ (ఎఎస్‌హెచ్ఎ) అధ్యక్షులు ఒన్నం మురళీకృష్ణ**

జ్ఞానాపురం, మే 18, ప్రభాతవార్త

ఆరోగ్యశ్రీ సేవల బంద్ తాత్కాలికంగా వాయిదా పడింది. ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నుంచి రోగులు సేవలు ఉచితంగా పొందుతున్నా ప్రభుత్వం మాత్రం ఆయా ఆసుపత్రుల సేవలకు ఇవ్వాల్సిన నిధులను మంజూరు చేయడం లేదని డాక్టర్ ఒన్నం మురళీకృష్ణ తెలిపారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోషియేషన్ (ఎఎస్‌హెచ్ఎ) ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికను అసోషియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఒన్నం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ శ్రీ హరీంద్ర ప్రసాద్‌తో అందజేశారు. దీంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆగమేఘాలమీద వైద్యులను చర్చలకు ఆహ్వానించింది. ఈ చర్చలు రాత్రి వరకు కొనసాగాయి. చివరకు సిఇఒ హరీంద్ర ప్రసాద్ రాతికి సుమారు రూ. 368 కోట్లు వరకు విడుదల చేయనున్నట్టు పేర్కొనడంతో పాటు మరో వారం రోజుల్లో సుమారు రూ. 480 కోట్లు విడుదల చేయనున్నట్టు పేర్కొన్నారని డాక్టర్ ఒన్నం మురళీకృష్ణ తెలిపారు. అయితే ఈ నిధులతో నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సినవి పూర్తి కావని ఆయన అన్నారు. కనీసం 50 శాతం నిదులు సమకూరే అవకాశాలున్నాయన్నారు. ఈ నిధులు మంజూరు చేయకపోతే తాము తిరిగి ఈ నెల 19వ తేదీన సమావేశమై తదుపరి చర్యలకు వెళ్ళనున్నట్టు అసోషియేషన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. రోగులకు ఉచితంగా అందిస్తున్న వైద్యం ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రులు తీవ్ర నష్టాల్లోకి వెళుతున్నట్టు ఆసుపత్రి యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి. ఒక్కో ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా కోట్లలో బకాయిలు పడటంతో ఆసుపత్రులు నిధుల లేమితో అల్లాడుతున్నట్టు ఆసుపత్రుల యాజమాన్యం పేర్కొంటుంది. కనీసం బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకుందామన్నా బ్యాంకులు ముందుకు రావడం లేదని, ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడంతో బ్యాంకు ఇఎంఐలు సకాలంలో చెల్లించలేకపోతున్నట్టు ఆసుపత్రి యాజమాన్యాలు అంటున్నాయి. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల యజమాన్యాలు వస్తే బ్యాంకులు మొఖం చాటేస్తున్నట్టు ఎఎస్‌హెచ్ఎ సభ్యులు చెబుతున్నారు. గత మూడు నెలలుగా కనీస నిదులు కూడా మంజూరు చేయకపోతే ఆసుపత్రులు ఎలా నడుస్తాయని అసోషియేషన్ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మూడు నెలల క్రితం రూ. 10 కోట్లు విడుదల చేసినట్టు వారు తెలిపారు. ఇంత తక్కువ నిదులు ఆసుపత్రులకు ఎలా సరిపోతాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్న తమకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిధులు విడుదల చేయకుండా తాత్కారం చేయడంపై వైద్యులు, ఆసుపత్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నెట్‌వర్క్ ఆసుపత్రులకు పూర్తిస్థాయిలో నిదులు విడుదల చేయడం ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించే వెసులుబాటు కలుగుతుందని అసోషియేషన్ సభ్యులు చెబుతున్నారు.

## 20వ తేదీన ఐదు, ఇంటర్, డిగ్రీ ప్రవేశ పరీక్ష

**అల్లూరి జిల్లాలో ఐదు కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు: పరీక్షలు రాయనున్న 1626 మంది విద్యార్థులు : అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



పాడేరు,మే 18,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో గల గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి,రాష్ట్రంలో గల గురుకుల కళాశాలలో ఇంటర్ మెదటి సంవత్సరం,డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈనెల 20వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలు నిర్వాహణకు విజయనగరం జిల్లా తాటిపూడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌ను పరీక్ష సమన్వయ కర్తగా నియమించినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి సలీంభాషాల పర్యవేక్షణలో ప్రవేశ పరీక్షలు జరుగుతుందన్నారు. ఐదవ తరగతి ప్రవేశానికి 494 మంది. ఇంటర్,డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి 1132 మంది ధరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష పాడేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల రెండు కేంద్రాలలో ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకూప జరుగుతుందని అలాగే ఇంటర్,డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షపై రెండు కళాశాలలతో పాటు పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,తలారిసింగి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు లలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్షలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ప్రవేశ పరీక్షలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబందిత వెబ్ సైట్ నుండి హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కావునా ప్రవేశ పరీక్షకు ఒక గంట ముందుగా అభ్యర్థులు వారివారి పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలనికలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

గొలుగొండ మే 18, ప్రభాతవార్త

విధ్యార్థులు పుస్తక పఠనం అలవర్చుచకోవాలని గొలుగొండ గ్రందాలయం పూర్వ విశ్రాంతి అధికారి త్రీమూర్తులు అన్నారు. వేసవి విజ్ఞాన శిభిరాన్ని సందర్శిన అయన విధ్యార్థులకు గ్రందాలయాల్లో అందు బాటుల్లో ఉండే సమాచార చరిత్రను వివరించారు. బుక్ రీడంగ్ వల్లన కలిగే ప్రయెజనాలను వివరిస్తు విజ్ఞాన శిభిరంలో విద్యార్థులు నేర్చుకుంటున్న విద్యపై విద్యార్థులతో మాట్లాడించారు. దేశభక్తిపై అవగాహన పెంచు కోవాలని ప్రశ్నించే తత్వం అలవచ్చుకోవాలన్నారు. ప్రాధమిక ధశలోనే ప్రతీ విధ్యార్థి తమ లక్ష్యం,గమ్యంపై అవగాహన చేసుకోనేలా అధ్యాపకుల సూచనలు పాటించేలా కృషిచేయాలన్నారు. మూడనమ్మకాలపై విద్యార్థులరు అవగాహన కల్పించి,వాటి అచరనలో ఏవిదంగా మందకు సాగాలి అనే అంశాలను వివరించారు. విధ్యతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోని అన్ని రంగాల్లో చురుకుగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ అధికారి రాజుబాబు, విద్యార్థులు పాల్గోన్నారు.

## 9వ రోజు కొనసాగుతున్న రైతుల నిరసన దీక్ష



మాకవరపాలెం మే 18, ప్రభాతవార్త

జి వెంకటాపురం గ్రామం సమీంలో నల్లరాయి క్వారీ అనుమలు రద్దుచేయాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసన ధీక్ష 9వరోజుకు చేరింది. కోడూరు రెవెన్యూలో సర్వేనెంబర్ 332లో అక్రంగా అనుమలు ఇచ్చారన రైతులు తెలిపారు. క్వారీ చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు మూకుమ్మడిగా చేరి నిరసనకు మద్దత్తు తెలుపుతూ ధీక్షలో పాల్గోంటున్నారు. అధికారులు మాత్రం శిభిరంవైపు కన్నెత్తైన చూడకపోవడం గమన్హాంగా చెప్పవచ్చు. గత తోమ్మిది రోజులుగా కోనసాగుతున్న ధీక్షలో రైతులు క్వారీ అనుమతులు రద్దుచేయాలన ప్రధాన అంశంగా నినాదాలు హోరంటుతున్నాయి. క్వారీ నిర్వహణ కోనసాగితే చుట్ట ప్రక్కల భూములు కల్గిన రైతులు తీవ్ర నష్టం చవిచూడాల్సి వస్తుదని రైతులు చెబుతున్నారు. పండ్ల తోటలు పూర్తి నాసనం అవుతాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్వారీ అనుమతులు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఏటువంటి స్పందన లేదని రైతులు వాపోతున్నారు.

## మరిడిమాంబ పండగలో ఏడ్లబళ్లు పోటీలు

గొలగొండ మే 18, ప్రభాతవార్త

మండలంలో కొంగసింగి గ్రామంలో మరిడిమాంబ పండగ సందర్భంగా ఏడ్లబళ్లు పోటీలు ఉత్సాంగా సాగాయి. అమ్మవారి పండగ జాతర మహోత్సవం సందర్భంగా భారీ ఏర్పాట్లు మధ్య పండగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏడ్లబండి పోటీలు ఏర్పాటు చేసి వివిద మండలాలనుండి పోటీదారులను అవ్వానించారు. ఈ పోటీల్లో పాల్గోన్న బండ్లులలో లెక్కలవానిపాలెంకు చెందిన పైడితల్లిఅమ్మతల్లికి చెందిని బండి మెదటి బహుమతి సాగాంచారు. పరవాడ నాయుడు అర్జునగిరి రెండివ బహుమతి, నంబరు రామకృష్ణ మూడో బహుమతి,కోయిల మెహన్ కెజె పురం నాల్గో స్థానం,జనపరెడ్డి మోక్షిత్ నర్సయపేట ఐదోస్థానంతో నిలిచారని కమిటీ సభ్యులు తెలిపారు.

## చంద్రబాబుకు విధివిధానాలు లేవు కాబట్టే

**గత ప్రభుత్వంలో వారేమీ చేశారో చెప్పలేకపోతున్నారు : ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు**



విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు విధివిధానాలు లేవని కాబట్టే గత ప్రభుత్వంలో వారు ఏం చేశారో చెప్పలేకపోతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రంసర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో చంద్రబాబు పై డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు వ్యాఖ్యలు చేశారు. న్యాయ పరమైన చిక్కులు తొలగిన వెంటనే విశాఖ నుంచి పరిపాలన జరుగుతుందన్నారు. కుప్పంలో సైతం చంద్రబాబు ఓడి పోవడానికి అనువైన పరిస్థితులు వున్నాయనీ చెప్పారు. కుప్పంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేసిన ఆలోచన జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు. టిడిపి నేతల పిల్లలు కూడా సచివాలయంలో ఉద్యోగాలు చేస్తున్నారనీ చెపుతూ పేదలు, అర్హులకే ఉద్యోగాలు ఇవ్వాలన్నదే జగన్ మోహన్ రెడ్డి ఆలోచన అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో నిర్ణయించేది టిడిపి కాదు ఎన్నికల కమిషన్ అని తెలుసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జన సేన చిత్తుగా ఓడి పోవడం ఖాయమని ఇది జనం మాటగా మంత్రి గుర్తు చేశారు. పంచ గ్రామాల సమస్య విషయంలో టిడిపి ఏం చేసిందనీ ప్రశ్నించారు. అధికారంలో వున్నప్పుడు గాడిదలు కాసారా ? అప్పుడు పంచ గ్రామాల సమస్య పరిష్కరించ వచ్చు కదా అని ప్రశ్నించారు. పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి వైయస్సార్ సీపీ అధ్యయన కమిటీ వేసిందనీ, అమరావతి పేరిట చంద్రబాబు ఇన్సైడ్ ట్రేడింగ్ చేశారనీ ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బ తినేలా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నారనీ ఇది మంచిది కాదు అన్నారు. అమరావతి రాజధానిగా జనం కోరుకుంటున్నారని చంద్రబాబు ఉత్తరాంధ్ర జనం అసహ్యించుకునే రీతిన మాట్లాడుతున్నారన్నారు.

## మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**- టిడిపి అధినేతకు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి**

భీమునిపట్నం, మే 18, ప్రభాతవార్త



మత్స్యకారుల జీవితాలు దినదినగండంగా ఉన్నాయని, విద్య, రాజకీయం, సామాజిక రంగాల్లో అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని వారి సమస్యల పరిష్కారానికి మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చడమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం పెందుర్తి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మత్స్యకారుల సదస్సులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంప్రదాయ మత్స్యకారుల వేట సామాగ్రి అయిన వల, బుంగ, టోపీని మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు సమక్షంలో బహుకరించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మత్స్యకారుల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. మత్స్యకారుల జీవితాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని అన్నారు. వారి పిల్లల విద్యకు కూడా ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. తినడానికి తిండికే ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులు పిల్లల చదువులకు డబ్బులు ఖర్చుపెట్టలేక ఆర్థిక భారంతో కుదేలవుతున్నారని అన్నారు. ఆర్థిక పెనుభారంతో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళవలసిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని కేంద్రం నియమించిన కమిటీలు ఎన్ని సూచించినా ప్రయోజనం లేదని అన్నారు. మరబోట్లకు 6 రూపాయలు నుండి 9 రూపాయలకు డీజిల్ సబ్సిడీ పెంచారని కానీ సబ్సిడీ కంటే పన్ను మినహాయింపు ఇచ్చినట్లయితే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారని ప్రభుత్వం చెబుతుందని, కానీ చట్టసభల్లో వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించడంలో అన్ని పార్టీలు విఫలం అవుతున్నాయని అన్నారు. దీనిని పరిగననలోకి తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు. దయచేసి తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత తమరు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అప్పుడే వారికి మంచి జరుగుతుందని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. మత్స్యకారుల నాయకులు కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, చోడిపల్లి సాయి, వూళ్ల దుర్గారావు, పైడిపల్లి నర్సింగరావు, మట్టా దాసు, అల్లిపిల్లి సతీష్, పిల్లా తాతారావు, కారి చిన్న, వాసుపల్లి వంశీ, కాసరపు దానయ్య, వాడమొదలు తవుడయ్య, సురివిన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం




ఆనందపురం, మే 18, ప్రభాతవార్త

ఆనందపురం శాఖా గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం స్టోరీ లిషనింగ్ (కథలు వినడం), స్టోరీ రైటింగ్(కథలు రాయడం), స్టోరీ టెల్లింగ్ (కథలు చెప్పడం) కార్యక్రమంలతో పాటు విద్యార్థులు - పొదుపు అను అంశం పై ఆనందపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎంఎస్‌ఎచ్ కృష్ణ బాలబాలికలకు అవగాహన కలిపించారు వారు ప్రసంగిస్తూ బాలలు పొదుపు చేయడం నేర్చికోవాలని కోరారు. తద్వారా వారి పై చదువు లకు పొదుపు చేసిన మొత్తం అవసరానికి పనికి వస్తుంది అని, చిన్న మొత్తాల పొదుపు దేశానికి మదుపు అని కనుక బాలబాలికలందరు పొదుపు అలవాటు చేసుకోవాలని కోరారు బాలికలకు సుకన్యా సంవృద్ధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు అలానే ఉత్తరములు రాయడం ద్వారా దూర ప్రాంతాల లో ఉన్న మన ఆప్తుల యోగ క్షేమాలు తెలుసుకోవచ్చని అన్నారు ఈ సందర్భంగాబాలబాలికలకు పోస్టుకార్డులు ఉచితంగా పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో 25మంది బాలబాలికలు, గ్రంధాలయ సిబ్బంది, గ్రంధాలయాధికారి బివిఎస్ అప్పారావు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టాలకి మలుపు, మన పార్టీ గెలుపు

**నర్సీపట్నం నియోజవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి సూర్యచంద్ర**



నర్సీపట్నం (నాతవరం) మే18, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో జనసేనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర విజ్ఞప్తి చేశారు. గురువారం నాతవరం మండల, ములగపూడి గ్రామంలో స్థానిక జనసేన నాయకులు సింగంపల్లి కామరాజు ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టే వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి. కార్యక్రమాలను చేపట్టడం లేదన్నారు. బస్ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామంలో గత మూడు రోజుల నుంచి ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. స్థానిక అధికార నాయకులు చెరువుని ఆక్రమించుకున్నారని దీని వెంటనే ఖాళీ చేయాలని అన్నారు. నిర్మాణం చేపట్టిన ఇళ్లకు బిల్లులు మంజూరు కాలేదని ఉన్న డబ్బు మొత్తం ఇళ్ల నిర్మాణానికి ఖర్చు పెట్టామని ఇప్పుడు చూస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు గానీ అధికారులు కానీ పట్టించుకోలేదని ఇల్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో పూరి గుడిలోనే నివాసం ఉంటున్నామని జనసేన నాయకులు సూర్యచంద్ర వద్ద వాపోయారు. ఈ సమస్యలపై ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందని సూర్యచంద్ర అన్నారు. నర్సీపట్నం ఆర్టీవో కి విజ్ఞప్తి చేస్తామని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల యువ నాయకులు బైన మురళి, నర్సీపట్నం రూరల్ నాయకులు అంకంరెడ్డి ఏమేశ్, రాము, శివ, గొర్లి మహేష్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

వి.ఆర్.పురం, మే 18, ప్రభాతవార్త



అనారోగ్యం బారినపడి, అకాల మరణం చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి, స్నేహితులు బాటసగా నిలిచి చేయుతనందించారు. చింతరేవుపల్లి గ్రామానికి చెందిన వడ్డాణపు శ్రీను చిరు వ్యాపారం చేసుకుంటు కుటుంబాన్ని సాకేవాడు. ఈ నేపద్యంలో కాలేయం దెబ్బతిని అనారోగ్యానికి గురై చికిత్స పొందుతు మృత్యువాత పడ్డాడు. తమ చిన్ననాటి స్నేహితుని అకాలమరణంతో, చెలించిపోయిన మృతుడు శ్రీని స్నేహితులు బాదిత కుటుంభానికి గురువారం రూ.20 వేల ఆర్థిక సహాయం చేసి, కుటంబ సభ్యులకు బాసటగా నిలిచారు. మృతుని పిల్లలు ముగ్గురు చదువులకు సైతం తాము తోడ్పాటును అందిస్తామని, శ్రీను భార్య గౌతమికి వారు భరోసా ఇచ్చారు.

ఆర్థిక నష్టాలతో ఆదివాసి రైతాంగం-పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

## జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి మే 18 ప్రభాతవార్త



గిరిజన రైతాంగం పండిస్తున్న వాణిజ్య పంటలైన పసుపు అల్లం, రాజ్మా, వలిసెలు తదితర పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడంతో ఆదివాసి రైతాంగం తీవ్రంగా నష్టపోతు న్నారని జీకేవిధి టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజనులకు విత్తనాలు ఎరువులను అర కొరగా అందిస్తూ సకాలంలో ఇవ్వకపోవడంతో వాతావరణ మార్పుల కారణంగా పంటలు ఆసజనకంగా లేకపోవడంతో గిరిజన రైతులు తీవ్రంగా నష్టాల్లో కూరుకు పోతున్నారని ప్రభుత్వాలు సకాలంలో స్పందించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విత్తనాలు పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. వాతావరణ మార్పుల కారణంగా ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకునే చర్యలు చేపట్టి గిరిజన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కిల్లో మేరీ, కొర్ర నాగేష్, వంతల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

19-05Pg5:Layout 1 5/19/23 12:11 AM Page 1



# రోడ్డుపై నిలిచిపోయిన ట్రక్కులు వాటిల్లో రూ.1,070 కోట్ల కరెన్సీ

**చెన్నై, మే 18:** తమిళనాడులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ఆర్‌బిఐ నుంచి బ్యాంకులకు వెళుతున్న కరెన్సీ



ట్రక్కులు ఉన్నట్టుండి నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఆర్‌బిఐ చెన్నై శాఖ రెండు ట్రక్కుల్లో రూ.1,070 కోట్లను విల్లుపురానికి పంపించింది. రెండు ట్రక్కులు ఈ కరెన్సీ కట్టలతో విల్లుపురానికి బయల్దేరాయి. అక్కడి నుంచి జిల్లాలోని బ్యాంకులకు కరెన్సీ పంపిణీ జరగాల్సి ఉంది. ఓ ట్రక్కులో సాంకేతిక సమస్య ఏర్పడడంతో తాంబరం వద్ద రెండు ట్రక్కులు ఆగిపోయాయి. జాతీయ రహదారిపై వెళుతున్న వీటికి 17 మంది పోలీసులు కాపలాగా ఉన్నారు. రూ.535కోట్ల కరెన్సీని తరలిస్తున్న ఓ ట్రక్కు నిలిచిపోయినట్లు క్రోమ్ పేట్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మరింత భద్రతను కల్పించారు. తాంబరంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిద్ధ ప్రాంగణానికి ట్రక్కులను తరలించారు. తాంబరం అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీనివాసన్ అక్కడకు చేరుకుని భద్రతను పర్యవేక్షించారు. సమస్యలేని ట్రక్‌ను భద్రత మధ్య అక్కడి నుంచి పంపించారు. ఓ ట్రక్‌లో సమస్యను మెకానిక్‌లు సరిచేయలేకపోవడంతో దాన్ని తిరిగి చెన్నైలోని ఆర్‌బిఐకి పంపించే ఏర్పాట్లు చేశారు.

# మెక్సికోలో వాణిజ్య బస్సు నుంచి 50 మంది వలసదారుల అపహరణ

**మెక్సికో, మే 18:** ఓ వాణిజ్య బస్సునుంచి 50 మంది వలసదారులు అపహరణకు గురయ్యారని, వారి ఆచూకీ కోసం మెక్సిన్ భద్రతా బలగాలు గాలిస్తున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. సాన్‌లూయిస్ పోటోసిలో వలసదారులు కిడ్నాప్‌నకు గురయ్యారని అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. అయితే వలసదారుల కిడ్నాప్‌లో భాగంగా సదరు బస్సుకు చెందిన ఇద్దరు డ్రైవర్లు కూడా కనిపించడం లేదని, బస్సును మాత్రం మంగళవారం న్యూయివో లియాన్ ఉత్తర సరిహద్దులో కనుగొన్నా రని, వలసదారుల కిడ్నాప్ ఎప్పుడు జరిగిందో తెలియరాలేదని అటార్నీ జనరల్ కార్యాలయం పేర్కొన్నది. కిడ్నాప్‌నకు గురైన వలసదారులను కనుగొనేందుకు నేషనల్ గార్డ్ బలగాలను నియోగించినట్లు మెక్సికో ప్రెసిడెంట్ అండ్రెస్ మాన్యూయెల్ లోపెజ్ ఒబ్రాదార్ మీడియాకు తెపారు. ఇదిలా ఉండగా 9 మంది వలసదారులను హొండు రాస్, వెనుజ్యుయెలా నుంచి రక్షించినట్లు మంగళవారం న్యూయెవో లియాన్‌కు చెందిన సెక్యూరిటీ ఏజెన్సీ ట్వీట్ చేసింది.



# కేసులవల్లనే డికెకు చేజారిన సిఎం పదవి!

**బెంగళూరు,మే 18:** కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై ఇద్దరునేతలమధ్య సుదీర్ఘంగా కొనసాగిన పోటీ చివరకు సోనియా జోక్యంతో సద్దుమణిగిన సంగతి తెలిసిందే. సోనియా బుజ్జగింపుతో తగ్గడంతోపాటు మరీ అంత మొండిపట్టుతో ఉండటం వల్ల పార్టీకి 2024 పార్లమెంటు ఎన్నికల్లోసైతం నష్టం కలిగే అవకాశం ఉందని, వ్యక్తిగత ప్రయోజనాలకంటే పార్టీప్రయోజనాలే తనకు ముఖ్యమని చెప్పి డికెశివకుమార్ హైకమాండ్ ఆదేశాలను శిరసావహించారు. ఇందుకు ముఖ్యంగా మూడు కారణాలు కూడా లేకపోలేదు. పార్టీ విజయంకోసం ఆయన అవిరళ కృషిచేయడంతోపాటు విస్తారంగా వనరులు కూడా సమకూర్చారు. అందులో అధిష్టానం కూడా వ్యతిరేకించడం లేదు. అయితే శివకుమార్ ప్రస్తుతం ఆదాయపుపన్నుశాఖ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌కేసులు ఎదుర్కొంటున్నారు. అధికారికంగా నియమనిబంధనల ప్రకారం ఉన్న ఆస్తులకంటే ఎక్కువ వనరులు సమీకరించారని ఐటిశాఖ, ఇడి రెండూ కేసులునమోదుచేసాయి. ఇపుడు కేంద్ర ప్రభుత్వం ఈ రెండుకేసులను విస్తృత స్థాయిలో పరిశీలనచేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈకేసులవల్ల ఇపుడు సిఎం పోస్టుకు డికెను ఎంపికచేస్తే వచ్చే 2024 ఎన్నికల్లో సమస్యలు ఎదురవుతాయని హైకమాండ్ భావించింది. దీనికితోడు 40శాతం కమిషన్ సర్కార్ అంటూ చేసిన ప్రచారంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భారీ విజయాలను పోగుచేసింది. కొంతలో కొంత సుప్రీంకోర్టు ఆదేశాలు ఊరటనిచ్చాయి. సిబిఐ ఆయనకు ఇచ్చినస్టే ఉత్తర్వులను సవాల్‌చేసినా సుప్రీం తిరస్కరించింది. భవిష్యత్తులో డికె శివకుమార్‌కు ఇది ఎంతోకొంతప్రతికూలం అవుతుంది. దీనికితోడు సిబిఐ తదుపరి డైరెక్టర్‌గా కర్ణాటక డిజిపియే రానున్నారు. ఈ నిర్ణయంసైతం డికెఎస్‌కు కొంతమేర వ్యతిరేకం అవుతుందని అంచనా ఉంది. ఇక సిద్దరామయ్యపరంగా మాస్ ఫాలోయింగ్ ఎక్కువ ఉన్న నాయకుడు. సీనియర్ నాయకులందరి మద్దతు ఉంది. అన్ని ప్రాంతాల నాయకులతో మంచి సంబంధాలున్నాయి. ఆయన హుందాతనం అనుబవంతోనే పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసారు. మచ్చలేని నాయకుడుగాపేరున్నందువల్లనే ఆయన పేరు సీఎం రేసులో ముందు నిలిచింది. అనేక మంది మాజీ మంత్రులుసైతం ఆయనకే మద్దతు తెలిపారు. ఇక శివకుమార్‌పరంగాచూస్తే ఒబిసి వొక్కలిగ కులానికి చెందిన వ్యక్తి. ముఖ్యమంత్రిగా ఆయనపేరును ప్రకటించిన పక్షంలో ఇతర కులాలను నిర్లక్ష్యంచేసినట్లవుతుందని హైకమాండ్ భావించింది. అన్ని సామాజిక వర్గాల సమీకరణలతోనే పార్టీకి 42శాతం ఓట్లు లభించాయి. అందువల్ల ఇతరకులాల ఓట్లను చేజార్చుకునేందుకు పార్టీ సిద్ధంగా లేకపోవడం కూడా డికెకు కొంత ప్రతికూలత ఏర్పడింది. సిద్ధరామయ్యను సిఎంగాచేయడంవల్ల వొక్కలిగ కులస్తులను నిర్లక్ష్యం చేసారన్న భావనను కొట్టివేసేందుకు డిప్యూటిసిఎం, కెపిసిసిచీఫ్‌పదవితోపాటు కేబినెట్‌లో ఆయనతోపాటు ఆయనవర్గానికి ప్రాధాన్యత స్థానాలు ఇవ్వడం వంటివికూడా చేపట్టి ఆ అపప్రధను పోగొట్టుకుంటోంది. డికెశివకుమార్‌కు పార్టీచీఫ్, డిప్యూటి సిఎం, ప్రాధాన్యతకలిగిన మంత్రిపదవి కోరుకోవడం ద్వారా పార్టీహైకమాండ్ వన్‌మాన్ వన్‌పోస్టు అన్న సిద్ధాంతాన్ని కూడా పక్కనపెట్టింది.

సిద్దరామయ్య హయాంలో డికెకు కేబినెట్ పదవి ఇవ్వడానికిసైతం నిరాకరించారు. ఆతర్వాత మళ్లీ ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అనేకమార్గాల్లో వెళ్లిన శివకుమార్‌కు కొందరు సీనియర్ నాయకులు పార్టీలో ఆయన్ను నియంత్రించాలన్న కసరత్తులు కూడా ఎదురయ్యాయి. సీనియర్లకు సిఎంరేసులో నెగ్గుకు రాగలడని, అదేజరిగితే తమకు ఇబ్బంది అన్న భావనతో ఆయనపై చివరివరకూ సిఎంపోస్టురాకుండా అడ్డుకోగలిగారని పార్టీ కేడర్ చెపుతోంది. అయితే దీనివల్ల పార్టీ హైకమాండ్ మాత్రం శివకుమార్ పార్టీలోను, కేబినెట్‌లోను కీలక వ్యక్తి, శక్తిసామర్థ్యాలున్న నాయకుడని గుర్తించింది. అందువల్లనే నేరుగా సోనియా జోక్యంతో శివకుమార్ వెనక్కు తగ్గాల్సి వచ్చిందని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. ఎంతైనా పార్టీముఖ్యం పార్టీకి ద్రోహం చేయనని చెపుతూ వచ్చిన శివకుమార్ కాంగ్రెస్‌కు విధేయుడైన సైనికుడని చెప్పకతప్పదు.

# అజ్మేర్‌సమావేశంలో పైలట్ గెహ్లోత్ వర్గాల ఘర్షణ

## పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన ఉద్రిక్తతలు

**జైపూర్, మే 18:** రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్; సచిన్‌పైలట్ వర్గాలమధ్య పోరు మరింత తీవ్రస్థాయికి చేరుతోంది. అజ్మేర్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలోనే పైలట్, గెహ్లోత్ వర్గాల నాయకులు వాగ్వాదాలకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల సీనియర్ నాయకుల జోక్యంతో సదుమణిగింది. నగరంలోని వైశాలినగర్ ప్రాంతంలో ఈసమావేశం నిర్వహించారు. ఎఐసిసి రాజస్థాన్ సహ ఇన్‌ఛార్జి అమృతాధావన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగాల్సి ఉంది. కాగా సమావేశంలో ఇరువర్గాల నేతలు వాదులాడుకోవడంతో తీవ్రస్థాయి ఘర్షణకు దారితీసిందని క్రిస్టియన్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఒ కరణ్‌సింగ్ తెలిపారు. సీట్ల కేటాయింపుపరంగా వాగ్వాదం జరిగిందని తెలుస్తోంది. అజ్మేర్‌సరస్ డైయిరీ ఛైర్మన్ రామచంద్ర చౌదరి, ఆర్‌టిడిసి ఛైర్మన్ ధర్మేంద్ర రాథోర్‌లకు చెందిన ఇరువర్గాల కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. ఒకరికి మద్దతుగా ఒకరు నినాదాలుచేసుకోవడం ప్రారంభించారు.ఇక అక్కడి నుంచి ఘర్షణ ప్రారంభం అయిందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విజయ్‌జైన్ తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపచేసినట్లు క్రిస్టియన్‌గంజ్ ఎస్‌హెచ్ఒ తెలిపారు. బిజెపి ప్రభుత్వంలోజరిగిన అవినీతిపై విచారణజరిపించాలని, రాజస్థాన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి పునర్నిర్మాణంచేపట్టాలని, ప్రభుత్వ పరీక్షలునిర్వహించి నియాకాలపరంగా నష్టపోయినవారికి పరిహారం చెల్లించాలని, పేపర్‌లీక్‌ల ద్వారా నష్టపోయిన అభ్యర్థులను ఆదుకోవాలని పైలట్ కాంగ్రెస్ ప్రభుత్వంపైనే యుద్ధంప్రకటించారు. తన డిమాండ్లు నెరవేరనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమానికిసైతం వెనుకాడనని పైలట్‌ప్రకటించారు.

# రైతు కుటుంబలో పుట్టి స్వయం కృషితో రెండు సార్లు సిఎంగా ఎదిగిన నేత

**బెంగళూరు, మే 18:** కర్ణాటకలో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సిఎం అభ్యర్థిని ఖరారు చేసింది. రాష్ట్రంలో పాపులర్ నేతగా ఉన్న సిద్ధరామయ్య వైపే అధిష్టానం మొగ్గుచూపింది. దీంతో మరోసారి సిద్ధరామయ్య కన్నడ సిఎం పీఠంపై కూర్చోనున్నారు. ఈ మేరకు సిద్ధూ తన కొత్త జట్టుతో కలిసి మే 20న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సిద్ధరామయ్య స్వయం కృషితో ఎదిగారు. మైసూరు సమీపంలోని సిద్ధరామనహుండిలో 1948 ఆగస్టు 12న జన్మించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు. రాష్ట్రంలో మూడో అతిపెద్ద సామాజిక వర్గమైన' కురుబ' ఒబిసి)కి చెందిన నేత. ఉన్నత చదువులు అభ్యసించిన సిద్ధరామయ్య మైసూరులో న్యాయవాదిగా, న్యాయశాస్త్ర ఉపన్యాసకునిగా పనిచేశారు. మరోవైపు రైతు ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ ప్రముఖ రైతు నాయకుడు నంజుండస్వామి ప్రియ శిష్యుడిగా పేరుగాంచారు. ఆయన స్ఫూర్తితోనే 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ఎన్నికూ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి రాజకీయ కృషీవలుడిగా అంచెలంచెలుగా ఎదిగారు.

**తొలి పోటీలోనే సంచలన విజయం**

1963లో చాముండేశ్వరి అసెంబ్లీ స్థానం నుంచి భారతీయ లోక్‌దళ్ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించిన సిద్ధూ, ఆ తర్వాత జనతా పార్టీలో చేరారు. అప్పటి సిఎం రామకృష్ణ హెగ్డే మాతృభాష పరిరక్షణ కోసం స్థాపించిన' కన్నడ కావలు సమితి' తొలి అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేశారు. 1985 ఎన్నికల్లో గెలిచి హెగ్డే ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1989 ఎన్నికల్లో ఓడిపోయారు. 1992లో జనతాదళ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1994 ఎన్నికల్లో గెలిచి దేవేగౌడ నాయకత్వంలోని జనతాదళ్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. దేవేగౌడ ప్రధాని పదవిని చేపట్టడంతో 1996లో జెహెచ్ పటేల్ సిఎం అయ్యారు. అనంతరం సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. జనతాదళ్ జెడిఎస్, జెడియూగా చీలిపోవడంతో సిద్ధరామయ్య దేవెగౌడ నాయత్వంలోని జెడిఎస్‌లో చేరి రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. 1999 విధాన సభ ఎన్నికల్లో ఓడిపోయారు. 2004లో ఏర్పడిన కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా, ఆర్థిక మంత్రిగా సమర్థంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే దేవెగౌడ తన తనయుడు కుమారస్వామిని ముందుకు తెచ్చేందుకు 2006లో పార్టీ నుంచి సిద్ధరామయ్యను సస్పెండ్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 2008 ఎన్నికల్లో గెలిచి సిఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. 1983 నుంచి ఇప్పటి వరకు సిదద్ధ మొత్తం 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**13 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనుభవం..**

సిద్ధరామయ్య రాష్ట్ర రాజకీయాల్లో అశేష అభిమానుల్ని సొంతం చేసుకున్నారు. దేవరాజ్ అరసు తర్వాత ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసింది ఈయనే కావడం విశేషం. అహింద సముదాయానికి ప్రతినిధిగా ఉండేందుకు ఇష్టపడే సిద్ధూ జనతా పరివార్ నుంచి 2006లో కాంగ్రెస్‌లోకి వచ్చినా పార్టీ భావజాలాన్ని సులువుగానే ఆకళింపు చేసుకున్నారు.



జనతాదళ్‌లోనూ డిప్యూటీ సిఎంగా, ఆర్థికమంత్రిగా పనిచేసి ఇప్పటివరకూ 13 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే. మాట కఠినంగా ఉన్నా అభిమానుల మనసులు గెలిచిన సిద్ధూపై అవినీతి ఆరోపణలు కూడా పెద్దగా ఏమీ లేవు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో విజయాన్ని అందించడంలో ఆయన పాత్రను విస్మరించని అధిష్టానం సిఎంగా ఆయనకే అవకాశం ఇచ్చింది. అధిష్టానం విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్లపాటు రాష్ట్రంలో ఏ పార్టీ అమలు చేయనని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలపైనా ఆయనకు పట్టు ఉంది. అపారమైన రాజకీయ అనుభవం, పార్టీని, ప్రభుత్వాన్ని ఒంటిచేత్తో నడిపించే శక్తి ఆయనకు ఉంది. అధిష్టానం కూడా తన నిర్ణయాన్ని కాదనలేని వాతావరణాన్ని ఆయన సృష్టించుకున్నారు. ఈ ఎన్నికల్లోనూ డికె శివకుమార్‌తో సిఎం విషయంలో పోటీ ఉన్నా, ఐక్యంగా పనిచేసి పార్టీని గెలిపించడంలో రికార్డు విజయాన్ని సాధించడంలోనూ సిద్ధూ కీలక పాత్ర పోషించారు. దీంతో సిద్ధూనే సిఎం పీఠం వరించింది.

# టాటాగ్రూప్‌చైర్మన్‌కు ఫ్రాన్స్ 'లెజియన్‌డి ఆనర్' పురస్కారం

**న్యూఢిల్లీ, మే 18:** టాటాగ్రూప్ ఛైర్మన్ నటరాజన్‌చంద్రశేఖరన్‌కు ప్రతిష్టాత్మక ఫ్రాన్స్ పురస్కారం లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారం లెజియన్ డి ఆనర్ పురస్కారం అందుకున్నారు. ఫ్రాన్స్‌లోని యూరోప్, విదేశీ వ్యవహారాల మంత్రి కేథరైన్ కోలోన్నా చేతులమీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. 59 ఏళ్ల చంద్ర శేఖర్ భారత్‌ఫ్రాన్స్‌లమధ్య వాణిజ్యం బలోపేతం కావడానికి విశేష కృషిచేసారు. వాణిజ్య పరంగాను, ఇతర బిజినెస్‌గ్రూపులను సమిష్టిగ ఏకీకృతంచేయడంలో చంద్రశేఖరన్ విశేషకృషిచేసినట్లు ఫ్రాన్స్ మంత్రి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరన్ భార్య లలిత, కుమారుడుప్రణవ్‌లు కూడా పాల్గొన్నారు. ఫ్రాన్స్ భారత్ భాగస్వామ్యంలో టాటాగ్రూప్‌ఎంతో కీలకంగాపనిచేస్తోందని, చంద్రశేఖరన్ ఫ్రాన్స్‌కు నిజమైన స్నేహితుడని మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. మొత్తం 150 మంది సిఇఒలు, బిజినెస్ లీడర్లు ఈసదస్సులో పాల్గొన్నారు. వీరిలో ఇండోఫ్రెంచ్‌కంపెనీలు విభిన్న రంగాల్లో ఉన్న ప్రతినిధులు ఎక్కువ మంది హాజరయ్యారు. ఏరోస్పేస్; రక్షణరంగం, మొబిలిటీ, ఇంధనం, వినియోగరంగ ఉత్పత్తులు, అగ్రో పారిశ్రామికరంగం, లగ్జరీ విభాగాలకు చెందిన పలువురుప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో చంద్రశేఖరన్‌కు ఈ పురస్కారం ప్రధానంచేసారు.



# కాంగ్రెస్‌కు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు!

## డిప్యూటిసిఎం ఇవ్వకపోవడంపై మాజీ డిప్యూటి పరమేశ్వర

**బెంగళూరు,మే 18:** కర్ణాటకలో ఒక దళితనేతకు డిప్యూటిసిఎం పదవి కేటాయించనిపక్షంలో భవిష్యత్తులో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతాయని, ఆపరిణామాలను హైకమాండ్ ఎదుర్కోనాల్సి ఉంటుందని మాజీ డిప్యూటిసిఎం సీనియర్ నాయకుడు జిపరమేశ్వర పేర్కొన్నారు. 71 ఏళ్ల జి పరమేశ్వర కర్ణాటకలోజెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగా పనిచేసారు. అంతేకాకుండా కర్ణాటక కాంగ్రెస్ కమిటీకి సుదీర్ఘకాలం పాటు అంటే ఎనిమిదేళ్ల పాటు అధ్యక్షుడిగాకూడా పనిచేసారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటి సిఎంగా డికెశివకుమార్‌ఒక్కరినే ప్రకటిం చడం పట్ల ఆయన అలకవహించారు. అంతేకాకుండా కర్ణాటక డిప్యూటిసిఎంగా తాను ఒక్కడిని మాత్రమే ఉండాలన్న షరతును కూడాపెట్టడంతో ఒకే ఒక్క డిప్యూటిసిఎం పదవిని కేటాయించారు. దీనిపై మాజీ డిసిఎం పరమేశ్వర మాట్లాడుతూ శివకుమార్‌పరంగా ఆయన చెప్పింది సబబేనని హైకమాండ్ పరిధిలో చూస్తే దళితులకు సైతం సముచిత స్థానం కేటాయించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కర్ణాటకలో దళితులు తమ సామాజిక వర్గానికి హైకమాండ్ ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారని చెపుతూ హైకమాండ్‌కు భవిష్యత్తులో చిక్కుసమస్యలనే తెస్తుందన్నారు. ఈపరిస్థితుల్లో హైకమాండ్ ఒక నిర్ణయానికి రాకపోతే సహజంగానే ప్రతిస్పందనలు ఉంటాయని, ఈ సమస్యను సర్దుబాటుచేయడం మంచిదవుతుందని ఆయన హెచ్చరిక ధోరణిలో పేర్కొన్నారు. లేనిపక్షంలో పార్టీకి చిక్కులు తెస్తుందని, హైకమాండ్ అర్థంచేసుకుని పరిష్కరించాలనిసూచించారు.

కర్ణాటక సిఎం, డిప్యూటిసిఎం రెండింటికీ తానుసైతం రేసులో కొనసాగానని వాస్తవమేనని అన్నారు. అయితే ఇపుడు హై కమాండ్ నిర్ణయాన్ని ఆమోదించి పాటించాల్సిందేనన్నారు. రానున్న రోజుల్లో దళితులకు ఎంతమేర ప్రాధాన్యత ఇస్తారో చూడాలని ఆయనఅన్నారు. ఇప్పటికిప్పుడు ఇద్దరితోనే ప్రకటించారని, కేబినెట్ విస్తరణలో ఎ ా ం ు న్యాయంచేస్తారనే భావిస్తున్నట్లు తెలిపారు. పరమేశ్వర కర్ణాటకలోని తుమకూరుజిల్లాలోని కొరటగెరె స్థానంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెపిసిసి అధ్యక్షుడిగా ఉన్నపుడే 2013 ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అప్పుడు కూడా సిఎం పదవిరేసులోకి వచ్చారు. అయితే ఓటమి పాలవడంతో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో మంత్రిగాపనిచేసారు. దళితకోటాలో తాము ప్రాధాన్యత ఇవ్వాలని కోరామనని అయితే హై కమాండ్ భవిష్యత్తు నిర్ణయాలు ఏమిటన్నది వేచి చూడాల్సిందేనన్నారు. ఒక్కరేపదవిలో ఉండాలని, మరెవ్వరూ ఉండకూడదన్న వాదన సరికాదని డికెశివకుమార్‌పై పరోక్షంగా విమర్శలు చేసారు. పార్టీకోసం అందరూ పనిచేసినవారేనని, అధికారంలోకి రావడానికి అందరికృషి ఉందన్నారు. దళితులు, లింగాయత్‌లు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి నిలిచారని, కాంగ్రెస్ పార్టీ 51 దళిత ఎమ్మెల్యేల్లో 35స్థానాలు గెలిచిందని గుర్తుచేసారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 899, మృతులు 13

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,058

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 899 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,058కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,42, 065మంది కోలుకోగా 10,179మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,814చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,584కి చేరగా,80,19,402మంది వరకు కోలుకున్నారు.1,48,547మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,252కి చేరింది.అందులో 68,29,124మంది కోలుకున్నారు. 71,909 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,933కి చేరింది. అందులో 40,47,312మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,352కి చేరింది. అందులో 35,72,022మంది కోలుకున్నారు.



# అమెజాన్ అడవుల్లో కూలిన విమానం

## 17 రోజుల తర్వాత సురక్షితంగా నలుగురు పిల్లలు

**న్యూయార్క్, మే18:** భూమి మీద నూకలుంటే ఎంత పెద్ద ప్రమాదం నుంచైనా బతికి బట్టకట్టవచ్చు. ఇది మన పెద్దలు చెప్పే సామెత. అచ్చం అలాంటి సంఘటనే కొలంబియాలో జరిగింది. విమానంలో వెళుతుండగా అది అమెజాన్ అటవీ ప్రాంతంలో కూలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 11 నెలల చిన్నారి సహా మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు. సహాయక చర్యలు చేపట్టిన కొలంబియా సైన్యం వారిని 17 రోజుల తర్వాత సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. విమానంలో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తుండగా ప్రమాదంలో ముగ్గురు మరణించారు. ఇందులో మిగిలిన నలుగురు చిన్న పిల్లలే కావడం గమనార్హం. వీరిలో 13 ఏళ్లు, 9 ఏళ్లు, 4 ఏళ్ల పిల్లలతో పాటు 11 నెలల చిన్నారి ఉంది. విమాన ప్రమాదంలో ఈ చిన్నారులు ప్రాణాలతో బయటపడటం అందర్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే వీరు ప్రమాదం నుంచి బయటపడినట్లు విమాన పైలట్ సైన్యానికి చెప్పి తుది శ్వాస విడిచినట్లు విమాన యజమాని తెలిపారు. నలుగురు పిల్లలు సురక్షితంగా ఉన్నారని వారు పడవ ద్వారా నది ఆవలి ఒడ్డుకు వెళ్లినట్లు చెప్పాడని చెప్పారు. అయితే ఆ నలుగురు చిన్నారులను గుర్తించినట్లు సైన్యం అధికారిక ప్రకటన విడుదల చేయలేదని స్థానిక మీడియా వెల్లడించింది. విమానం కూలిన ఘటనపై కొలంబియన్ ప్రభుత్వం సహాయక చర్యలకు ఆదేశించింది. రంగంలోకి దిగిన మూడు సైనిక హెలికాప్టర్లు అమెజాన్ అడవుల్లో శోధన చేశాయి. దీంతో 100 మందికిపైగా సైనికులు, స్నిఫ్ఫర్ డాగ్స్ సహాయంతో అమెజాన్ అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. సైన్యం మూడు మృతదేహాలను కనుగొంది. ఇందులో ఒకరు విమాన పైలట్ కాగా మరో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఉన్న ఒక మహిళ ప్రస్తుతం దొరికిన నలుగురు పిల్లలకు తల్లి అని గుర్తించారు. గాలింపు చర్యలకు సంబంధించి భద్రతా బలగాలు మే 17న కొన్ని ఫోటోలు విడుదల చేశాయి. ఇందులో చెట్లపైన ఉన్న కొమ్మల మధ్యలో తలకు కట్టుకునే వస్త్రం లభించింది. చిన్నపిల్ల పాలడబ్బా, ఫ్రూట్స్ లభ్యమయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ట్విటర్ వేదికగా స్పందించారు. సైన్యం చేపట్టిన ముమ్మర గాలింపు తర్వాత నలుగురు చిన్నారులను సురక్షితంగా వెలికి తీశామని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.85 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.76 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, మే 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. వైరస్‌కు తోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో పలురకాలుగా ఉప వేరియంట్లు వెలుగులోకి రావడంతోప్రజల్లో కంగారు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.76 లక్షలమంది చనిపోయారు. మరో 38,578 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5905 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా ఉంటే మరో 19.91 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.49 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,603 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.57 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో బాధపడుతున్నారు.

# ఇమ్రాన్‌ను 31 దాకా అరెస్టు చేయొద్దు:కోర్టు

**ఇస్లామాబాద్, మే 18:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై మే 9 తర్వాత దాఖలైన ఏ కేసులోనూ మే 31 వరకు అరెస్ట్ చేయొద్దని పాకిస్తాన్ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం తనను మళ్లీ అరెస్టు చేయబోతుందనే అనుమానంతో కోర్టును ఆశ్రయించారు. ఇమ్రాన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రాన్‌ఖాన్, ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు విన్న జస్టిస్ మియాంగుల్ హసన్ ఔరంగజేబ్ ఖాన్ ఇమ్రాన్ విజ్ఞప్తిని అంగీకరించారు. ఈ వాదనల సమయంలో ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు హాజరు కాలేదు. ఆయన తరఫున గోహర్ ఖాన్ వాదనలు వినిపించారు. ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదైన అన్ని కేసుల వివరాలను కోరుతూ పిటిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. పిటిఐ చీఫ్‌పై దేశవ్యాప్తంగా 100కు పైగా కేసులు నమోదయ్యాయని ఖాన్ పార్టీ చెబుతోంది. అల్ ఖాదిర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టు గత శుక్రవారం రెండు వారాల పాటు ప్రొటెక్టివ్ బెయిల్ మంజూరు చేసింది. మే 17 వరకు దేశంలో ఎక్కడా నమోదైన కేసులోనూ ఆయన్ను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇచ్చింది. ఇస్లామాబాద్ హైకోర్టు కూడా అలాంటి కేసులకు సంబంధించిన అన్ని వివరాలను అందించాలని ఆదేశించింది. దీంతో ఇమ్రాన్ ఖాన్‌కు కొంత ఊరట లభించింది. మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. అయితే ఆయన్ను అరెస్టు చేయడం చట్టవిరుద్ధం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 10వ తేదీన కోర్టు తీర్పు వెల్లడించింది. అప్పుడు ఆయనకు బెయిల్ లభించినా మళ్లీ అరెస్ట్ చేస్తారన్న భయంతో గంటల తరబడి హైకోర్టు ఆవరణలోనే ఉన్నారు. శనివారం లాహోర్ ఇంటికి వెళ్లినట్లు అక్కడి మీడియా సంస్థలు ప్రసారం చేశాయి.



# జ్ఞానవాపి శివలింగం కార్బన్ డేటింగ్ మసీదు కమిటీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ

**న్యూఢిల్లీ, మే 18:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో కనిపించిన శివలింగం వయసును నిర్ధారించేందుకు కార్బన్‌డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. గత ఏడాది నిర్వహించిన వీడియోగ్రాఫిక్ సర్వేలో ఈ శివలింగం బయటపడిన సంగతి తెలిసిందే. అయితే ఇది శివలింగంకాదని, ఫౌంటెన్ అని ముస్లిం పక్షం వాదిస్తోంది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారించాలని జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ తరఫున సీనియర్ అడ్వకేట్ హుజెఫా అహ్మది భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. అపీలు పెండింగ్‌లో ఉండగా అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, తీర్పు రిజర్వు అయి, పెండింగ్‌లో ఉన్నప్పుడు కార్బన్ డేటింగ్ కోసం మరో దరఖాస్తు దాఖలు చేశారని చెప్పారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సిజెఐ మొగ్గు చూపారు. కానీ అదే రోజు సైంటిఫిక్ సర్వే ప్రారంభమవుతుందని హుజెఫా చెప్పడంతో, దీనిపై మే 19న విచారణ జరుపుతామని చెప్పారు. అంతకుముందు హిందూ పక్షం కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలహాబాద్ హైకోర్టు తీర్పుపై కెవియట్ దాఖలు చేసింది. హైకోర్టు మే 12న ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలయ్యే పిటిషన్లపై వాదన వినకుండా ఆదేశాలను జారీ చేయరాదని కోరింది.



## విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి




**పార్వతీపురం, మే18 (ప్రభాత వార్త) :**
జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే వేసవి క్రీడా శిక్షణ తరగతులు స్థానిక ఆర్.సి.ఎమ్ ఆవరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు ఎ.జోగారావు గురువారం శిబిరాలను ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చిన్నతనం నుండే నచ్చిన క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకొని ఆ రంగంలో రాణించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా భవిష్యత్ లో ఉద్యోగాలు పొందుటకు క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా క్రీడాకారులకు దేశవిదేశాల్లో మంచి పేరు ప్రఖ్యాతులు వుంటాయని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రీడా రంగంలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకొని రావాలని ఉద్బోధించారు. క్రీడల ద్వారా విద్యార్థులకు దేహ దారుఢ్యంతో పాటు మంచి చురుకుతనం, ఉత్సాహం కలిగి చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తుందని దాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు బడుగు, బలహీన వర్గాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ వేసవి క్రీడా శిక్షణలో భాగంగా జిల్లాలో 50 కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశారని, ఈ క్యాంప్‌లను జిల్లా లోని అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు మే 31 వరకు జరుగునున్నాయని శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం క్రీడాకారులకు శాసనసభ్యులు క్రీడా పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్. పంచాయతీరాజ్ ఎస్ఇ డా.ఎం.వి.ఆర్ కృష్ణాజి, సెట్విజ్ సి.ఈ.ఓ. రాంగోపాల్. చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు. వ్యాయామ ఉపాధ్యాయులు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**– వ్యవసాయ అధికారి ఎం అనురాధ**



**దత్తిరాజేరు, మే 18 ప్రభాతవార్త :**
భూమికి సత్తువ చేసే పచ్చిరొట్ట విత్తనాలైన. జీలుగు కట్టే జనుము. పిల్లి పెసర విత్తనాలు. మండలంలో.అన్నీ. రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి.ఎం అనురాధ తెలిపారు రామచంద్రపురం రైతు బరోసా కేంద్రంలో రైతులకు 50 శాతం సబ్సిడీతోవిత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడాతూ ఈ పచ్చ రొట్ట విత్తనాలు తొలకరిలో వర్షాలు పడిన వెంటనే జల్లుకోవాలని జల్లిన.45 రోజుల తర్వాత వర్షం పడిన లేకపడకపోయినా భూములో కలిపి దున్నడం వలన భూముల్లో ఉండే పోషకాలతో పాటు పచ్చిరొట్ట ఎరువులు వేయడం వలన ఖరీఫ్‌లో వరి పంటకు పోషకాలను సమృద్ధిగా అందుతుందన్నారు. ఎరువులు వేసే ఖర్చు తగ్గుతుందని ఆమె తెలిపారు 10 కేజీలు జీలుగ విత్తనాలు ధర 395 రూపాయలు, 10 కేజీలు జీలుగు విత్తనాలు 440 రూపాయలు, 8 కేజీలు పిల్లి పెసర 388 రూపాయలు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, వన్‌బి, ఫోన్ నెంబర్ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకుని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ రాము రైతులు పాల్గొన్నారు.

## శిఖపరువు అక్రమ మైనింగ్ రద్దు చేయాలి



**సాలూరు, మే 18 ప్రభాత వార్త :**
సాలూరు మండలం పట్టు చెన్నారు పంచాయతీ శిఖపరువు గ్రామం వద్ద గురువారం ఉదయం గిరిజన సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ రద్దు చేయాలని, గిరిజన భూములకు రక్షణ కల్పించాలని గిరిజనులను వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతు షెడ్యూల్ గ్రామాలను కూడా లెక్క చేయకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా నిబంధనలను ఉల్లంఘించి అక్రమ మైనింగ్ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని 1956లో అప్పటి రాష్ట్రపతి ఆమోదంతో కూడుకున్న గ్రామసభ పంచాయతీరాజ్ యాక్టులను తుంగలో తొక్కి గిరిజనులకు హక్కులను లేకుండా చేస్తున్నారన్నారు. 2012 సంవత్సరంలో గిరిజన గ్రామాల సభ్యులతో పబ్లిక్ హీరింగ్ రెండుసార్లు జరిగిందని గిరిజనులంతా ఏకగ్రీవంగా అక్రమ మైనింగ్ వ్యతిరేకించారన్నారు. జిల్లా కలెక్టర్ సీరియస్‌గా స్పందించి ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపైన క్రిమినల్ కేసులు పెట్టి గిరిజన భూములకు గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరారు. కోనేటి లక్ష్మణ, కోరాడ ఈశ్వరరావు, చౌడిపల్లి భీషూ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న తేమ శాతం పరిశీలించిన ఏఓ



**పాచిపెంట, మే 18 ప్రభాతవార్త :**
మొక్కజొన్న గింజలు తేమ శాతాన్ని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు పరిశీలించారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంట కొనుగోళ్లకు నిశ్చయించిందని క్వింటా ధర 1962 రూపాయలుగా నిర్ణయించిందని వ్యవసాయ అధికారి తెలిపారు. మార్క్‌ఫెడ్ ప్రతినిధి సూర్యనారాయణతో కలిసి పాంచాలి గురువు నాయుడుపేట గ్రామాలలో మొక్కజొన్నగంజలతేమ శాతాన్ని పరీక్షించారు. తేమ శాతం 14 శాతాన్ని మించ కూడదని అపరిపక్వ గింజలు నాలుగు శాతం మించ కూడదని రంగు మారినవి నాలుగున్నర శాతం మించ కూడదని పురుగు పట్టినవి మరియు వ్యర్థ పదార్థాలు ఒక్క శాతం మించకూడదని దెబ్బతిన్న గింజలు ఒకటిన్నర శాతం ఇతర ధాన్యపు గింజలు మూడు శాతానికి మించకూడదని ,కాబట్టి రైతులు మొక్కజొన్న గింజలను బాగా ఎండలో ఆరబోసి గాలికి పోసినట్లయితే నిబంధనల ప్రకారం క్వింటా ధర 1962 రూపాయలకు కొనుగోలుకు మార్క్ఫెడ్ సిద్ధంగా ఉందని రైతులు దళారీలకు ఇవ్వకుండా మార్క్ఫెడ్ అందించాలని కోరారు. 600 టన్నుల వరకు మొక్కజొన్న రైతుల వద్ద ఉందని నిబంధనలకు అనుగుణంగా ఉన్న మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేయాలని మార్క్ఫెడ్ ప్రతినిధికి తెలిపారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతు భరోసా గ్రీవెన్స్ నమోదుకు ఈరోజే ఆఖరి రోజున కాబట్టి మిగిలిపోయిన అర్హులైన రైతులందరినీ రైతు భరోసాల నమోదు చేయాలని తెలిపారు. పీఎం కిసాన్ ఈకేవైసీ ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు బాలకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

**మానసిక ఉల్లాసానికి**

## వేసవి విజ్ఞాన శిబిరాలు దోహదం



**రామభద్రపురం, మే 18 ప్రభాతవార్త :**
మండలంలోని వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులచే ముందుగా కథలు చదివించిన అనంతరం విద్యార్థు లకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొదించుటకు విద్యార్థులకు మ్యూజికల్ చైర్ గేమ్ లైబ్రేరియన్ బి.సత్య వాణి ఆధ్వర్యంలో ఆడించారు. ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుపాంలో వడగళ్ల వాన



**కురుపాం, మే 18 ప్రభాతవార్త :**
కురుపాంలో వడగళ్ల వాన కురావటంతో ప్రజలకు వేడిమి నుండి కొంత ఉపశమనం కలిగింది. గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో వడగళ్ల వాన కురిసింది. అంతే కాకుండా ఈదురుగాలులు వీచాయి. గత మూడు రోజులుగా కురుపాంలో తీవ్రస్థాయిలో ఎండలు ఎక్కటంతో ప్రజలు వేడిమికి అల్లడిపోయారు. ఈ వడగళ్ల వానతో ప్రజలు కుకొంత ఊరట కలిగింది. పెను గాలులు విచటం తో విద్యుత్ అంతరరాయం ఏర్పడింది. ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.

## వైకాపా చేసింది శూన్యం! : తుమ్మగంటి



**గరివిడి, మే 18 ప్రభాతవార్త :**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంటే భయం పట్టుకుందని చీపురుపల్లి నియోజక వర్గ జనసేన నాయకుడు తుమ్మగుంట సూరినాయుడు ఆరోపించారు. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భోసా సభలో సీఎం ప్రసంగం చూస్తే పవన్‌కల్యాణ్ అంటే ఏ మేరకు భయం ఉందో అర్థమవుతుందన్నారు. మత్స్యకారుల కేవలం పవన్ కల్యాణ్‌పై ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం విచారకరమని తుమ్మగుంట ఆరోపించారు. నాలుగునన ఏళ్ల జగన్ పాలన అంతా అవినీతి, అక్రమాలు, దోపిడీ దౌర్జన్యలేనని ఆయన ఎద్దేవా చేశారు. జగన్‌లో వణుకు పుట్టిందని, పొత్తులుంటే జగన్ గెవలేరనన సంగతి ఆయనకి తెలియ దంతో పవన్‌కల్యాణ్ ప్యాకేజి అంటూ అసందర్భ, అసత్య ప్రేలాపనలు పేలుతున్నారని తుమ్మగుంట ఆక్షేపించారు. జగన్ అండ్‌కో పనైందని తలచే జనసేన అధినేతపై ఆరోపణలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. నాలుగుననరేళ్లలో చేసింది చెప్పుకోకుండా పవన్‌కల్యాణ్‌పై ఆరోపణలతో కాలం గడపుకోవడం వైకాపానేతలకు తగదన్నారు. సమావేశంలో జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 17 మేకలు మృతి



**శృంగవరపుకోట, మే 18 ప్రభాతవార్త :**
యండలంలోని బొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం మేకల మందపై పిడుగు పడింది. దీంతో చెట్టుకింద ఉన్న 17 మేకలు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో ఒక్కసారిగా గ్రామంలో అలజడి చెలరేగింది. గ్రామానికి చెందిన వ్యాపార సత్తిబాబు వాతావరణం చల్లబడటంతో చెట్టు కింద ఉంచాడు. అయితే ఈ సమయంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు వచ్చాయి. దీంతో పిడుగులు పడ్డాయి. మేకలపై ఒక్కసారిగా పిడుగు పడటంతో ఒకేసారి అన్ని చనిపోయాయి. ఇది చూసిన సత్తిబాబుతో పాటు అతని కుటుంబ సభ్యులు ఏడ్వసాగారు. ఈ మేకలు చనిపోవడం వల్ల రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని తన జీవనోపాధి పోయిందని బాధితులు బోరున విలపిస్తున్నారు. సంఘటన విషయం తెలుసుకున్న బొడ్డవర సర్పంచ్ దేవాపూర్ వైసిపి నేత బుద్ధరాజు మురళీరాజు గ్రామానికి చేరుకుని రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా సాయం అందించేందుకు సహాయం చేస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ యువత కోరారు.

**ఉద్యోగాలు ఇస్తామని చెప్పి**

## మోసగించిన భార్య భర్తలు అరెస్టు



**తెర్లాం, మే 18 ప్రభాతవార్త :**
నిరుద్యోగుల ఆశలను తమకి అవకాశంగా మలచుకొని ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి మోసగించిన కేసులో భార్య భర్తలు అరెస్ట్ అయినా ఉదంతం ఇది. దేనికి సంబందించి, ఎస్ఐ ఆర్.రమేష్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెరుమాలి గ్రామానికి చెందిన బేరి గంగాధర్, ఆయన భార్య పూర్ణచందన గత కొన్నేళ్లుగా విశాఖపట్నంలో నివాసముంటున్నారు. పెరుమాలితో పాటు బొబ్బిలి, బలిజిపేట, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన పలువురు నిరుద్యోగుల నుంచి ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసారు. డబ్బులు తీసుకొని, నకిలీ గుర్తుంపు కార్డులు, నియామక పత్రాలు నిరుద్యోగులకు అందచేశారు. వాటిని తీసుకొని కొంత మంది నిరుద్యోగులు ఏ. యూ వెళ్లి సంప్రదించగా, అవి నకిలీవని తాము ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, అక్కడ సిబ్బంది చెప్పడంతో నిరుద్యోగులు అంత మోసపోయామని గ్రహించారు. డబ్బులు వసూలు చేసిన వ్యక్తుల గురించి అరా తీయగా భార్య భర్తలు ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలుసుకొని సుమారు ఏడాది క్రిందట బాధితులు, తెర్లాం పోలీస్ లను ఆశ్రహించారు.బేరి ప్రసన్న కుమార్ రాజశేఖర్, రాజబాబు, కృష్ణ తదితరులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు. బాధితుల నుంచి రెండు కోట్ల వరకు నిందితులు వసూలు చేసినట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. నిందుతుల కోసం పలు రాష్ట్రాలలో గాలించింరు. భార్య భర్తలు ఇద్దరు చీపురుపల్లిలో ఉన్నట్లు తెలుసుకుని వెళ్లి ఇద్దరినీ అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి బొబ్బిలి కోర్టుకి రిమాండ్ నిమిత్తం తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఏమైయ్యాయి అనే కోణంలో పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి కూలీలపై తేనేటీగల దాడి



**కురుపాం, మే 19 ప్రభాతవార్త :**
మండలంలో శివన్నపేటలో ఉపాధి హామీ కూలీలపై తేనెటీగలు దాడిచేశాయి. గురువారం సాయంత్రం జరిగిన ఈ దాడిల నలుగురికి గాయాలయ్యాయి. ముఖం, చేతులపై కుట్టడంతో హుటాహుటీన స్థానికులు కురుపాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు చికిత్స అందిస్తున్నారు. శివన్నపేటలో ఏకలవ్య పాఠశాల ప్రహారీగోడ ఆవరణలో ఉపాధి పనులు చేస్తుంగా ఒక్కసారిగా తేనెటీగలు దాడికి దిగాయి. దాంతో నలుగురిపై దాడి చేశాయి. మిగిలిన వారు పరుగులు తీశారు. క్షతగాత్రులు శివన్నపేట గ్రామానికి చెందిన లక్ష్మి, ఎం.జగదీశ్వరి, విగ్నేశ్వరరావుగా గుర్తించారు.

## బంగారమ్మ తల్లిని దర్శించుకున్న కోలగట్ల



**విజయనగరం కార్పొరేషన్ మే 18 (ప్రభాత వార్త) :**
విజయనగరంలోని కొత్తపేట యాదవవీధిలో కొలువైన చల్లని తల్లి శ్రీ బంగారమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఆ తల్లిని దర్శించుకుని పూజలు జరిపారు. సిరిలొలికే కల్పవల్లి, చక్కని తల్లి బంగారమ్మ చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలని కోలగట్ల ప్రార్థించారు. తొలుత స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఆయన వెంట రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంఘంరెడ్డి బంగారునాయుడు, వైసీపీ నాయకులు ముద్దాడ మధు, ఇసరాపు రామకృష్ణ, గదుల సత్యలత తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం ఏర్పాటు



**పార్వతీపురం, మే 18 ప్రభాతవార్త :**
మండలంలో కారాడవలస గ్రామంలో గురువారం బందలుప్పి వైద్యాకారి డాక్టర్ తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్యాన్ని అందించడం ఇది రెండవసారి అని, దీనిని గ్రామస్తులు బాగా సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలను అందరికీ వివరిస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి చిన్నారులకు వృద్ధులకు గర్భిణీలకు ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో ప్రజలకు 18 రకాల రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందని, ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి కావలసిన మందులు అన్ని ఉచితంగా పంపిణీ చేయబడతాయని తెలిపారు. అలాగే గ్రామంలో ఎప్పుడైనా ఆరోగ్య సమస్యలు వచ్చిన మీ దగ్గరలో ఫ్యామిలీ డాక్టర్ నిరంతరం అందుబాటులో ఉంటారని కారడవలస గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 19 మే 2023

**అవినీతి పరులు మనకుపాలకులా**

## బెయిల్ మీద ఉంటూ రాష్ట్రాన్ని పరిపాలిస్తావా?

- ధనార్జనే ధ్యేయంగా వైసీపీ పాలన
- సంక్షేమ జపంతో దోపిడీ సీఎం జగన్
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశాడు : టీడీపీ అధినేత చంద్రబాబు




**శృంగవరపుకోట, మే18 (ప్రభాత వార్త) :**
అవినీతి పరులు మనకుపాలకులా, బెయిల్ మీద ఉంటూ రాష్ట్రాన్ని పరిపాలిస్తావా, ధనార్జనే ధ్యేయంగా వైసీపీ పాలన, సంక్షేమ జపంతో దోపిడీ, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశావని టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌పై నిప్పులు చెలరేగారు. గురువారం ఎస్.కోటలో నిర్వహించిన 'ఇదేంఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా రోడ్ షో, బహిరంగసభలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చంద్రబాబు రోడ్‌షో కార్యక్రమం ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరి డిగ్రీ కళాశాల సమీపంలో శివాలయం నుంచి దేవిబొమ్మ జంక్షన్ వరకు భారీ ఎత్తున కొనసాగింది. అనంతరం దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ గడచిన నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ముప్పైఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందని తెలిపారు. సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేశారని, సంక్షేమం అన్న నినాదంతో ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం జగన్ అవినీతిని, అరాచక, రౌడీరాజ్యం పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజల్లో సానుభూతి పొంది గెలుపొందాలనే ఉద్దేశ్యంతో సొంత బాబాయ్ వివేకానందరెడ్డిని హత్య చేయించి నాపై నెట్టారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాబాయ్‌ని హత్య చేయించిందెవరో అందరికీ తెలుసునని, త్వరలో జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇక ప్రజల్లో మరోక సానుభూతిని పొందడానికి విశాఖ ఎయిర్ పోర్టులో కోడికత్తి డ్రామా ఆడాడని, అదేవిధంగా వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. అది పార్టీకే నష్టమని సొంతపార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజు ప్రశ్నిస్తే సీఎం జగన్ సొంత పార్టీ ఎంపీ అని చూడకుండా ఆయనపై నానా విధాలుగా కేసులు పెట్టించి హింసించి ఆఖరుకు సీఐడీ అధికారులుతో కొట్టించిన ఘనత జగన్ రెడ్డి మూట కట్టుకున్నారన్నారని ఈ విషయాన్ని వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు గుర్తించుకోవాలని తెలిపారు. ఇక తాను అధికారంలో ఉన్నప్పుడు భోగాపురం ఎయిర్ పోర్టుకు శంఖుస్థాపన చేస్తే జగన్ రెడ్డి నాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడని, ఇప్పుడు అదే భోగాపురం ఎయిర్ పోర్టుకు జగన్ శంఖుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు. అధికారం లేనప్పుడు ఒకలాగ అధికారంలోకి వచ్చినప్పుడు ఒకలాగ ప్రవర్తించడం సరికాదన్నారు. అలాగే రాష్ట్రానికి మూడు రాజధానులంటూ మూడు ప్రాంతాల ప్రజల మధ్యన జగన్ రెడ్డి చిచ్చు రేపారని, ఇప్పటికీ మన రాజధాని ఎక్కడుందో తెలియని దౌర్భాగ్యం మనకు ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ రాజధానంటూ జగన్ రెడ్డి విశాఖ ప్రాంతంలో పూర్తిగా భూకబ్జాలకు పాల్పడ్డాడని, అలాగే ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరిట జగన్ సరికొత్త నాటకానికి తెరలేపాడని, ఇలాంటి నాటకాలు, మోసాలకు ఆ ప్రాంతం ప్రజలు బలైపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఏ ప్రాంతంలో చూసినా వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత చూపిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీని భూస్థాపితం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరగాలంటే ఒక్క టీడీపీ పార్టీతోనే సాధ్యమన్నారు. టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావలసిన బాధ్యత మీదేనని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అశోకగజపతిరాజు, ఎం.భరత్, గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర సెక్రటరీ కోళ్ల రాంప్రసాద్, యువనేత గొంపక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి సుమారు 50 వేల మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం

**గుర్ల, మే 18 ప్రభాతవార్త :**
మండలంలోని గ్రామ వలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ఎంపిడిఒ కల్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యున్నతమైన సేవా వజ్ర ఇద్దరు, సేవారత్నకు ఐదుగురు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. వజ్ర పురస్కారం కింద ఎంపికైన వారికి రూ.30 వేలు, రత్న పురస్కారానికి ఇరవై వేలు, మిరత పురస్కారానికి రూ.పది వేలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పురస్కారాల కింద నగదు మొత్తాలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వెల్లడించారు.

## ఆడ లేగ దూడల పెంపకంతో అధిక ఆదాయం



**విజయనగరం ఈవో దామోదర రావు**

**వేపాడ,మే 18 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎఐపి పథకం ద్వారా ఆడ లేగ దూడల సంతతి పెరుగుతుందని తద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందని విజయనగరం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో డాక్టర్ ఎన్.దామోదర్‌రావు స్పష్టం చేశారు. గురువారం వేపాడ మండలం బల్లంకి గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ బి.సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో లేగ దూడలు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాల ఉత్పత్తి ద్వారా తక్కువ లాభాలు వస్తాయని, అదే ఆడ లేగదూడల పెంపకం ద్వారా అధిక ఆదాయం వస్తుందని ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని కోరారు. ఆడ లేగదూడల వీర్యనాలిక ఖరీదు 1350 రూపాయలు కాగా ప్రభుత్వం సబ్సిడీపై 500 రూపాయలకే అందిస్తుందని, ప్రస్తుతం పశు వైద్య కేంద్రాల్లోనూ, గోపాలమిత్రలు, ఏహెచ్ఏల వద్ద ఈ వీర్యనాలికలు అందుబాటులో ఉన్నాయని,ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం కింద కృత్రిమ గర్భధారణ చేయించుకున్న రైతులకు ఆడ దూడ పుట్టకపోయినా, చూడి నిలవకపోయినా రైతులు కట్టిన సొమ్ము తిరిగి వాపసు ఇవ్వడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. శృంగవరపుకోట ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.చలపతిరావు మాట్లాడుతూ రైతులందరూ లేగ దూడలు పుట్టిన అరగంట లోగా అధిక పోషకాలు ఉన్న జున్నుపాలను ఎక్కువగా త్రాగించాలని అప్పుడే లేగ దూడలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. విటమిన్ ఏ ఇంజక్షన్లు చేయించుకోవాలని, పశువైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ దూడల పెంపకాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని కోరారు. అనంతరం మూడు నెలలు ఆరు నెలలు ,ఏడాదిలోపు వయసు కలిగిన లేగదూడల ప్రదర్శనలో 60 లేగ దూడలు, యజమానులు పాల్గొనగా, విజేతలుగా నిలిచిన దూడల యజమానులు పల్లి సత్తి బాబుకు ఆరు నెలల విభాగంలో ప్రథమ బహుమతి, తాడాన మహేష్ కు ఏడాది లోపు విభాగంలో ప్రథమ బహుమతి, తాడాన సావిత్రికి మూడు నెలల విభాగంలో ప్రథమ బహుమతికి ఎంపిక కావడంతో వారికి పశుసంవర్ధక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులను అందజేశారు. ప్రదర్శనలో పాల్గొన్న మిగిలిన 57 లేగదూడల యజమానులకు ప్రోత్సాహక బహుమతులు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఈవోతో పాటు ఏవిహెచ్ ఏడి డాక్టర్ బి.చలపతిరావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి సింహాచలం నాయుడు, ఉప సర్పంచ్ పల్లి ధనుంజయ్, గ్రామ పెద్ద బొడ్డు శ్రీను, పంచాయితీ కార్యదర్శి మూర్తి, ఏహెచ్ఏలు, గోపాల్ మిత్ర, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఎస్.కోటలో ఈదురు గాలులు బీభత్సం



శృంగవరపుకోట, మే 18 ప్రభాతవార్త : మండలంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. ఇదే సమయంలో పెద్ద ఎత్తున ఈదురుగాలులు ఇవ్వడంతో విశాఖ అరుకు ప్రధాన రహదారిపై ఉన్న వృక్షాలు నేలకొరిగాయి. మండలంలో వివిధ ప్రాంతాల్లో 30 నుంచి 40 వరకు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ వ్యవస్థ అతలాకుతలమైంది. మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ప్రధాన రహదారిపై చెట్లు స్తంభాలు పడిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహన చోదకులు స్థానిక యువత స్పందించి రోడ్డుపై పడిన చెట్లకు తొలగించడంతో పాటు విద్యుత్ స్తంభాలను పక్కకు జరపగడంతో వాహనాలు యధావిధిగా రాకపోకలు సాగించాయి. విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో ఏఈ రుద్ర రవికుమార్ ఆధ్వర్యంలో హుటాహుటీన యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పనులు ప్రారంభించారు. నిలిచిన విద్యుత్ సరఫరాను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎస్.కోట పట్టణంలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు హోర్డింగ్‌లు నేలకూలడంతో పట్టణం ట్రాఫిక్ స్తంభించింది. వీటిని ఆయా పార్టీల అభ్యర్థులు తొలగించారు.

# రెస్కో ఎండిపై చర్యలకు బిజెపి డిమాండ్



గరివిడి, మే 18 ప్రభాతవార్త : చీపురుపల్లి ఆర్ఇసిఎస్‌లో నకిలీ ధృవపరతాలతో 13 మంది ఉద్యోగాలు పొందేందుకు కారుకులైన రెస్కో ఎండిపై తక్షణ చర్యలు చేపట్టాలని చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రెస్కోలో జరిగిన అవినీతి అక్రమాలు, ఎం.డి అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు కోరారు. గరివిడిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ బిఎపి కన్వీనర్ ఎస్.వి.ఎల్.ఎన్.రాజు బిజెపి యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెపురి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గంలో గల రెస్కోలో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టకపోవడం దారుణమని వారన్నారు. ఎం.డిపై చర్యలకు మంత్రి ఆదేశించక పోగా, ఈ విషయంపై స్పందించకపోవడం దారుణమన్నారు. రెస్కో ఏపిఈపిడిసిఎల్‌లో విలీన సమయంలో కొలువులు పొందిన అంశంపై ఒక పక్క విచారణ కొనసాగుతుందన్నారు. రెస్కో అవినీతి నిగ్గతేల్చి, ఎండిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జడ్పీ టీచర్లను ఎంఇఒలుగా నియమించడం హర్షణీయం



పార్వతీపురం రూరల్, మే 18 ప్రభాతవార్త : విద్యాశాఖలో పని చేస్తున్న జడ్పీ యాజామాన్యం టీచర్లను ఎంఇఒ 2 పోస్టులలో నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఏపి ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖలో మెరుగైన పర్యవేక్షణ కోసం ప్రభుత్వం చేపడులు పలు విద్యాసంక్షేమ పథకాలను సక్రమంగా అమలు పరిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నూతనంగా 679 ఎంఇఒ పోస్టులు మంజూరు చేశారని ఈ పోస్టులను జడ్పీ హెచ్ఎంలతో భర్తీ చేయడం వల్ల అదే సంఖ్యలో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ టీచర్లకు హైస్కూల్ హెచ్ఎంగా ప్రమోషన్స్ లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# నాడు-నేడు పనులపై ఎంపీడీవో సమీక్ష



సంతకవిటి, మే 18 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గురువారం స్కూల్ ప్రాధానోపాధ్యాయులకు సమీక్షా సమావేశం జరిగింది. నాడు-నేడు పనులపై ఎంపీడీవో రఘునాథ చారి సూచించడం జరిగింది. ఏ స్కూల్ అయితే గ్రాంట్స్ వచ్చాయో ఆ స్కూల్లో త్వరలో పని ప్రారంభించాలని హెచ్ఎంలకు చెప్పడం జరిగింది. పని నాణ్యత పరిమాణంలో సక్రమంగా ఉండాలని సూచించారు. అలాగే టాయిలెట్లు ఎక్కడెక్కడ మరమ్మతులకు గురయ్యాయో స్కూలు ఓపెనింగ్ కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. తొందరగా పనిని ప్రారంభించాలన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



రామభద్రపురం, మే 18 ప్రభాతవార్త : రామభద్రపురం బైపాస్ రోడ్డు జంక్షన్‌లో వాహనాలను ముమ్మరంగా సిఐ తిరుమతరావు, ఎస్.సురేంద్ర నాయుడు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి కారు అనిన వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారని ఒడిశా నుంచి వచ్చే ప్రతి వాహనాలను పరిశీలించాలని చెప్పారన్నారు. గంజాయి, ప్రభుత్వ అనుమతి లేని ఏ వస్తువు అయినా, నిబంధనకు విరుద్ధంగా వాహనం నడిపి వారిపై తమ చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

# మీకేమీ కాదని... నేనున్నాననీ..!

## – ఆపదలో ఆదుకున్న తెలుగు యువత అధ్యక్షులు అనిల్



వీరఘట్టం, మే 18 (ప్రభాత వార్త) : మీకేమీ కాదనీ, నేనున్నానంటూ ముందుకొచ్చి ఆపదలో ఉన్న దళిత కుటుంబాన్ని ఆదుకుని తన సేవా నిరతిని నిరూపించుకున్నారు మండల తెలుగు యువత అధ్యక్షులు, యువ నాయకులు విక్రమపురం గ్రామానికి చెందిన మాచర్ల అనిల్‌బాబు. మండలంలోని ఎం.రాజపురం గ్రామానికి చెందిన యువకుడు ద్రు రాజేష్ అనకాపల్లిలో జరిగే ఎస్ఎస్‌సి సెలక్షన్‌కు వెళ్లి పరుగెడుతుండగా ఊపిరాడక గుండె ఆగి మృతి చెందాడు. ఆ వార్తను తెలుసుకుని గురువారం గ్రామానికి వెళ్లి వంట సామాగ్రి, ఇతర వస్తువులూయన కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేసి ఆసరాగా నిలిచారు. అనిల్ ఔదర్యాన్ని మెచ్చి మండల ప్రజలు ప్రత్యేకంగా కొనియాడారు. ఈయనతో పాటు గ్రామపెద్ద వాన జగన్నాధంనాయుడు, మాచర్ల మురళీకృష్ణ ఉన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



సీతంపేట, మే 18 (ప్రభాత వార్త) : ఐటీడీఎ పరిధిలోని సీతంపేట, వీరఘట్టం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. గురువారం స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి కల్పనకుమారి ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. మొత్తం 11 పోస్టులకు గాను 44మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. వీరఘట్టం ప్రాజెక్టు పరిధిలో 3 హెల్పర్ పోస్టులకు గాను 16 ధరఖాస్తులు రాగా, సీతంపేటలో 2 అంగన్వాడీ వర్కర్ పోస్టులకు 10 ధరఖాస్తులు, 4 హెల్పర్ పోస్టులకు 18 ధరఖాస్తులు వచ్చాయి. 2 మినీ అంగన్వాడీ వర్కర్ పోస్టులకు పూర్తిగా ధరఖాస్తులు రాలేదని పీఓ పేర్కొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్, డీఎంహెచ్ఓ జగన్నాధరావు, ఐసిడిఎస్ పీడీ విజయగౌరి, సీడీపీఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలకు వందనం

# గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానం

## – నేడు జిల్లా స్థాయి కార్యక్రమం – జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

విజయనగరం, మే18 (ప్రభాత వార్త) : గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో అనునిత్యం తమ పరిధిలోని ప్రజలకు అందుబాటులో వుంటూ వెలకట్టలేని సేవలు అందిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లను సేవా పురస్కారాలతో గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా వారిని ఈ ఏడాది కూడా సేవా పురస్కారాలతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రారంభిస్తుండగా జిల్లా స్థాయిలో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటున్నారు. జిల్లాలో 9,997 మంది గ్రామ, వార్డు వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ వెల్లడించారు. అత్యున్నతమైన సేవా వజ్ర పురస్కారానికి 36 మంది, సేవారత్నకు 160, సేవామిత్రకు 9801 మంది ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వజ్ర పురస్కారం కింద ఎంపికైన వారికి రూ.30 వేలు, సేవారత్న పురస్కారానికి రూ.20 వేలు, సేవామిత్ర పురస్కారానికి రూ.10 వేలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం పూర్తయిన అనంతరం అన్ని మండలాలు, మున్సిపల్ వార్డుల్లో రోజుకు రెండు సచివాలయాల పరిధిలో పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. డి.ఎల్.డి.ఓ. నిర్మలాదేవి నేతృత్వంలో జిల్లాస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుంది

## పాలకొండ ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టం, మే 18 ప్రభాతవార్త: ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని తెట్టంగి గ్రామంలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తెట్టంగి సచివాలయంను సందర్శించి అక్కడి సిబ్బంది పనితీరును, ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ బహిరంగ ప్రకటనపత్రంలో ప్రజలకిచ్చిన మామీలను 98శాతం అమలు చేసిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రజలకు తెలిపారు. అలాగే మనకు జగనన్న చేసిన మేలును మరువకుండా జగనన్నకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. తెట్టంగిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, సర్పంచ్ ప్రతినిధి అలజింగి విజయ ఏలియా, ఉపసర్పంచ్ పొట్నూరు పరిశిరాయుడు, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి చిన్నంనాయుడు, వైఎస్సార్‌సీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ అభిమానులు, వీరఘట్టం మండల ప్రభుత్వ అధికారులు, స్థానిక గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలి

## ఐటిడిఎ పీఓ కల్పనకుమారి



సీతంపేట, మే 18 ప్రభాతవార్త : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఐటిడిఎ పిఓ కల్పనకుమారి అన్నారు. గురువారం ఐటిడిఎ పరిధిలో గల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన తర్వాత అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. నాడునేడు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంలకు సూచించారు. విద్యార్థులకు రావల్సిన జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, ప్రభుత్వం నుంచి వచ్చే కిట్లు వంటి పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందేలా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీలో అలసత్వం ఉండకూడదని అన్నారు. ఈసమావేశంలో డీడీలు నగేష్, సూర్యనారాయణ, ఓఎస్డీ ఎడ్యుకేషన్ యుగంధర్, ఈఈ మురళి, ఎటీడబ్ల్యుఓలు, హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌డబ్ల్యుఓలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా

# విద్యుత్ స్తంభాలు ఎక్కితే క్రిమినల్ చర్యలు



విజయనగరం రూరల్, మే 18 (ప్రభాత వార్త) : విద్యుత్‌శాఖ అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తులు విద్యుత్ స్తంభాలు ఎక్కితే వారిపై క్రిమినల్ చర్యలు తప్ప వని ఈపీడీసీఎల్ ఎస్ఇ పి.నాగేశ్వర రావు హెచ్చరించారు. ఇటీవల కొందరు అనధికారికంగా విద్యుత్ స్తంభాలు ఎక్కి ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఆయన గురువారం పత్రికలకు విడుదల చేసిన పత్రకటనలో పేర్కొన్నారు. ఎటువటి విద్యుత్ సమస్యలు వచ్చినా విద్యుత్‌శాఖ టోల్‌ఫ్రీనెంబర్ 1912కి ఫోన్ చేయానలి కోరారు. అనుమతి లేకుండా విద్యుత్ స్తంబాలు ఎక్కి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

## చంద్రబాబు రాకతో ఎస్.కోట-విశాఖ రోడ్డును

# పసుపుమయం చేసిన తెలుగు తమ్ముళ్లు




ఎల్.కోట (ప్రభాత వార్త) : టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎస్.కోట నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకీ స్వాగతం చెప్పేందుకు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ నాయకులు కొత్తవలస, చింతల పాలెం నుంచి ఎస్.కోట వెళ్లే వరకు కటౌట్లు, జెండాలతో విశాఖ-అరకు రోడ్డు పసుపు మయం చేసారు. కొత్త వలస మండలం చింతలపాలెం నుంచి మొదలైన చంద్రబాబు రోడ్ షో కొత్తవలస ప్రధాన కూడలి నుంచి ఎల్.కోట మండల కేంద్రం గుండా సాగింది. ఈ సందర్భంగా రోడ్డు పొడవున టీడీపీ కార్యకర్తలు ప్రజలు చంద్రబాబును చూసేందుకు ఉత్సాహం చూపించారు. చబుద్రబాబు వెనుకే ఎస్.కోటలో జరిగే సభకు టీడీపీ నాయకులు ఎల్.కోట మండలం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలు దేరి వెళ్లారు. చంద్రబాబు రాకతో నియోజక వర్గంలోని టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చినట్లయ్యిందని పలువురు టీడీపీ నాయకులు తెలిపారు. ఈ రోజుతో టీడీపీలో గ్రూపులకు తెరపడి.. అందరూ కలిసి పని చేస్తూ రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తారని కొందరు నాయకులు, అశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



దత్తిరాజేరు, మే 18 ప్రభాతవార్త : మండలంలోని షికారు గంజి రోడ్డు జంక్షన్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని పెట్టడం జరిగిందని కంది రాధాకృష్ణ తెలిపారు. జాతీయ రహదారి ఆనుకుని సుమారు 8 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారని వాహనాలు ఆటోలు నిత్యం తిరుగుతూ ఉంటాయని ఉష్ణోగ్ర అధికంగా ఉండటంతో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం పెట్టడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషమని ఆటోడ్రైవర్లు అభినందించారు.

# 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' అనూహ్య స్పందన



చీపురుపల్లి, మే 18 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ నాయకులకు ప్రజలు వివరించారని చెప్పారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత తీవ్ర ఆవేదనతో ఉన్నారని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు వారి ఆవేదనను టిడిపి నాయకుల దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. ఇసుక ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో నిర్మాణరంగం కుదేలై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు అసంతృప్తి పెరిగిపోతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి టీడీపీ అధికారంలోకి రాగానే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో వైసీపీ ప్రభుత్వాన్ని ఎంత వేగంగా బంగాళాఖాతంలో కలిపేద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

# వివాహిత అనుమానాస్పదంగా మృతి



లక్కవరపుకోట, మే 18 ప్రభాతవార్త : మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్‌కి సమీపం దాసుళ్ల పాలెం వెళ్లే దారిలో ఓ లేఅవుట్‌లో వివాహిత అనుమానస్పద మృతి చెంది పడి ఉన్న ఘటన గురు వారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు మృతురాలు కళ్లేపల్లి గ్రామానికి చెందిన గోకాడ ఉమా మహేశ్వరని అని ఈమె ఎల్.కోటలో గల మహిళా సమాఖ్యలో బుక్ కీపర్‌గా పని చేస్తుందని బుధవారం ఉదయం 9 గంటలకు విజయనగరం మహిళా ప్రాంగణంలో మీటింగ్ ఉందని ఇంటి నుంచి బయలుదేరి వెళ్ళింది. రాత్రి ఏ సమయానికి రాకపోవడం సెల్ పని చేయక పోవడం తోటి ఉద్యోగులను అడుగుగా ఆమె విజయనగరం మీటింగ్‌కి రాలేదని ఎక్కడికి వెళ్లిందో తమకు తెలియదని చెప్పడంతో రాత్రి నుంచి వెదుకుతున్నామని ఉదయానికి ఇలా విగతజీవిగా మారిందని భర్త నాయుడు తెలిపినట్లు ఎస్ఐ ముకుందరావు తెలిపారు. మృతురాలిని ఉపాధి పనులకు వెళ్ళి వస్తుంగా కూలీలు గేదెల వానిపాలెంకు వెళ్ళే దారిలో గల సరస్వతిపురంలో లేఅవుట్ పొదలలో ఈమె మృతదేహాన్ని కనుగొని మాకు సమాచారం ఇచ్చారని ఎస్.ఐ ముకుందరావు తెలిపారు. మృతురాలు చనిపోయి ఉన్నా స్థితి అనుమానస్పదంగా ఉండటంతో విజయనగరం నుంచి డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో క్లూస్ టీం డాగ్‌స్క్వాడ్ వచ్చి సాక్ష్యాలను సేకరించారు. మృతిరాలి భర్త నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతిరాలిని ఎక్కడో చంపి ఇక్కడ పడవేసి నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె మృతితో కళ్లేపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చంద్రబాబుకు అపూర్వ ఆదరణ

## మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం కార్పొరేషన్, మే18 (ప్రభాత వార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అపూర్వ ప్రజాదరణ లభిస్తుందని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గానికి విచ్చేసిన చంద్రబాబు నాయుడుకు చింతలపాలెం దగ్గర పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పర్యటనకు కనీవినీ ఎరుగని రీతిలో జనం నీరాజనం పలుకుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడికి గజమాలతో స్వాగతం



కొత్తవలస, మే18 (ప్రభాత వార్త) : మండలంలో చింతలపాలెం జంక్షన్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి తీన్మార్, డీజే సౌండ్స్, మహిళల కోలాటం, భారీ స్వాగత ఏర్పాటులతో కూడిన గజమాలతో ఘన స్వాగతం పలికారు. కొత్తవలస మండలం, చింతల పాలెంలో శృంగవరపుకోట టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో చింతలపాలెం సర్పంచ్ మకేన సీతారామపాత్రుడు, నవీన్ గజమాల ఏర్పాటు చేశారు. పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి నాగార్జున, గుమ్మడి సంధ్యారాణి, కె.ప్రతిభా భారతి, మీసాల గీత, వసంత్ విహార్ అధినేత వల్లూరి జయప్రకాష్ బాబు, బొబ్బొలి చిరంజీవులు, ఆర్.పి.భంజదేవ్, విజయ నగరం జిల్లా నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులను శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారామపాత్రుడు (నవీన్), కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, కొత్తవలస మండలం టీడీపీ నాయకులు చంద్రబాబు నాయుడును కలిశారు.

## రాజాం చౌదరి బార్ అండ్ రెస్టారెంట్లో

# జగనన్న స్టిక్కర్లతో ప్రచారం



రాజాం, మే 18 (ప్రభాత వార్త) : రాజాం మెయిన్ రోడ్డులో ఉన్న చౌదరి బార్ అండ్ రెస్టారెంట్లో బీరు గ్లాసులపై జగనన్న స్టిక్కర్లు ఉండడంతో స్థానికంగా కలవరం లేపుతోంది. ఈ మధ్యకాలంలో జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను వాలంటీర్లు చేత ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారంలో భాగంగా గోడలపై అంటిస్తున్నారు. ఇప్పుడు మందు బాబు లను సైతం విడిచిపెట్టకుండా బార్ అండ్ రెస్టారెంట్లలో బీర్ బాటిల్‌పై స్టిక్కర్లు అంటించి ప్రచారం చేస్తుండడంతో ఒక్కసారిగా స్థానికంగా రాజకీయం వేడెక్కుతోంది.

# రాష్ట్ర అండర్-19 కబడ్డీ జట్ల ఎంపిక పూర్తి

## విజయంతో సత్తా చాటాలి – జిల్లా అధ్యక్షులు కౌశిక్



విజయనగరం కార్పొరేషన్, మే 18 (ప్రభాత వార్త) : ఈ నెల 20, 21 తేదీల్లో విజయ నగరంలో స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరగనున్న రాష్ట్ర పోటీలకు అండర్-19 జిల్లా బాల, బాలికలు జట్లు ఎంపిక గురువారం పూర్తయ్యింది. స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో జిల్లా జట్లును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కార్యదర్శి కాళ్ల సూరిబాబు, డివోఈఓ సురేష్ బాబు, అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి సత్తా చాటాలని కోరారు. విజయనగరం అంటే కబ్బడ్డీకి పేరు అని బాగా ఆడి ఆ పేరు నిలబడే విధంగా విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. ఎంపిక ప్రక్రియలో కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, బొమ్మన రామారావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ పాల్గొన్నారు.

## బాబు పర్యటనలో మీ సేవలు అందించి కార్యక్రమం విజయవంతం చేయండి

### రాష్ట్ర గవర సాధకార సమితి ఇంచార్జి మళ్ళ

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త



యువత తరలి రండి...అనకాపల్లి తెలుగు యువత అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా యువతను ఉద్దేశించి రాష్ట్ర గవర సాధకార సమితి ఇంచార్జి మళ్ళ సురేంద్ర పాల్గొని మాట్లాడుతూ యువత చురుకుగా ఉండి బాబు పర్యటనలో మీ సేవలు అందించి ఈ కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ ఎంఎస్ఎన్ మాట్లాడుతూ శుక్రవారం అనకాపల్లి లో జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి విచ్చేస్తున్నమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి యువత మొత్తం పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలకాలని అదేవిధంగా ప్రతి గ్రామం నుంచి జనసమీకరణ చేసే బాధ్యత గ్రామ పెద్దలతో పాటు యువత కూడా తీసుకోవాలని అని కోరారు. ఈకార్యక్రమంలో పోలారపు త్రినాథ్ క్లస్టర్ ఇంచార్జి తలారీ కాశినాయుడు, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కరణం పవన్‌కుమార్ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కరణం పనవ్‌కుమార్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చందక నర్సింగ్ కోట్ని సురేష్, కసిరెడ్డి సురేష్ సూర్య యాదవ్, జెర్రిపోతుల నూకరాజు, వరద కృష్ణ మద్దాల వెంకటేష్, కర్రి కళ్యాణ్ తెలుగు యువత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును బీచ్‌లో కలిసిన డా. ఎంఆర్ఎన్ వర్మ



విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షులు డా. యం ఆర్ యన్ వర్మ గురువారం ఉదయం బీచ్ రోడ్డులో కలిశారు. వెంకయ్యనాయుడు వాకింగ్ చేస్తుండగా కలవడం జరిగిందని వర్మ తెలిపారు. గత మూడు దశాబ్దాలకు పైగా పాత్రికేయుడుగా ఆయనతో ఉన్న పరిచయంలో ఎన్నో ప్రత్యేకతలు చూశానన్నారు. ఒక రాజకీయ నాయకుడుగా మనసున్న మంచి మనిషిగా ప్రజా సేవకునిగా దశలవారీగా ఆయన ఎదుగుదల చూసానని వర్మ అన్నారని తెలిపారు. సిద్ధాంతాలు వేరైనా వారి మాటల గారడీకి నేను సైతం ఫిదా వెంకయ్యనాయుడుని ఆరోజు చూసినా ఈ రోజు చూసినా ఒక్కటే స్పూర్తి అదే ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే తత్వం అయినది. ఆయనను కలిసిన సందర్భంగా గత స్మృతులను ఒక్కసారి గుర్తు చేసుకోవడం జరిగిందనానరు. పాత్రికేయ రంగంలో నా గురువు ఈనాడు రవి (హైదరాబాద్) నాతోపాటు ఉన్నారు. ఇద్దరం కలిసి వెంకయ్యనాయుడుతో చిరకాల గుర్తుగా ఓ ఫోటో తీసుకున్నామన్నారు.

## పోటీలలో విజేతలను అభినందించిన వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ, మే 18, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి గురువారం తన కార్యాలయంలో అభినందించారు. వీటిలో అత్యంత ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి శోభశ్రీ యుబిఏ నోడల్ అధికారి ఆచార్య జి నాగరాజు,ప్రాంతీయ సమన్వయకర్త బి పావని , డాక్టర్ సోనీ హవీల, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యజమానుల చెంతకిపోయిన మొబైల్ ఫోన్లు

### - రూ. 20 లక్షల విలువచేసే 100 ఫోన్లు రికవరీ



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

సెల్‌ఫోన్ పోతే తిరిగి దక్కించుకోవడం ఎంత కష్టమో తెలిసిందే. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వెతికిపెట్టేందుకు విశాఖ నగర పోలీసులు అందుబాటులోకి తెచ్చిన చాట్ బాట్ వెబ్ పోర్టల్ సత్ఫాలితాలని ఇస్తుంది. విశాఖలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోయిన 300 సెల్‌ఫోన్లకు గాను 100 సెల్‌ఫోన్లను రికవరీ చేసే సంబంధిత యజమానులకు అందజేశారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ నగర పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి కోసం వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల నమోదు కోసం చాట్‌బాట్ అనే వెబ్ పోర్టల్‌ను ప్రవేశపెట్టామన్నారు. తమ మొబైల్‌లను పోగొట్టుకున్న వ్యక్తులు 9490617916 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని పంపవచ్చున్నారు. అనంతరం ఫిర్యాదుదారులు ఒక సందేశాన్ని అందుకుంటారని చెప్పారు. దానిని ట్యాప్ చేస్తే వివరాలను కోరుతూ ఒక ఫారమ్ పంపబడుతుందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా పోగొట్టుకున్న మొబైల్‌ల ఫిర్యాదులను స్వీకరించడం ఈ ప్రక్రియ సులభతరం చేస్తుందని సీపీ త్రివిక్రమ వర్మ తెలిపారు. సీసీఎస్ బృందాలు సమాచారాన్ని సేకరిస్తున్నాయని, సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తున్నాయని సీపీ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేసిన 20 లక్షల విలువ చేసే 100 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం సెల్‌ఫోన్ల యజమానులకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డీసీపీలు ఆనందరెడ్డి, విద్యాసాగర్‌నాయుడు క్రైమ్స్ డీసీపీ నాగన్న, సీసీఎస్ ఎడిసిపి శ్రావణ్‌కుమార్, సీసీఎస్ సిఐ సత్యనారాయణ ఉన్నారు.

## రాబోవు ఎన్నికల్లో టీడీపీకే పట్టం-తోట రత్నం



గాజువాక, మే18, ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకే పట్టం కడతారని వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. గురువారం జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్ ప్రాంతంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. పెరిగిన ధరలతో, నిరుద్యోగంతో చాలీచాలని జీతాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రావణ రాజ్యం పోయి రామ రాజ్యం రావడానికి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. సైకో పానల పోయి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు లలిత, మణికుమారి, అన్నపూర్ణ, కావ్య, రమాకుమారి, సునీత, వీరబాబు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు పంపిణీ

గాజువాక, మే18, ప్రభాతవార్త



జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకి గురువారం వడ్లపూడి సచివాలయం వద్ద సబ్బులు పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ చేతుల మీదుగా కార్మికులకు సబ్బులు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం కొరకు పని చేసే పారిశుద్ధ్య కార్మికులు సేవలు మరిచిపోలేమని, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువలలో పూడికలు తియ్యడం వంటి అనారోగ్య వాతావరణంలో అందరి ఆరోగ్యం కోసం పనిచేస్తారని వారి బాగోగులు తప్పనిసరిగా అందరూ చూసుకోవాలని, ఎటువంటి అవసరం వచ్చిన తన వద్దకి రావాలని జగన్ అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, నాయకులు విజయరామరాజు, రాజేంద్ర, నూకరాజు, భాగ్యలక్ష్మి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల తక్షణ పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### 53వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మహారాణివీధి సచివాలయం పరిధి శివనగర్, భాస్కర్ గార్డెన్స్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 53వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలితో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబునాయుడు అండ్ కంపెనీ కలిసి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలెవరు నమ్మడం లేదని వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మాటలు మాత్రమే చెప్పేవారని



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం తన చెప్పింది చేతల్లో చేసి చూపిస్తున్నారని అన్నారు. వాళ్ళు చేసేటప్పుడు అంతా కాగితాలపై పోద్దున్న పేపర్లలో మాత్రమే ఉండేదని కానీ ఇప్పుడు జగనన్న పరిపాలనలో అంతా ప్రజలు చేతికి అందుతోందని క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 53వ ఆర్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్, డైరెక్టర్ రాయుడు శ్రీనివాసరావు, నూకరాజు 53వ వార్డు నాయకులు షేక్ బాబ్జి, హనుమంతు, జ్ఞానేష్ సుశీల, సోన్న సూర్య జయ, సుజాత, లక్ష్మీ మంగ భాస్కరరావు, శాస్త్రి సీనియర్ నాయకులు చిరంజీవి హరిపట్నాయక్ చిన్నా, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లను సమాధులు అనడానికి నోరెలా వచ్చింది?

### వైసీపీ మహిళా జోనల్ ఇంచార్జి బెందాళం పద్మావతి

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త



పేదవాళ్లకు ప్రభుత్వం ఇచ్చే భూమిని సమాధులతో పోల్చడానికి చంద్రబాబుకు నోరు ఎలా వచ్చిందని ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైసీపీ మహిళా జోనల్ ఇంచార్జి బెందాళం పద్మావతి మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం ఒక మహా యజ్ఞానానికి శ్రీకారం చుట్టారని ఆమె అన్నారు రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదని నిర్ణయించుకుని ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు 30 లక్షలకు పైగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో గల ప్రభుత్వం ఇల్లు ఇస్తున్నప్పుడు చంద్రబాబుకు కన్ను కుట్టిందని పద్మావతి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలు ఎప్పుడు బానిసలుగా మాత్రమే ఉండాలనే దురుద్దేశ్యం కలిగిన చంద్రబాబు పేదవారికి ఎట్టి పరిస్థితులలో నివాసానికి ఇల్లు ఉండరాదని కంకణం కట్టుకుని తన పెత్తందారులతో కేసులు వేయించి కోర్టులకి ఎక్కి మోకాలు అడ్డుపెట్టించారని చివరకు రాజధాని ప్రాంతంలో పేదలకు ఇల్లు కేటాయిసేత ఇక్కడి డెమాగ్రఫీ ఇమ్బ్యాలెన్స్ వస్తుందని హైకోర్టు సుప్రీంకోర్టులో కేసులు వేయించి మొట్టికాయలు తినిన సంగతి అందరికీ తెలిసిందని పద్మావతి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా పేదలకు ఇంటి కోసం సెంటు భూమి నైనా కేటాయించాడా అని సూటిగా ప్రశ్నిస్తున్నానని పద్మావతి అన్నారు. 2014 నుంచి 2019 వరకు ర్నాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలలో అర్హులైన పేదలకు ఎంతమందికి ఇల్లు ఇచ్చాడో సమాధానం చెప్పగలడా అని ఆమె ప్రశ్నించారు. పేదవాడు ఇల్లు లేకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి నివాసం ఏర్పాటు చేస్తుంటే చంద్రబాబుకు ఎందుకింత కడుపు మంటని పద్మావతి అన్నారు. ఇవన్నీ గమనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పి జననేత జగనన్న పాలనను మెచ్చి మళ్లీ జనన్ననే ముఖ్యమంత్రిని చేయడంలో ఎటువంటి సందేహం లేదని పద్మావతి అన్నారు.

## డేట్ ఫండ్‌ను విడుదల చేసిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ నేడు డెట్ ఫండ్‌ను విడుదల చేసింది. ఇది కస్టమర్లు ప్రస్తుత అధిక వడ్డీ రేట్లలో తమ పెట్టుబడులను లాక్ ఇన్ చేయడానికి దీర్ఘకాలిక సంపదను నిర్మించడానికి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది ప్రస్తుత వడ్డీ విధానం కస్టమర్లకు డెట్ ఫండ్ పెట్టాడానికిఅద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. కాన్స్టంట్ మెచ్యూరిటీ ఫండ్ జీవిత బీమా మార్కెట్లో ఇటువంటి మొదటిఫండ్ వడ్డీ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకోవడంతో వడ్డీ రేట్లలో ఏదైనా తగ్గుదల కస్టమర్లకు పెట్టుబడి ఎంపికగా రుణ సాధనాలను ఆకర్షణీయంగా చేస్తుంది రుణ సాధనాల ధరలు వడ్డీ రేట్ల మధ్య సంబంధం దీనికి కారణం వడ్డీ రేట్లు తగ్గినప్పుడు వాటి ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడి పెట్టిన వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది. కంపెనీ ఫ్లాగ్‌షిప్ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్‌తో పెట్టుబడులకు ఈ ఫండ్ అందుబాటులో ఉంది.

## ఈనెల 20న గవర్నమెంట్ డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో జాబ్ డ్రైవ్

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

విశాఖ గవర్నమెంట్ డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో విశాఖపట్నం జవహర్ నాలెడ్జ్ సెంటర్ వారు, నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20న గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలియజేశారు. ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ జాబ్ మేళలో పాల్గొంటున్న సంస్థల వివరాలు ఈ జాబ్ మేళా లో అపోలో ఫార్మసీ డెక్కన్ ఫైన్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ హెట్రో డ్రగ్స్, శ్రీరామ్‌చిట్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రుచిత అసోసియేట్స్ ఫస్ట్ సోర్స్ కంపెనీలు పాల్గొంటున్నాయి. దీనిలో ఇంటర డిగ్రీ ఈటి, డిప్లొమా బిఎస్సి, కెమిస్ట్రీ ఎం ఫార్మసీ, బి ఫార్మసీ అర్హులుగా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈజాబ్ డ్రైవ్ ఉదయం 10 గంటల నుంచి నిర్వహించబడుతుంది కళాశాల జెకెసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ తదితరులు తెలిపారు.

## చంద్రబాబునాయుడు రోడ్‌షో బహిరంగ సభ విజయవంతం చేయండి : బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, మే 18,ప్రభాతవార్త



ఈనెల 19వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు అనకాపల్లి పట్టణంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రాబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా అనకాపల్లి ప్రజానీకం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంస్థలు తెలుగు మహిళా తెలుగు రైతు తెలుగు యువత, తెలుగునాడు కార్మిక విభాగం తెలుగునాటి విద్యార్థి విభాగం బిసిఎస్సీఎస్టీ విభాగాలు బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ బాకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంల నుండి పాల్గొని రోడ్‌షోను సభను విజయవంతం చేయాలని, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. సాయంత్రం 5.30 గంటలకు అనకాపల్లి పట్టణంలో సుంకరమెట్టు జంక్షన్‌కి చేరుకుంటారని అక్కడనుండి రోడ్‌షో ప్రారంభం అవుతుందని మెయిన్‌రోడ్డు జంక్షన్ రింగ్‌రోడ్ జంక్షన్ వన్‌వే ట్రాఫిక్ జంక్షన్‌చేపల బజారు జంక్షన్ చిననాలుగు రోడ్ల జంక్షన్ శ్రీకన్యకాపరమేశ్వరి జంక్షన్ వీధి వేల్పుల వీధి జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం నెహ్రూ చౌక్ జంక్షన్‌కు చేరుకుంటారు. తదనంతరం 6.45 నిమిషాలకు భారీ బహిరంగసభ ఏర్పాటు చేశామని నాగజగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కెకెవిఎ నారాయణ రావు, ప్రధానకార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్, బోడివెంకటరావు, పార్లమెంట్‌కార్యదర్శి మళ్ల గణేస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం



గొలుగొండ మే 18, ప్రభాతవార్త

వేసవిలో ఎండ తీవ్రతలనుండి ప్రజలకు ఉపసమనంగా మండల కేంద్రంలో చలివేంద్రం పంచాయితీ అధ్వర్యంలో ఏర్పాటు చేసారు. మండల కేంద్రానికి వివిద పనులపై వచ్చే అర్జీదారులు, రైతులతో పాటు పలువురు భాటచారుకు అనుగుణంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ కసిపల్లి అప్పారావు అన్నారు. చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన పలువురికి తాగునీటిని అందించారు. మండల కేంద్రంలో చలివేంద్రం ఏంతో ఉపయెగంగా ఉంటుదని అన్నారు. ప్రతిరోజు శుద్ధిచేసిన జలాలను అదుబాటులో ఉంచాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్సి టివి రమణ,సహాయక సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## పేద తరపున పోరాటంలో జగన్ ప్రభుత్వం విజయం

5వ పేజీ తరువాయి

తేదెపా చేసిన కుట్రలు కుతంత్రాలు ఫలించలేదని అన్నారు. గత ప్రభుత్వంలో 5 లక్షల ధర నిర్ణయించే టిడ్కో ఇళ్లు నేడు రూపాయికే అని గత ప్రభుత్వం రూ.5 లక్షలు ధర నిర్ణయించే టిడ్కో ఇళ్లు నేడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయికే ఇస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు కేటగిరీల్లో టిడ్కో ఇళ్లు కేటాయిస్తున్నట్లు ఉచితంగా ఇవ్వడం లేదని, 5 లక్షల రూపాయలు చెల్లించాలని పచ్చ పార్టీ ప్రచారం చేసిన దాంట్లో వాస్తవం లేదని అన్నారు. జగనన్న ఇళ్ళు రెండు కేటగిరీల్లో అందిస్తున్నారని గ్రామల్లో 653.4 చదరపు అడుగుల అనగా 1 సెంటు విస్తీర్ణంలో పూర్తి గా ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. అదే అసలు నిజమని అన్నారు.

**పాదచారుల రహదారి భద్రతా ప్రణాళిక అమలు చేయాలి**

2021 సంవత్సరంలో 29200 మంది పాదచారుల రోడ్డు ప్రమాదంలో మరణించారని 60వేల మంది పాదచారులు గాయపడ్డారని నివేదికలు వెల్లడించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రతి పది మందిలో ఒకరు పాదచారి అన్న గణాంకాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని అన్నారు ఆందోళన కల్గిస్తున్నాయని అన్నారు పాదచారుల భద్రతా ప్రణాళిక అమలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రహదారులు డిజైన్ చేయడంలో నిర్మించడంలో అమలు చేయడంలో ప్రతి స్థాయిలో పాదచారులకు భద్రతా పరమైన సదుపాయాలు కల్పించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు

**ఉపరాష్ట్రపతి, మాజీ ప్రధానిలకు జన్మదిన శుభాకాంక్షలు:**

ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్కర్, మాజీ ప్రధాని రాజ్యసభ సభ్యులు దేవగౌడలకు ట్విట్టర వేదికగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈ ప్రముఖులు జన్మదినం సందర్భంగా విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. భగవంతుడు చక్కటి ఆరోగ్యం, సంతోషంతో దేశానికి మరింత కాలం సేవలందించేలా దీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## ట్రాఫిక్ అంశాలపై సమన్వయ సమావేశం

### -ట్రాఫిక్ రద్దీకు కారణాలపై చర్చ

### -232 సీసీటీవీ కెమెరాల మరమ్మత్తుల అవసరం ఉంది

### -విశాఖ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ అంశాలపై నగరం పోలీస్ కమిషనర్ డాక్టర్.సి.యం.త్రివిక్రమ వర్మ జీవీఎంసీ కమిషనర్ సి.యం.సాయికాంత్ వర్మ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ల తోనూ, నగర లా అండ్ ఆర్డర్. ట్రాఫిక్ అధికారులతో కలిసి గురువారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నగరంలో పలు ప్రాంతాలో ట్రాఫక్ రద్దీకు కారణమవుతున్న ఫుట్ పాత్ ఆక్రమణలు, రోడ్డు ఆక్రమణలు పై ముఖ్య కూడళ్ళలో అవసరం మేరకు ప్రకాశవంతమైన లైటింగ్స్, జీబ్రా క్రాసింగ్స్, క్యాట్ ఐయిస్ పెయింటింగ్, రోడ్ సేఫ్టీ స్టికర్స్ ఏర్పాటు వంటి పలు అంశాలను జీవీఎంసీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సిపి త్రివిక్రమ వర్మ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌రద్దా తగ్గేందుకు తీసుకోవలసిన చర్యలపై జీవీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లతోనూ చర్చించారు. నగర పోలీసు శాఖకు జీవీఎంసీ పరిధిలో ఉండే పలు అంశాలను జీవీఎంసీ కమిషనర్ కి వివరించారు. జీవీఎంసీ, ఎల్ అండ్ టీ వారితో కలిసి నగరంలో నిర్వహిస్తున్న 232 సీసీటీవీ కెమెరాల మరమ్మత్తుల అవసరం ఉందనీ, అలాగే చీకటిగా ఉండే ముఖ్య కూడళ్ళలో ప్రకాశవంతమైన లైటింగ్స్ ఏర్పాటుతో రోడ్డు ప్రమాదాలు, క్రైమ్ తగ్గే దిశగా చర్యలపై, ట్రాఫిక్ సిగ్నెల్లు, స్పీడ్ బ్రేకర్స్, సీసీటీవీ కెమెరాలు, రోడ్డు మధ్యలో బ్యారికేడింగ్ వంటి పలు అంశాలను చర్చించి, ఒక కార్యాచరణ ప్రణాళికతో పోలీసు శాఖ, జీవీఎంసీ ఇరు శాఖలూ కలిసి రానున్న నెలలలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటుగా ఇతర అంశాలను పూర్తిగా మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ఎప్పటికప్పుడు అనుసరించాలి

### -ఈవిఎం గొడౌన్లు సిద్ధం చేయాలి

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను కోరారు. గురువారం మధ్యాహ్నం అన్ని జిల్లాల డిఈఓలు, జిల్లా కలెక్టర్‌లతో వర్చువల్ విధానంలో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాడిన 13 జిల్లాలకు ఈవీయం గొడౌన్లు సిద్ధం చేయాలని అన్నారు. ఈవీఎంల సరఫరాలను జూన్ నుంచి ప్రారంభించి సెప్టెంబర్ మాసం నాటికి పూర్తిస్థాయిలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈవిఎంలపై సిబ్బందికి శిక్షణ చేపట్టాలని కలెక్టర్స్‌కు సూచించారు. ఎపిక్ కార్డుల పంపిణీ ఈఆర్ఓ నెట్ 2 పై ప్రచారం నిర్వమించాలని అన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమానికి సంబంధించి కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్ల వివరాలతో పాటు తొలగించాల్సిన ఓటర్ల వివరాలను కూడా మరోమారు పరిశీలించి జాబితాను సరిచేయాని చెప్పారు. జిల్లాల వారికి అప్పగించిన లక్ష్యాలను సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఈనెల 25లోగా తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ డా.ఎ మల్లికార్జున డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, బాస్కర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎన్నికల సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## అనిట్స్ హాస్పటల్‌లో పాము కరిచిన వ్యక్తికి అరుదైన శస్త్రచికిత్స

విశాఖపట్నం మే 18, ప్రభాతవార్త



మొల్లి బంగారయ్య అనే వ్యక్తికి ఈనెల 12న ఏడమ కాలు మీద పాము కాటు వేయడం జరిగింది. వెంటనే బంగారయ్య కుటుంబ వ్యక్తులు అనిల్‌నీరు కొండ హాస్పిటల్ క్యాస్యులిటికి తీస్కోనివచ్చారు. వచ్చినప్పుడు పాము విషం శరీరంలో నరాలకు వ్యాపించిన లక్షణాలు కనిపించాయి కలుల వాలిపోవడం, మగతగా వుండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వెంటనే విరుగుడు మందు మొదలుపెట్టాం శ్వాస తీసుకోవడంలోఇబ్బందికి కృత్రిమంగా శ్వాస అందించడం మొదలుపెట్టారు. మరుసటి రెండు రోజులు విరుగుడు మందు ఇస్తు శస్త్రచికిత్స అందించారు. 14న విషపు లక్షణాలు తగ్గుముఖం పట్టాయి. అనంతరం ఆయన అంతట ఆయన శ్వాస తీసుకోవడం మొదలుపెట్టడం వలన ఉదయం 11గంటలకు కృత్రిమ శ్వాస నిలిపివేయడం జరిగింది. ఐసియు నుంచి వార్డుకి బుధవారం నాడు ప్రస్తుత వార్డులో మార్చి ఆయన పనులు ఆయన చేసుకోగలుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఏ కృష్ణమూర్తి, హెచ్ఓడి ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడిషిన్ డాక్టర్ కె రామలక్ష్మీ,డా.పి సాయిశేఖర్, డా.ఏ శ్రీకాంత్, డా.పి విద్యాధర్, డా.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

ఆరిలోవ, మే 18, ప్రభాతవార్త



చినగదిలి మండలం సర్వే నెంబర్ 97 తోటగరువు రాధాకృష్ణకళ్యాణ మండపం ఎదురుగా ఉన్న గెడ్డను కొంత మంది అక్రమదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో గురువారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక 10వ వార్డు తోటగరువు ప్రాంతంలో అక్రమదారులు గత కొంత కాలంగా గెడ్డను అక్రమించి దర్జాగా నిర్మాణం పనులు చేస్తుండడంతో... స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాధి చేశారు. దీంతో తహశీల్ధార్ సనపల రమణయ్య ఆదేశాలు మేరకు ఆర్ఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి గురువారం కబ్జాను అడ్డుకొని నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

**అధికారులు ఆదేశాలు బేఖాతర్ ...**

చినగదిలి మండలం సర్వే నెంబర్ 55 బీటిఆర్ నగర్‌లో దర్జాగా కొండను కబ్జా చేసి భారీ ప్రొక్లైనర్స్‌తో స్థలాన్ని చదును చేసి నిర్మాణం పనులు కొనసాగిస్తుండడంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేయ్యాలని హెచ్చరించారు. అయిన అధికారులు ఆదేశాలు పక్కని పెట్టి దర్జాగా నిర్మాణ పనులు కొనసాగించడం గమనార్హం.. అయితే ఇదే స్థలంలో గత ఏడాది అప్పటి తహాశీల్ధార్ పాల్ కిరణ్ ఆదేశాలు మేరకు ఆర్ఐ ప్రవీణ్, విఆర్ఓ సత్యందొర, 17వ సచివాలయం విఆర్ఓ మౌనిక కలిసి కబ్జాను అడ్డుకుని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. విడ్డూరం ఏమిటంటే ప్రస్తుతం ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి దర్జాగా నిర్మాణ పనులు చేస్తున్న ఇప్పటి రెవెన్యూ అధికారులు మాత్రం చూసి చూడలేనట్లు వ్యవహరిస్తున్నరని, అధికారి పార్టీ ప్రజా ప్రతినిధులు అండదండలతోనే కబ్జాలు యద్ధేచ్ఛగా జరుగుతున్నాయని స్థానికులు నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములనుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**రెవెన్యూ ఆర్ఐ ప్రవీణ్ కుమార్ ...**

ఆరిలోవ ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కబ్జాలను ఉన్నతధికారులు దృష్టికి తీసుకువెళ్లామని, సర్వే నెంబర్ 97 తోటగరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నామని, అదేవిధంగా సర్వే నెంబర్ 55 బీటిఆర్ నగర్‌లో కొండతవ్వి జరుగుతున్న అక్రమనిర్మాణ పనులను నిలిపివేయాలని హెచ్చరించినట్లు తెలిపారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నేడు అనకాపల్లిలో చంద్రబాబునాయుడు పర్యటన -మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు

మునగపాక, మే 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లిలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన మునగపాకలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మునగపాక మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సుమారు 2000 మంది పాల్గొని తెలుగుదేశం పార్టీ పిలుపుతో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే మునగపాక నుండి స్వచ్ఛందంగా బయలుదేరేందుకు సిద్ధం అవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఆర్గనైజింగ్ సెక్రెటరీ దాడి ముసలినాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు ఎల్లపు శ్రావణ్ కుమార్, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ల రాజేష్, మండల బీసీ ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఒల్లిగాల సంతోష్, నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘం సాధికార సభ్యులు పెల్ల శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆడారి జనార్ధన్ రావు, మండల తెలుగు యువత ఉప అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, దొడ్డి రమేష్, పెంటకోట శ్రీరామ్ మూర్తి,వెలగా మురళి,గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,ఆడారి అబ్బాయినాయుడు, వాడ్రాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి మహా చండీ హోమం

మునగపాక, మే 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాకలో సంతబయల శ్రీ రామలింగ మూర్తి దేవస్థానము నందు మరిడి స్వామి వారి కుమారులు సాయి వంశీల ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి మహాచండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో తంపర మూల అధ్యక్షులు కాండ్రేగుల మణికంఠ, సీతారామరాజు, పెంటకోట శివ గణేష్, ఆది శివ, ధర్మరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు

మునగపాక, మే 18, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో 104 వాహనాల ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో 104 వాహనం ద్వారా వైద్య సేవలను డాక్టర్ ప్రవల్లిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రతిఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలు, వృద్ధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఆర్ దేవకాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.ఉమామహేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి రోడ్లకు మహర్దశ

### తోటాడ పంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతం

మునగపాక, మే 18, ప్రభాతవార్త



మండలంలోని తోటాడ పంచాయతీలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గవర్ల అనకాపల్లి గ్రామంలో మూడు లక్షల వ్యయంతో చేపట్టనున్న మూడు వీధి రోడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న వీధి రోడ్లకు మహర్దశ లభించింది అన్నారు. పంచాయతీ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు లేక వర్షం వచ్చినప్పుడల్లా ఇళ్ల మధ్య నీరు ఉండిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి అవసరాలను గుర్తించి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సహకారంతోనే ఇదంతా జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయండి

### బీసీలకు భీమరశెట్టి శ్రీనివాసరావు పిలుపు

మునగపాక, మే 18, ప్రభాతవార్త



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో 19న జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీలు అంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిరంతరం నేర్చుకుంటేనే అభివృద్ధి కొనసాగుతుంది : ధ్యాన గురువు సుజాత

మునగపాక, మే 18, ప్రభాతవార్త



నిరంతరం నేర్చుకున్నప్పుడే అభివృద్ధి కొన సాగుతూ ఉంటుందని ఇప్పుడైతే నేర్చుకోవడం ఆగిపోతే అప్పుడు అభివృద్ధి ఆగిపోతుందని ధ్యాన గురువు సుజాత అన్నారు. నాగులపల్లి చంద్రశేఖర్ మహేశ్వరి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో యూత్ వర్క్ షాప్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ప్రతి మనిషిలోనూ దైవం ఉందని ఒక అడుగు మనం వేస్తే విశ్వం 100 అడుగుల సహకరిస్తుంది అన్నారు. ప్రయత్నమే దేవతతో అభివృద్ధి తూస్తుందన్నారు. గణిత ఉపాధ్యాయులు ఏబీవీ మూర్తి మాట్లాడుతూ గణితం అంటే చాలామందికి భయమని కానీ గణితంతో తమాషాలు చేయవచ్చునని ఆసక్తికరంగా నేర్చుకుంటే గణితం అంత మంచి సబ్జెక్టు మరొకటి ఉండదన్నారు. నిత్యం జరిగే ప్రతి సంఘటనలోనూ గణితాన్ని అందించుకోవడం ద్వారా గణితంపైన ఆసక్తి పెంపొందించవచ్చు అన్నారు. గణితాన్ని సులువుగా నేర్చుకునే పద్ధతుల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. పోటీ పరీక్షల హాజరయ్యే విద్యార్థులకు ఈ టెక్నిక్ ద్వారానే మంచి ఫలితం సాధించవచ్చునని సూచించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కే ప్రసాద్ రావు గురజాడ అప్పారావు రచించిన దేశమంటే మట్టి కాదని ఈ దేశం అంటే మనుషులని ఆయన గేయాన్ని విద్యార్థులకు ఆలపించి విధానం గురించి వివరించారు.

## 51వ వార్డ్ టిడిపి వార్డు అధ్యక్షుడుగా సనపల కీర్తి ?

మాధవధార, మే 18, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డ్ అధ్యక్షుడిగా సనపల కీర్తిని ఎంపిక చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి స్వర్గీయ సనపల సీతారామాంజనేయులు మాజీ కార్పొరేటర్ విజయం వెనకాతల కీర్తి కుమారుడుగా ఎంతో తోడ్పాటు ఉందని తెలుగు తమ్ముళ్లు చెప్పుకుంటు న్నారు. అదేవిధంగా తెలుగుదేశం, బిజెపి పొత్తులో భాగంగా విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా ఎంపిక కావడానికి, 2019 ఎన్నికల్లో వైసిపి 151 స్థానాలు సంపాదించిన, ఉత్తర నియోజకవర్గంలో గంట శ్రీనివాసరావు గెలుపుకి సనపల కుటుంబం ఎంతో ప్రోత్సాహించి గంట విజయంలో కీలక పాత్ర పోషించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 51వ వార్డు ఎస్సీ, సామాజిక వర్గానికి కేటాయించబడింది. దీనితో భాగంగా జాన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వాస్తవానికి ఈ వార్డులో సుమారు 9000 పైగా బీసీ కాలింగ్ వర్గానికి చెందిన ఓటర్లు ఉండడం దృష్ట్యా ప్రస్తుతం ఉన్న వార్డు అధ్యక్షుని ఐరు ఆయనసనపలని ఇక్కడ బీసీ సామాజికవర్గానికి చెందిన వార్డ్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడానికి పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రయారిటీ ఇస్తున్న దృష్ట్యా తెలుగుదేశం కూడా అదే బాటలో ప్రయాణించే భాగంలో బీసీ నాయకుడైన సనపల కీర్తికి వార్డ్ అధ్యక్షుడుగా ఎంపిక చేస్తే గత అనుభవాన్ని ఉపయోగించుకుని పూర్తిగా పార్టీ విజయానికి సహాయ సహకారాలు అందిస్తారనే ఉద్దేశంతో వార్డ్ అధ్యక్షునిగా ఎంపిక చేయడానికి తెలుగుదేశం అధిష్టానం, ముఖ్యంగా ఉత్తర నియోజకవర్గ గంట శ్రీనివాసరావు, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి పల్లా శ్రీను ఒక చర్చకి వచ్చినట్లు సమాచారం.

## సాయి గణపతి ప్రాంగణ నియమకాలలో24 విద్యార్థులు ఎంపిక

ఆనందపురం, మే 18, ప్రభాతవార్త

మండలంలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియమ కాలలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు వివిధ పరీక్షలు నిర్వహించి 24 మందిని ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.మోహనరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సత్య విద్యాసంస్థలకు రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ప్రత్యేక ప్రశంస


మాధవధార, మే 18, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాల, తోట పాలెంలో గల సత్య డిగ్రీ కళాశాల, రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో గతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి విశేష ఆదరణ లభించింది. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇతరులు 150 యూనిట్ల వరకు రక్తదానం చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు సత్య డిగ్రీ కళాశాలకు, సీతం కళాశాలకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను జ్ఞాపకలను రోటరీ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్.కె.జైన్ అందజేశారు. ఇటువంటి అభినందనీయమైన మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందుకు సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావును రోటరీ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్.కె.జైన్ ప్రత్యేక ప్రశంసా పత్రం, జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ డి.బాలాజీ, సెక్రటరీ రవి, ట్రెజరర్ ఏ.ప్రవీణ్ కుమార్, సీతం కళాశాల సి.ఎస్.ఓ. కె.సత్యనారాయణ, సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, సత్య డిగ్రీ కళాశాల ఎన్.సి.సి.ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి, సత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సూరప నాయుడు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ పత్రాలకు అధికృత పత్రాలుగా ఆమోదం : ఆర్టీఓ

మాధవధార, మే 18, ప్రభాతవార్త




ఆర్.సి, లైసెన్సు కార్డులు రాష్ట్రం మొత్తం స్మార్ట్ కార్డులు పంపిణీ లేని కారణంగా ఆర్.సి, లైసెన్సుకు సంబంధించిన కార్డు ప్రింటింగు ఆగిపోయాయని ఆర్.సి.కార్డులు 10 డిసెంబర్ 2021, లైసెన్సు కార్డులు 30 నవంబర్ 2021 వరకు కార్డులు ప్రింటు చేసి స్పీడు పోస్టులో పంపడం జరిగిందని కార్డులు మరల స్టాకు వచ్చిన తర్వాత ఆర్.సి, లైసెన్సు కార్డులను ప్రింటు చేసి వారి వారి చిరునామాలకు స్పీడు పోస్టు ద్వారా పంపబడునని ఆర్టీఓ రాజారత్నం తెలిపారు. అప్పటి వరకు వెబ్ సైటు హెచ్‌టిటిపిఎస్:// ఏపిఆర్ టిఎసిటిజెన్.ఈప్రగతి.ఓఆర్‌జి/లో ఫారం 6ని ఫారం 23ని డౌన్‌లోడు చేసుకొని వాటిని అధికృత పత్రంగా వాడుకోవాలని భారత ప్రభుత్వం ఎలక్ట్రానిక్ రూపంలోని పత్రాలను అధికృత పత్రాలుగా ఆమోదించబడుతుందని నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని పోలీసు, రవాణా మొదలైన శాఖల అధికారులు తనిఖీ సమయంలో ఎలక్ట్రానిక్ రూపంలోని పత్రాలను వారికి చూపించవచ్చునని ఆయన తెలిపారు.

## ఆదర్శ కమ్యూనిష్టుగా చరిత్ర పుటలకెక్కిన మహనీయుడు

### -కమ్యూనిస్టు గాంధీగా ఆ పేరు పదిలం -నేడు పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి

వి.ఆర్.పురం, మే 18, ప్రభాతవార్త




పుచ్చలపల్లి సుందరయ్య. ఈ పేరు యావత్ భారత దేశంలో మూల మూలన పరిచయం అక్కరలేని, మరవలేని, మరుపురాని మహనీయుడి పేరు. అతనే భారత కమ్యూనిష్టు పార్టీ (మార్క్సిష్టు) సిపిఎం వ్యవస్థాపకులు, ఆదర్శ పార్లమెంట్ సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య. సుందరయ్య అసలు పేరు సుందరరామిరెడ్డి. నెల్లూరు జిల్లా, అప్పటి కొవ్వూరు తాలుకా, అలాగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంభమైన శేషమ్మ, వెంకటరామిరెడ్డి దంపతులకు 1913, మే 1న, సరిగ్గా ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే రోజు జన్మించారు. తొలుత గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తన 18వ ఏటనే జైలుకు వెళ్ళారు.

**జైలు పరిచయాలే సుందరయ్యను కమ్యూనిష్టుగా మార్చాయి........**

గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, జైలుకు వెళ్ళిన సుందరరామిరెడ్డిని జైల్లో ఉన్న సహచర కమ్యూనిష్టుల పరిచయాలు నికార్సైన కమ్యూనిష్టుగా మార్చాయి. దీంతో ఆయన కమ్యూనిష్టుగా మారి తన పేరు చివరనున్న రెడ్డి అనే కుల చిహ్నాన్ని తొలగించి, సుందరయ్యగా పేరు మార్చుకున్నారు. ఆరోజుల్లో అగ్రకులాల్లో ఉన్న కులరక్కసిని ఎదిరించారు. హరిజన, గిరిజన వర్గాలతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి, మానవులంతా ఒక్కటేనని ప్రపంచానికి చాటి చెప్పి, సుందరయ్య బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.

**హక్కులకై పోరాడి, ఆచరణలో పెట్టిన మహానుభావుడు.....**

1930 దశకంలో దళితులపై అనేక ఆంక్షలు ఉండేవి. అలాంటి రోజుల్లో సుందరయ్య బడుగు, బలహీన, దళితుల పక్షాన వారి హక్కులకై పోరాడి ఆచరణలో పెట్టించారు. పార్టీలో అంచెలంచలుగా ఎదిగిన సుందరయ్య 1936లో సిపిఎం కేంద్ర కమిటి సభ్యునిగా ఎన్నికయ్యారు. 1939లో అప్పటి ప్రభుత్వం కమ్యూనిష్టు పార్టీపై నిషేదం విధించటంతో, సుందరయ్య 1941 వరకు అజ్ఞాత జీవితం గడిపారు. 1943లో లీలను తన జీవిత భాగస్వామిగా వివాహం చేసుకున్నారు. తమ దాంపత్య జీవితం లో పిల్లలు కలిగితే స్వార్ధం ఏర్పడుతుందని భావించి, వివాహానికి ముందే భాగస్వామిని ఒప్పించి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారు. తనకు వారసత్వంగా వచ్చిన 90ఎకరాల పైచిలుకు వ్యవసాయ భూమిని దళితులకు పంచిపెట్టి నికాసైన కమ్యూనిష్టుగా నిలిచారు. కమ్యూనిష్టు పార్టీ పై పెరిగిన ఆంక్షల కారణంగా సుందరయ్య రెండవసారి 1948 నుండి 1952 వరకు అజ్ఞాత జీవితం గడిపారు.

**ఆదర్శ ప్రజా ప్రతినిధిగా సుందరయ్య ప్రస్తానం ఇలా......**

పుచ్చలపల్లి సుందరయ్య 1952లో మద్రాసు నియోజక వర్గం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1952- 1955 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యుడిగా పనిచేశారు. 1964లో కమ్యూనిష్టు పార్టీ రెండుగా చీలిపోయింది. దీంతో సుందరయ్య మరింకొంతరు అగ్రనాయకులతో కలిసి సిపిఎం పార్టీని స్థాపించి, భారత దేశంలోని అనేక రాష్ట్రల్లో సిపిఎం జవసత్వాలను నాటి చరిత్ర సృష్టించారు. సుందరయ్య స్థాపించిన సిపిఎం పార్టీ పలు రాష్ట్రల్లో అదికారం చేపట్టి, ప్రజలకు నిస్వార్ధపాలన అందించింది, ఇప్పటికి అందిస్తూనే ఉంది.

**చరిత్రలో సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్ళిన ఏకైన వ్యక్తి సుందరయ్య.......**

భారత అత్యున్నత ప్రజా ప్రతినిధుల వేదికైన, పార్లమెంట్‌లో సుందరయ్య 1978-83 మధ్య కాలంలో సిపిఎం పక్షన ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. పార్లమెంట్‌కు ప్రతి పక్ష నాయకుడి హోదాలోను సుందరయ్య సైకిల్ పైనే వెళ్ళేవారు. చరిత్రలో పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్ళిన ఏకైన పార్లమెంట్ సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య. తనలోని నిస్వార్ధం, నికాసైన తనం, నిజాయితీతో సుందరయ్య ఎందరికో ఆదర్శప్రాయుడయ్యారు. 1985 మే 19న సరిగ్గా ఇదే రోజు సుందరయ్య తన తుదిశ్వాస విడిచారు. నేడు ఆ మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతిని పురస్కరించుకొని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం! వారి నిజాయితీ, నిడాంబరత, వారి త్యాగశీలతను నేటి, రేపటి తరాలకు చాటి చెప్దాం..! నేటితరం నేతలు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో, ప్రజాసేవ చేయాలని కోరుకుందాం..!

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కోటవురట్ల, మే 18, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో సుంకుపూరు పంచాయతీలో ఉపాధి కూలీల పనితీరును స్థానిక ఏపిఎం గంగు నాయుడు పర్యవేక్షించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎండల బారి నుండి రక్షించుకోవడానికి అధికంగా నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల వంటివి తీసుకోవాలని ఉపాధి కూలీలను ఏపీఓ గంగు నాయుడు కోరారు. ఈ క్రమంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏపీవో గంగు నాయుడు పంపిణీ చేశారు. ఉపాది పనివేళలో నీరు అందుబాటులో ఉండేటట్లు చూడాలని స్థానిక విఆర్పి ప్రకాష్‌కు తెలిపారు. స్థానిక ఏఎన్ఎం మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్ల త్రాగడం వల్ల కలిగే లాభాలు గురించి ఉపాధి కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగు నాయుడుతో పాటు స్థానిక ఏఎన్ఎం, ఉపాధి మేట్లు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

ఎస్.రాయవరం, మే 18, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెను ప్రమాదం తప్పింది. గురువారం మధ్యాహ్నాం కొరుప్రోలు నుండి నక్కపల్లి మండలం చందనాడ వున్న హెటిరో పరిశ్రమకు వెళుతున్న 33 కెవి విద్యుత్ లైను క్రాష్ ఆర్మ్ విరిగిపోయి షార్ట్ అయింది. స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఇంటి ఎదుట వున్న స్థంబం వద్ద ప్రమాదం జరగడంతో చేకూరి సత్యన్నారాయణ రాజు ఇంటి వద్ద మంచం పూర్తిగా దగ్ధమయింది. ప్రక్కనే వున్న పలు ఇళ్ళలో సర్వీసు వైర్లుతో పాటు గృహోపకరణాలు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. పగలు సమయంలో ప్రమాదం జరగడంతో అంతా అప్రమత్తమయ్యారు. అదే రాత్రిళ్ళు జరిగితే పెనుప్రమాదం జరుగునని బాధితులు వాపోయారు. ఈ విషయమై పాయకరావుపేట ఏడిఈ లక్ష్మీనారాయణకు తెలియపరచగా సంబంధిత నక్కపల్లి ఏఈని పంపి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

## కార్సి తోటలో కలుపు నివారణకు చర్యలు చేపట్టండి

మాడుగుల, మే 18, ప్రభాతవార్త



చెరకు కార్సి తోటల్లో నెలకొన్న కలుపును నివారిం చడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చని అనకాపల్లి చెరకు పరిశోధన కేంద్రం డిసిసి కే లోకేశ్వర్ చెరుకు రైతులకు సూచించారు. గురువారం మాడుగుల మండలం చెరుకు కాట పరిధిలో గల వాడపాడు ఎంకే వల్లపురం గ్రామాల్లో గల చెరకు కార్సి తోటలను గోవర్ షుగర్స్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేస్తూ కార్సు తోటల్లో ఎక్కువగా కలుపు మొక్క ఆశించి ఉందని వాటి నివారణకు తగు యాజమాన్య పద్ధతులు పాటించాలని చెప్పారు ఇందుకు గాను సెంకార్,2,4 డి అనే మందులను పిచికారి చేసి కలిపి నివారణ చేపట్టాలన్నారు. ఈ మందులు చోడవరం సిడిసిలో అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే సిడిఓ రామం మాట్లాడుతూ కార్సి తోటల పట్ల అశ్రద్ధ చేయవద్దని సరియైన యజమాని పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. గత నెలలో కురిసిన వర్షాలు మూలంగా నాట్లు వేసిన చెరకు మొక్కలు సరిగ్గా నాటనందున గోవర్ ఫ్యాక్టరీలో సబ్సిడీపై అందిస్తున్న ఒంటికన్ను మొక్కలను తెచ్చుకొని ఖాళీగా ఉన్నచోట్ల నాటుకోవాలని సూచించారు. వీరుతోపాటు ఫీల్డ్ మాన్ వసాది వెంకటరమణ కూడా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఎస్.రాయవరం, మే 18, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మత్స్యకారులకు అందిస్తున్న మత్స్యకార భరోసా పథకంలో భాగంగా పదివేల రూపాయలు ఇచ్చిన సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మత్స్యకారులు కోరుప్రోలులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో అన్ని కులాలను,మతాలను సమ దృష్టితో చూస్తూ ప్రతీ ఒక్కరికి సుపరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని తెలిపారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకార కుటుంబాలకు అందించిన బీమా పరిహారం ఐదు లక్షలు వారి వారి అకౌంట్లలో జమ చేయబడ్డాయని తెలిపారు. బీమా పరిహారం అందుకున్న నక్కపల్లి మండలం బంగారయ్యపేట గ్రామానికి చెందిన యజ్జల కాంతం, ఎస్.రాయవరం మండలం కొత్త రేవ్వోలవరం గ్రామానికి చెందిన వాసపల్లి సత్యవతి ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా మత్స్యకార కమిటీ చైర్మన్ మాతా గురునాధరావు, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, మౌళిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సొసైటి అధ్యక్షులు కోవిరి రమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రామరాజు, సర్పంచులు మల్లె లోవరాజు, అప్పన్న, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, చోడిపల్లి అనురాధ, చేపల రాజు, జడ్పిటిసి గోసల కాసులమ్మ, రాష్ట్ర నాయకులు దత్తుడు బాబు రాజు, వైకాపా నాయకులు పొడగట్ల పాపారావు, అయినంపూడి మని రాజు, సీరం నరసింహమూర్తి, అల్లు రమణ, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, మల్లె లోవరాజు, ఎరుపల్లి నగేష్, మెరుగు కొర్లయ్య పాల్గొన్నారు.

## వినోద్ రాజును పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు

ఎస్.రాయవరం, మే 18, ప్రభాతవార్త



పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాజీ ఎంపిపి వినోద్ రాజును పరామర్శించారు. ఈ నెల 5న వినోద్ రాజు తల్లి అరుణమ్మ మృతి చెందారు. గురువారం పెదగుమ్ములూరు లో గల ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు వినోద్ రాజు, సోదరుడు నవీన్ రాజు లను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రాజు, పార్టీ నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర శిబిరం

చోడవరం, మే 18, ప్రభాతవార్త




బుచ్చయ్యపేట మండలం బంగారమెట్ట గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. బంగారు మెట్ట ఎంపీపీ స్కూల్లో సర్పంచ్ మెరుగు కుమారి బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్ వి ప్రసాద్ ఉచిత నేత్ర వైద్య చాలా ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. బంగారూ మెట్ట, ఎల్ బి పి అగ్రహారం, వడ్డాది, లోపూడి, ఎల్ సింగవరం గ్రామాల నుండి శిబిరానికి వచ్చిన సుమారు 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 30 మందినీ శాస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వారికి విశాఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 22 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామని మిగిలిన వాళ్ళకి ఉచిత మందులు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారి బాబురావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్యం చేయించుకోలేక అనేకమంది బాధపడుతున్నారని వారి కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు కోఆపరేటివ్ ప్రెసిడెంట్ సాయి రమేష్, యనమల వాసు, వార్డ్ నెంబర్ పర్రె రాజేష్, వైద్య సిబ్బంది కోఆర్డినేటర్ స్వాములు, సీతారాం, లీలావతి, ఫీల్డ్ అసిస్టెంట్స్ వి.భూపతి, ఎన్ సంతోషి, వి టి. అగ్గి వేసు తదితరులు పాల్గొన్నారు.

## నేటి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

చోడవరం, మే 18, ప్రభాతవార్త



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 19వ తేదీ సాయంత్రం అనకాపల్లి విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుచ్చయ్యపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం అయినా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి, ఒక్కొక్క గ్రామానికి 30 మందికి తగ్గకుండా రేపు సాయంత్రం 5గంటలకు అనకాపల్లి జంక్షన్‌లో జరిగే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా కోరారు.. కాబట్టి మండలంలో ఉన్న ఉన్న పార్టీ ముఖ్య నాయకులు, రాష్ట్ర, జిల్లా పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, ఎక్స్ ఎంపీపీలు, ఎక్స్ జడ్పిటిసిలు, ఎక్స్ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎక్స్ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తరలి వచ్చి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమానికి మరో పేరు జగనన్న పాలన

చోడవరం, మే 18, ప్రభాతవార్త



సంక్షేమానికి మారుపేరుగా అభివృద్ధికి నిలయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుందని, సీఎం జగన్ పాలన వైపు దేశమంతా చూస్తోందనీ, పేదల బాగోగుల కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారనీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం మరుపాక సచివాలయం పరిధిలో రెండో రోజు నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా గడపగడపలోప్రజా సమస్యలుపై ఆరా తీస్తూ,ప్రభుత్వ పథకాలును వివరిస్తూ,ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కారం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తెల్లవారుజామున 6గంటల నుంచి గడపగడపకు వెళ్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ,ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లలో చరిత్రలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. మహిళలు, ప్రజలు కర్పూర హారతులు పట్టి, పూల మాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ పేరొందారంటూ పలువురు ధర్మశ్రీ ఎదుట హర్షం వ్యక్తం చేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలుధర్మశ్రీకి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, మండల వైయస్సార్సీపి అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, గ్రామ సర్పంచ్ సత్తిబాబు స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో పాటు మండల కన్వీనర్ జగ్గారావు, గ్రామ సర్పంచ్ పండూరు సత్తిబాబు, పూర్వ సర్పంచ్ రావి గోవింద్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, హెల్త్ వర్కర్లు అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రాయూనివర్సిటీ ఐదవ సెమిస్టరు ఫలితాలలో శ్రీ కృష్ణా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ

భీమునిపట్నం, మే 18, ప్రభాతవార్త

బుధవారం విడుదలైన ఆంధ్రాయూనివర్సిటీ ఐదవ సెమిస్టరు ఫలితాలలో శ్రీ కృష్ణా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పి. సునీత 10 పాయంట్లకు గాను 9.43 మార్కులు సాదించి ప్రథమ స్థానం అలాగే ఉషశ్రీ 9.37 మార్కులతో ద్వితీయ స్థానం సాదించారు. 9 పాయంట్లు పైగా 12 మంది,8 పాయంట్లు కు పైగా 62 మంది సాదించారు. కళాశాలలో 90 శాతం ఉత్తీర్ణత సాధించాగా బి. కామ్ లో 39 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ బి.నర్సింగారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చలం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన జిల్లా బోర్డు సమావేశం

పీఎం పాలెం, మే 18, ప్రభాతవార్త



కేజీహెచ్ కింగ్ జార్జ్ ఆస్పత్రి పిల్లల విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ వారి సమావేశం మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు అధ్యక్షతన సరిగసి అంటే అద్దె గర్భము, జిల్లా బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు కమిటీ సభ్యులు అందరూ కూడా అటెండ్ అవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు అధ్యక్షతన గైనకాలజీ హెచ్ ఓ డి, మెంబర్ డాక్టర్ సంజయ్, పిల్లల విభాగం అధిపతి డాక్టర్ చక్రవర్తి హెచ్ఓడి, మెంబర్ ఈ కమిటీ మీటింగ్ జరిగింది. రమేష్ లీగల్ అడ్వైజర్, బి.నాగేశ్వరావు డెమో, డాక్టర్ బి ఉమావతి ఉమెన్ హెల్త్ ఆఫీసర్, ఈ సమావేశంలో ముగ్గురు కుటుంబ సభ్యులకు వారి రిపోర్టులను అన్ని పరిశీలించి అద్దెగర్భం అనగా సరిగసికి ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశం నందు మానిటరింగ్ కన్సల్టెంట్ కే శివాజీ, నాగభూషణం ఎంపీహెచ్వో పాలొన్నారు.

# రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ దోపిడీ కొనసాగుతోంది

## ఏవరో రాయి వేస్తే దానిపై టెంకాయకొట్టే జగన్‌రెడ్డి అభివృద్ధి ఎక్కడ?

## శిలాఫలకాలను పేర్లు మార్చినంత మాత్రాన అభివృద్ధి అంటారా?

## రాయలసీమ ప్రాజెక్టులను సంరక్షిస్తాం

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 18, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో యువగళం పాదయాత్ర రసవత్తరంగా ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గురువారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని కానాల, రైతునగరం, జూలేపల్లె, పసురపాడు గ్రామాల మీదుగా తేళ్ళపూరి రాయపాడు గ్రామాల్లో నారా లోకేష్‌కు టిడిపి కార్యకర్తలు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అశేష ప్రజానీకం స్వాగత దోరణి పలికి రోడ్ల వెంబడి పూలవర్షం కురిపించారు. కానాల గ్రామంలో టిడిపి ప్రభుత్వంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు రూ.5 కోట్ల రూపాయలతో ఈప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన శిలాఫలకం వద్ద నిలబడి రోడ్ల దృశ్యాలను సెల్ఫీ రూపంలో చూపించి జగన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. అభివృద్ధి అంటే ఇలా ఉండాలి కానీ ఒకరు చేసిన అభివృద్దిని శిలాఫలకాలు మార్చి పేరుమార్చుకున్నంత మాత్రాన దాన్ని అభివృద్ధి అనరు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. కానాల గ్రామంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 3 వేల మంది రైతులు కానాల, గోస్పాడు, ఎం కృష్ణాపురం, జిల్లెల, జూలేపల్లె తదితర గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రశ్నలు సంధించారు. లోకేష్ సమాధానాలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ



రసాయనిక ఎరువుల వల్ల ఈప్రాంతంలో భూమి నిస్సారవంతమయిపోతుందని సేంద్రీయ వ్యవసాయంపై ఈప్రభుత్వం వస్తే ఏమిచేస్తుందని రైతు ప్రశ్నించారు. అనంతరం రాయలసీమలో ఉన్న ప్రాజెక్టుల గురించి ఎం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి సుదీర్ఘంగా సమస్యను వివరించారు. సార్ ఈప్రాంతంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వద్ద బ్రిడ్జి కడితే ఈప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని రాయలసీమలో జరుగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా వివరించారు. నారా లోకేష్ మాట్లాడుతూ మీరు సార్ అని అనవద్దని మనువడా అను లేదా లోకేష్ అని పిలువు అని చెప్పడంతో ఆప్రాంతమంతా నవ్వుల వర్షం కురిసింది. రాలయసీమ ప్రాంతాన్ని టిడిపి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఈప్రాంత సమస్యలన్ని పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. నంద్యాల్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పాపై ఘాటు వ్యాఖ్యాలు చేశారు. మూడువేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్‌గా చేసి పేద రైతుల పొలాలను నాశనం చేశారని ఎమ్మెల్యే, ఎంపీ పొలాలు సేఫ్ జోన్‌లో ఉండేవిధంగా చేసుకోవడం వారి అంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. లక్షకోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన అవినీతి అనకుండా తాను ఒక పేదవాడిని అని అంటున్నారంటూ జగన్‌రెడ్డిపై సెటైర్లు వేశారు. జగన్‌రెడ్డి నీ గుగూల్‌మ్యాప్‌చూసి చెప్పు నీవు అధికారంలోకి వచ్చిన 2019 వరకు నీ తాడేపల్లి ప్యాలెస్ వద్ద అమరారెడ్డి కాలనీ అని ఒకకాలనీ ఉండేది సుమారు 1000 పేద కుటుంబాలు అక్కడ నివసించేవి నువ్వు అధికారంలోకి రాగానే నీ తాడేపల్లి ప్యాలెస్‌కు రాజమార్గం కావాలని చెప్పి ఆ పేదల కాలనీని రాత్రికి రాత్రి మాయం చేసింది నిజం కాదా చెప్పు జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. నువ్వు అబద్దం చెబుతావని తాజా గుగూల్‌మ్యాప్ కూడ చూపిస్తున్నా ఆ కాలనీ ఏమైందో నువ్వు చెప్పగలవా అంటూ నీవు పేదల గురించి మాట్లాడతావా నీకు అర్హత ఉందా అంటూ నిప్పులు చెరిగారు. యాతం ఫంక్షన్‌హాల్ నుంచి 103వ రోజు యవగళం పాదయాత్ర పూర్తిచేసుకున్న 1300 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న నారా లోకేష్ మజలికి గుర్తుగా శంకుస్థాపన రాయిని ప్రారంభించారు.

# సిద్దేశ్వరం అలుగుతో సీమకు వెలుగు

## బొజ్జా దశరథరామిరెడ్డి - రాయలసీమ సాగునీటి సాధన సమితి

**అనంతపురం, మే 18 ప్రభాతవార్త బ్యూరో** సిద్దేశ్వరం అలుగు నిర్మాణంతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు శాశ్వత నీటి పరిష్కారం లభిస్తుందని సీమ జలసమస్యల సమాలోచనలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. కృష్ణానది నుంచి వృథాగా సముద్రం పాలవుతున్న జలాలను ఎల్లవేళలా సీమ అవసరాల వినియోగానికి సిద్దేశ్వరం అలుగు అండగా నిలుస్తుందన్నారు. మే 31న సిద్దేశ్వరం జల జాగరణ దీక్షను జయప్రదం చేయాలని కోరారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురువారం వేమన అధ్యక్షతన, అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి అధ్యక్షతన కొనసాగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ.. కర్ణాటకలో అప్పర్ తుంగ ప్రాజెక్టు స్ఫూర్తితో తుంగభద్ర నదీ జలాలను పూర్తి స్థాయిలో కరువు ప్రాంతాల వినియోగానికి ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. కర్నూలులో కృష్ణా బోర్డుఏర్పాటు , హంద్రీనీవా ఆయకట్టు సాగునీరు, చెరువుల అభివృద్ధి వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అమరనాథరెడ్డి, రాయలసీమ విద్యా వంతుల వేదిక రాజశేఖర్‌రెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి కెవి.రమణ, అనంత హక్కుల పోరాట సమితి రాహుల్, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, బయపురెడ్డి,నిరుద్యోగ పోరాట నాయకులు రామన్నకవులు షేక్ కంబదూరు నబీ రసూల్, రియాజ్ అహ్మద్, నాగశేషారెడ్డి, లోకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో 26న పేదలకు ఇళ్లస్థలాల పట్టాలను పంపిణీ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం వైఎస్ జగన్ ఈ నెల 26న పర్యటించనున్నారు.ఆర్-5 జోన్ పరిధిలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్దలాలను ఆయన పంపిణీ చేయనున్నారు.అధికార వర్గాల నుంచి లబించిన సమాచారాన్ని అనుసరించి 26న అమరావతి పరిధిలోని గ్రామాల్లో సీఎం జగన్ పర్యటిస్తారు.అక్కడ జరిగే బహిరంగ సభలో పేదలకు ఇళ్ళ స్దలాల పట్టాల పంపిణీ చేస్తారు.ఆ సభలో ఆయన ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే సభా ప్రాంగణాన్ని ఆయన కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ ఇప్పటికే పరిశీలించారు.సభ ఏర్పాట్లుకు సంబంధించి ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.వెంకటపాలెం సీడ యాక్సెస్ రోడ్డు పక్కన వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా సుమారు 20 ఎకరాల ఖాళీ ప్రదేశాన్ని రఘురామ్ పరిశీలించారు.తొలుత ఎర్రబాలెంలో పట్టాలకు సంబంధించిన స్దలాన్ని పరిశీలించినా,అనువుగా లేకపోవడంతో ఈ ప్రాంతాన్ని ఖరారు చేసారు.ఈ సభా వేదికా ముఖ్యమంత్రి జగన్ అమరావతిలో పేదలకు ఇంటి స్దలాలను పంపిణీ చేయనున్నారు.బహిరంగ సభలో అనేక కీలకాంశాలపై సీఎం జగన్ ప్రసంగిస్తారు.అమరావతి అభివృద్ధికి తాను ఎటువంటి ప్రణాళికలు.అక్కడకు వస్తున్న ప్రాజెక్టుల గురించి వివరిస్తారు,అమరావతిలో ఆర్-5జోన్ పరిధిలో ఇళ్ళ స్దలాలను కేటాయించడానికి ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. పేదలకు ఇళ్ళ స్దలాల ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అమరావతి ఉద్యమకారులు కొందరు ఉభయకోర్టుల్లోను స్టే కోసం వెళ్ళి భంగపడ్డారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్దలాలు ఇస్తామంటే, వద్దని ఎలా చెబుతామని న్యాయస్దానాలు ప్రశ్నించాయి. ఈ క్రమంలో పేదలకు ఇళ్ళ స్దలాల పంపిణీ ప్రభుత్వం సన్నద్దమవుతుంది.వాస్తవానికి ఇళ్ళ స్దలాల పంపిణీ తొలుత నేడు నిర్వహించాలని భావించినా,అనంతర పరిణామాల్లో ఈ నెల 26నే చేయాలని నిర్ణయించారు.

### నేడు విజయవాడకు సీఎం జగన్

సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేయడంలో కీలకపాత్రను నిర్వహిస్తున్న గ్రామ,వార్డు సచివాలయాల వాలంటీర్లును ఏపీ ప్రభుత్వం సత్కరిస్తోంది.అందులో భాగంగా ఈ నెల19న విజయవాడలో రాష్ట్ర స్ధాయిలో ఎంపిక చేసిన గ్రామ/వార్డు సచివాలయా వాలంటీర్లు సత్కరిస్తోంది.సేవామిత్ర,సేవా రత్న,సేవా వజ్ర అవార్డులను ఇస్తోంది.,ఇందుకుగాను“వాలంటీర్లుకు వందనం” పేరిట నగరంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొంటారు.ఈ కార్యక్రమం నగరంలోని ఎవన్ కన్వెన్షన్ హాలులో జరుగుతుంది.తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి ఉదయమే సీఎం జగన్ బయలు దేరి కన్వెన్షన్ హాలుకు చేరుకుంటారు.వాలంటీర్లుకు అవార్డులు అందించిన తరువాత తిరిగి తాడేపల్లి వెళ్తారు

ఫైల్డ్‌బై:ఘంటా విజయకుమార్, ప్రభాతవార్తప్రతినిధి,వార్త,విజయవాడ

# రాష్ట్ర హైకోర్టులో స్వల్పఅగ్నిప్రమాదం

**హైదరాబాద్ (చార్మినార్), మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన గురువారం సాయంత్రం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ కథనం ప్రకారం.....గురువారం సాయంత్రం హైకోర్టు ఉద్యోగులు,సిబ్బంది విధులు ముగించుకుని కార్యాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లి పోయారు.

రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల హైకోర్టు భవనంలోని రెండవ అంతస్థులో స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో హైకోర్టు సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక శాఖ అధికారులుకు ఈ విషయాన్ని తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది భవనంలోని రెండవ అంతస్తులో చెల రేగిన మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ అగ్ని ప్రమాదంలో ఒక సిస్టంతో పాటు కొన్ని ఫైళ్లు కాలి పోయాయి.కాగా స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,ఇన్‌స్పెక్టర్ గురునాయుడు సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.



# విశాఖపై మత్తు పడగ!

## ఖరగ్పూర్ నుంచి విశాఖకు మత్తు ఇంజెక్షన్లు - పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాలతో రంగంలోకి ఎస్ఈబి, టాస్క్‌ఫోర్స్ - డ్రగ్స్ రవాణా, విక్రయాలపై నిఘా - సీతమ్మధార, పిఎంపాలెం, అల్లిపురం ప్రాంతాల్లో దాడులు - 8 మంది డ్రగ్ పెడ్లర్స్ అరెస్ట్- 7 వేల పెంటజోసిన్, లాక్టేట్ ఇంజక్షన్లు, 42 కేజీల గంజాయి, 8 సెల్‌పోన్లు, రూ. 7వేలు స్వాధీనం

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త):** భవిష్యత్‌కు పునాది వేసుకోవాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతూ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు. మత్తుకు బానిసవుతూ చెడుమార్గం వైపు వెళ్తున్నారు. ఆ తరహా యువత అవసరాన్ని ఆసరా చేసుకొని కొందరు మాత్రలు, ఇంజక్షన్ల రూపాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ నగరంలో డ్రగ్స్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. గురువారం విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ డీసీపీలు ఆనందరెడ్డి, విద్యాసాగర్ నాయుడు, నాగన్నలతో కలిసి వివరాలను వెల్లడించారు. రైల్వే క్వార్టర్స్‌లో ముగ్గురు అరెస్ట్ వెస్ట్‌బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో మత్తు ఇంజెక్షన్లు తక్కువ ధరకు కొనుగోలు చేసే విశాఖ నగరంలోని యువతకు అమ్ముతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసలు అల్లిపురం ప్రాంతంలో నిఘా వేశారు. ఈమేరకు అల్లిపురం రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న కల్లా హరి పద్మ రాఘవరావు అలియాస్ భీమిలి హరి, పబ్బితి రవి, కాటా చిరంజీవి అనే డ్రాగ్ పెడ్లర్స్‌ను అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి 2100 పెంటజోసిస్ లాక్టేట్ ఇంజెక్షన్లు, 21 కేజీల గంజాయి, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న పితాని అప్పలరాజు అలియాస్ చిన్ని, పితాని రవి, శ్యామ్, వానపల్లి జగదీష్‌లను అరెస్ట్ చేయాల్సి ఉంది. బీమ్లా కందేవాల అనే వ్యక్తి నుంచి ఒక ఇంజెక్షన్ బాక్స్‌ను రూ. 2500లకు కొని ఒక్కో ఇంజక్షన్‌ను రూ. 250 నుంచి రూ. 300 వరకు విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అల్లిపురంలో ముగ్గురు అరెస్ట్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లిపురం ప్రాంతంలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం నిఘా వేసి సాయి సరస్వతి లాడ్జి దగ్గర, అల్లిపురం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈమేరకు డ్రగ్స్ విక్రయిస్తున్న బోద శ్రీను అలియాస్ లారా, బోధ లక్ష్మి, గొల్ల వెంకటసాయిలను అదుపులోకి తీసుకొని వారి నుంచి 2050 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, 21 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 7 వేలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ఖరగ్పూర్‌కి చెందిన దుర్గప్రసాద్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది. సీతమ్మధార, పిఎంపాలెంలో ఇద్దరు అరెస్ట్ ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే ఇంజక్షన్లను అనధికారికంగా కొందరు డ్రగ్స్ పెడ్లర్స్ విక్రయాలు జరుపుతున్నట్టు సమాచారం అందుకొన్న స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సీతమ్మధార పెందుర్తి ఎస్ఈబి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిఘా పెట్టారు. ఈమేరకు కనకపు వీధి, సీతమ్మధారలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న పాత నేరస్తుడు వెస్ట్ బెంగాల్, ఖరగ్పూర్‌కు చెందిన గుంటు ఉమా మహేష్‌ను అదుపులోకి తీసుకొని 3000 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న ఖరగ్పూర్‌కు చెందిన బిమల్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది. పిఎంపాలెం, మధురవాడ ప్రాంతంలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న బెవర వెంకటేష్‌ను అరెస్ట్ చేసి అతని నుంచి 100 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులు ఖరగ్పూర్ నుంచి తక్కువ ధరకు ఇంజెక్షన్లను కొనుగోలు చేసుకొని ఒక్కో ఇంజెక్షన్ రూ. 300లకు విక్రయిస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. అలాగే డ్రగ్స్‌కు అలవాటుకు పడిన 15 మందికి మార్పు కార్యక్రమం ద్వారా కౌన్సెలింగ్ చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

శస్త్రచికిత్సలు చేసే సమయంలో ఉపయోగించే డ్రగ్‌మత్తు పదార్థాలకు మనిషి ఒక్కసారి అలవాటు పడితే ఆ అలవాటు నుంచి దూరం కావడం అసాధ్యం. ఆ మత్తుకు బానిస కావాల్సిందే. కేవలం మత్తును ఆస్వాధించడం కోసం ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే కొన్ని రకాల ఇంజక్షన్లను అధికారికంగా ఉపయోగిస్తునట్టు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. ఆ విధమైన డ్రగ్స్‌కి అలవాటు పడిన యులత అవసరాలను ఆసరాగా తీసుకుని డ్రగ్ పెడలర్స్ అనధికారికంగా ఖరగ్పూర్ నుంచి మత్తు ఇంజెక్షన్లను రవాణా జరిపి విశాఖలో యువతకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ విధమైన మత్తు అలవాటు ప్రమాదకరమని అన్నారు.

డోసు ఎక్కువైతే ప్రాణాలు పోయే అవకాశం ఉన్నాదని అలాగే లేని పోనీ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున మత్తు ఇంజెక్షన్లకు అలవాటు పడొద్దని సూచించారు.

# మత్స్యకార సంఘ నేతలతో చంద్రబాబు భేటీ

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త** విశాఖలో మత్స్యకారులు, మత్స్యకారులు సంఘం నాయకులతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తిక్కవారిపాలెం ఎంపిటీసీ, వైసీపీ నేతలు చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అన్ని వర్గాలను దెబ్బతీసిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి అని అన్నారు. సముద్రంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులకు డెత్ సర్టిఫికేట్ సకాలంలో అందిస్తామని తెలిపారు. మత్స్యకారుడిని అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం టీడీపీ అని తెలిపారు. ఈ ప్రభుత్వ హాయాంలో మత్స్యకారులకు రూ. 10,000 తప్ప ఏదైనా ఇచ్చారా అని ప్రశ్నించారు.

ముద్దులు పెట్టి తల నిమిరిన జగన్ ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపును సహించలేని చంద్రబాబు : మంత్రి మేరుగ నాగార్జున

**విజయవాడ, మే18,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో పేదలకు ఇళ్ల స్దలాల కేటాయింపును విపక్షనేత చంద్రబాబు ఏ మాత్రం తట్టుకోలేక పోతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున వ్యాఖ్యానించారు.పేదలకు ఇచ్చిన స్దలాల్లో సమాధులు కట్టుకోవాలంటూ అత్యంత హీనభావంతో మాట్లాడారన్నారు.అమరావతిలో పేదలకు ఇళ్ళ స్దలాలు ఇస్తే సమాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు అనుచరణగణంతో మాట్లాడించేరాన్నారు.ఎస్సీ.ఎస్టీ,బీసీ, అగ్రవర్ణ పేదలకు ఇచ్చే స్దలాలు.ఇళ్ళు సమాధులా అని ప్రశ్నించారు.టీడీపీ హయంలో పేదలకు రెండు సెంట్ల ఇళ్ళ స్దలము ఇచ్చామని కోతలు కోస్తున్నాడన్నారు.ఆయన తన హయంలో ఎంతమంది పేదలకు ఇళ్ళు కట్టించి ఇచ్చాడన్నారు.చంద్రబాబు, ఫ్యూడల్ భావజాలంలో మార్పు రాలేదన్నారు.సీఎం జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు.ఈ విషయాన్ని తాము ధైర్యంగా చెప్పగలమన్నారు.చంద్రబాబు దమ్ముకు,ధైర్యం ఉంటే,సిగ్గుంటే తాను ఫ్యూడల్ వ్యవస్దకు ,పెత్తందారులకు బానిస అన్నారు.చంద్రబాబు పార్టీని వచ్చే ఎన్నికల్లో సమాధి చేయాలన్నారు.చంద్రబాబు మాటలు నమ్మితే ఎటువంటి పరిస్దితులను గతంలో ఎదుర్కొన్నారో



ఎస్సీ.ఎస్టీ.బీసీ,మైనార్టీ నాయకులకు తెలుసునన్నారు.సీఎం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాడన్నారు.టీడీపీ అభివృద్ధి నిరోధక పార్టీ అన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సిగ్గమాలిన తనంతో మాట్లాడుతున్నాడన్నారు.ఈ పెత్తందారులకు పేదలకు గట్టిగా బుద్ది చెబుతారన్నారు.ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టులో పేదలకు అనుకూలరీతిలో తీర్పు రావడాన్ని చంద్రబాబు తట్టుకోలేక పోయాడన్నారు.ఈ నిజాన్ని రాయడానికి మనస్సు ఇచ్చగించని చంద్రబాబు అనుకూల మీడియా దొంక తిరుగుడురాతలు రాసిందన్నారు.

# రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన పరిమళ

## - బాధ్యులపై కఠిన చర్యలు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త** స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుల, నిర్వాకం, నిర్లక్ష్యంలతోనే పరిమళ మృతి చెందినట్లు విచారణలో తేలితే, సదరు వైద్యసిబ్బందిపై చట్టపరంగా కఠిన చర్యలు, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం దేవరపల్లిగ్రామానికి చెందిన యన్.శివకుమార్, తన భార్య పరిమళ గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రి వైద్యుల నిర్వాకం, నిర్లక్ష్యంలతోనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విఫలమై మృతి చెందినట్లు అతను గురువారం తన బంధువులు, ఇద్దరు చిన్నారులైన నిరుపం కుమార్, గీతికలతో కలిసి వచిచ డిఆర్ఎం రమణారెడ్డిని కలిసి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన భార్య పరిమళకు స్థానిక రైల్వే ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలనే నిర్ణయంతో ఈ నెల 8న స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అడ్మిట్ చేయించగా, 09న మంగళవారం ఉదయం 8:30 గంటలకు ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసి థియేటర్‌లో తీసుకెళ్లి అయితే 10:30 గంటల ప్రాంతంలో మత్తు మందు వైద్యుడు అనెస్థిషిస్ట్ డాక్టర్, నాగరాజు తన భార్య పరిమళ గుండె నిలిచిపోయిందని (పనిచేయడం లేదని) చెప్పారని ఆయన డిఆర్ఎంకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో ఐసియుకు తరలించి సాయంత్రం 7:30 గంటలకు మెరుగైన వైద్యం కోసం, అనంతపురం, కర్నూలులో ఎక్కడైనా రెఫర్ చేస్తాం తీసుకెళ్లమని వైద్యులు చెప్పడంతో తాము కర్నూలు మెడికోవర్ ఆసుపత్రికి రెఫర్ చేయమని సూచించామని, అంబులెన్స్‌లో తీసుకెళ్తున్న సమయంలో తన భార్య పరిమళకు ఊపిరి ఆడక పోవడాన్ని గమనించిన వైద్య బృందం 05 నిమిషాల వ్యవధిలో అంబులెన్స్‌ను రైల్వే ఆసుపత్రికి వెనక్కి మళ్లించి తన భార్య పరిమళకు తీవ్ర స్థాయిలో వచ్చిన గుండెపోటు కారణం మృతి చెందినట్లు వెల్లడించి మృతదేహాన్ని అప్పగించారని బాధితుడు డిఆర్ఎంకు వివరించారు. తన భార్య పరిమళ కేవలం ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలోపం, నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున తన భార్య పరిమళ మృతిపై సమగ్ర విచారణ జరిపి, పోస్ట్‌మాస్టం నిర్వహించి బాధ్యులపై తగు కఠిన, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిఆర్ఎం రమణారెడ్డిని విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో 20 వేల మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** సమీప భవిష్యత్తులో వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దాదాపు 20వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలున్నాయని, అందులో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న రెండు వేల మంది మందికి తక్షణమే జీవోనపాధులు లభించనున్నాయని, వీటిని దశల వారీగా ఈ యేడాది అక్టోబరులోగా అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. సచివాలయంలోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులు, టెక్స్‌టైల్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. కొత్తగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన మెగా టెక్స్‌టైల్ పార్కులో అనేక కంపెనీలు వచ్చాయని, ఆయా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయన్నారు. ఇప్పటికే ఆయా కంపెనీలు ప్రాథమిక స్థాయిలో తమకు అవసరమైన ఉద్యోగులను నియమించుకున్నాయి, మరికొంత మందికి ఉపాధి కల్పించాయన్నారు. అయితే కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిసి, పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇప్పటికే రెండు విడుతలుగా వెయ్యిమందికి శిక్షణ పూర్తిచేసి, మరో రెండు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెపెన్టంబరు నాటికల్లా ఈ శిక్షణ పూర్తిచేస్తామన్నారు. అక్టోబరు నెలకల్లా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వాళ్లలో అర్హులైన వాళ్లకు వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దశల వారీగా ఉద్యోగావకాశాలు లభించే విధంగా చేస్తామన్నారు.

కాగా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్ వంటి ఆర్డర్లు కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు అప్పగించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలకు లేఖలు రాస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్ టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేశం, వరంగల్‌లోని టెక్స్ కంపెనీ ప్రతినిధి మనోకుమార్ యంగ్‌వన్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### త్వరలోనే కొడకండ్ల మినీ టెక్‌సటైల్ పార్కుకు శంకుస్థాపన

సిఎం కెసిఆర్ ఇచ్చిన హామి మేరకు మంత్రి కెటిఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలో కొడకండ్ల ఏర్పాటు చేయనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. సిరిసిల్లా మోడల్‌లో గ్రౌండింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికా రులను ఆదేశించారు. ఈమేరకు టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్, టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేష్, కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూధన్, సిందే రామోజీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొడకండ్ల చుట్టూ ప్రాంతాలలో అధికంగా ఉండి, ముంబై, భీవడి, సూరత్ వంటి ప్రాతాలకు వలస పోతున్నారన్నారు.

# 50 శాతం తగ్గిన ఎల్ఐసి న్యూబిజినెస్

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా న్యూ బిజినెస్ 50 శాతానికి తగ్గింది. ఏప్రిల్ 2023లో అంతకు ముందు ఏడాది అదే నెలతో న్యూ బిజినెస్ ప్రీమియంను పోలిస్తే 50.41 శాతం తగ్గిపోయి 5,810.10 కోట్ల రూపాయలకు చేరింది. గ్రూప్ సింగిల్ ప్రీమియం భారీగా తగ్గిపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మొత్తం జీవిత బీమా రంగం పొందిన న్యూ బిజినెస్ ప్రీమియం 30 శాతం తగ్గిపోయింది. అయితే ఇదే సమయంలో ప్రైవేటు రంగంలోని జీవిత బీమా కంపెనీలు మాత్రం 8.5 శాతం గ్రోత్ రేటును రికార్డు చేయడం విశేషం. 2023-24 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో 5 లక్షల రూపాయలకు మించిన ఇన్స్యూరెన్స్ ప్రీమియంపై పన్ను విధించే నిర్ణయం తీసుకోవడం జీవిత బీమా రంగంపై పెద్ద ఎత్తున ప్రభావం చూపిస్తోందని బీమా రంగ పరిశీలకులు భావిస్తున్నారు.

# 25 క్వింటాళ్లే కొంటాం

## మొక్కజొన్న కొనుగోళ్లకు కండిషన్

## 50 లక్షల క్వింటాలపై అయోమయం

## ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిలా తయారయింది మొక్కజొన్న రైతుల పరిస్థితి. అకాల వర్షాల దెబ్బకు తట్టుకుని అధిక దిగుబడులే సాధించమే రైతులకు శాపమవుతోంది. కొనుగోలు కేంద్రాల వద్ద మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురు చూడాల్సి పరిస్థితితో కొట్టుమిట్టాడుతున్న రైతులకు అధికారుల నిబంధనలు పెద్ద సమస్యను తెచ్చిపెడుతున్నాయి. మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అధికారులు పెడుతున్న నిబంధనలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎంత పండించినా 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు నిబంధనలు పెడుతుండటంతో మిగిలిన మొక్కజొన్నను ఏం చేయాలనేదానిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే ఇష్టానుసారంగా ధరలు పెట్టి రైతులను దోపిడీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నిబంధనల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా వాటి నిర్వహణ లోపాలు మాత్రం కొట్టొచ్చినట్టు కనిప్పిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజనులో 6,48,446 ఎకరాల్లో రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. ఇది గత ఏడాది కంటే దాదాపు లక్ష ఎకరాలు ఎక్కువ. గత ఏడాది యాసంగి సీజనులో 5,49,334 ఎకరాల్లో సాగైంది. ఎకరానికి దాదాపు 40 క్వింటాళ్లకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల క్వింటాళ్ల మేర మొక్కజొన్న దిగుబడి వచ్చింది. అయితే అధికారులు పెడుతున్న నిబంధనల ప్రకారం దాదాపు 50 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న రైతుల వద్ద మిగిలిపోనుంది. దీంతో మిగిలిన మొక్కజొన్న పరిస్థితి ఏమి చేయాలనే దానిపై వారిలో అయోమయం నెలకొంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 90,709 ఎకరాల్లో మొక్కజొన్నను సాగైంది. అలాగే నిర్మల్ జిల్లాలో 86,393 ఎకరాలు, వరంగల్ రూరల్ జిల్లాలో 80,933 ఎకరాలు, వరంగల్ అర్బన్ జల్లాలో 45,220 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 44,751 ఎకరాలు, గద్వాల్ జిల్లాలో 32,504 ఎకరాలు, కామారెడ్డి జిల్లాలో 34,581 ఎకరాలో మొక్కజొన్నను అధికంగా రైతులు సాగు చేశారు. ఇక హన్మకొండ జిల్లా పరకాల డివిజన్ వ్యాప్తంగా ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. అకాల వర్షాల దెబ్బకు పోను మిగిలిన పంట దిగుబడి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ అమ్ముకోవాలంటే 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకులు తేల్చిచెబుతున్నారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పంటకు తమకు సంబంధం లేదని, ప్రభుత్వం నుండి మాకు 26 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు వచ్చాయని చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రేక్షకులకు థాంక్స్: 'వ్యవస్థ' సక్సెస్‌మీట్‌లో సందీప్ కిషన్

ప్రముఖ తెలుగు ఓటిటి జీ5 తాజాగా స్ట్రీమింగ్ లైబ్రరీలో చేరిన ఒరిజినల్ సిరీస్ 'వ్యవస్థ'.. ఈ థ్రిల్లింగ్ కోర్టు రూమ్ డ్రామా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ దూసుకెళ్తోంది.. ఆనంద్ రంగ దర్శకత్వం వహించటంతోపాటు పట్టాభి చిలుకూరితో కలిసి రూపొందించారు. ఇప్పటికే 150 మిలియన్ మినిట్స్‌ను సాధించిదూసుకుపోతోంది... ఈసందర్భంగా వ్యవస్థ టీమ్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరోసందీప్ కిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన



మాట్లాడారు.. వ్యవస్థలో వర్క్‌చేసిన వారందరూ చాలా కావాల్సినవారే అన్నారు. సంపత్‌గారితోకలిసి సినిమా చేయాలని ఎదురు చూస్తున్నానని అన్నారు. అలాగే కామ్నా జెఠ్మలానీతో నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచి పరిచయం ఉందనానరు.. హెబ్బాపటేల్‌కు కంగ్రాట్స్ అన్నారు.. కార్తీక్ రత్నం అంటే చాలా ఇష్టమని, తను వ్యవస్థలో పోషించిన తీరు అద్భుతం అన్నారు.. దర్శకుడు ఆనంద్ రంగగారితో డీకె బోస్ చిత్రం నుంచి పరిచయం ఉందన్నారు.. వ్యవస్థ సినిమాను ఎలా తెరకెక్కించారా అని వెయిట్ చేసి చూశానని అన్నారు. ఎంటైర్ టీమ్‌కు కంగ్రాట్స్ అన్నారు.. 150 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్‌తో ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈ టీం రాబోయే రోజుల్లోమరిన్ని సక్సెస్‌లు అందుకోవాలని అన్నారు.

## 'డెడ్ ఫిక్సెల్' నాకెంతో ప్రత్యేకం: నిహారిక

నిహారిక కొణిదెల, వైవాహర్ష, అక్షయ్, సాయి రోనక్, భావన నటించిన వెబ్‌సిరీస్ డెడ్ ఫిక్సెల్.. అక్షయ్ పూల్ల అందించిన కథతో ఆదిత్య మండల ఈ ప్రాజెక్టును రూపొందించారు.. బిబిసి స్టూడియోస్ ఇండియన్ ప్రై.లి. తమడా మీడియా ప్రై.లి. బ్యానర్లపై సమీర్ గోగటి, సాయిదేవ్ రెడ్డి బొర్ర, రాహుల్ తమడా సంయుక్తంగా ఈ వెబ్‌సిరీస్‌ను నిర్మించారు.. డిస్నీ ప్లస్‌హాట్ స్టార్‌లోఈ వెబ్‌సిరీస్ మే 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలోనే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. దర్శకుడు ఆదిత్య మాట్లాడుతూ, ఇది యువతకు ఎక్కువగా కనెక్ట్ అయ్యే వెబ్‌సిరీస్ అన్నా



రు. జీవితంలోని ఒక్కో దశకు ఒక్కో పాత్ర ప్రతీకగా ఉంటుందన్నారు. ఈ షోను ఇంతలా తీసేందుకు సహకరించిన తమడా మీడియాకు థాంక్స్ అనానరు. ఈప్రాజెక్టు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. నిహారిక మాట్లాడుతూ, నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నానని అన్నారు.ఇది నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. మా దర్శకుడు ఆదిత్య నన్నునమ్మి నాకు ఈ పాత్రను ఇచ్చారన్నారు..భావనతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈ వెబ్‌సిరీస్‌కు పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రోనక్, అక్షయ్, వైవా హర్ష,కెమెరామెన్ ఫహద్ తదితరులుమాట్లాడారు.









## 'పుష్ప-2' కీలక షెడ్యూల్

ప్రపంచ వ్యాప్తంగా సినీప్రేమికులు ఎదురచూస్తున్న పుష్ప సీక్వెల్ పుష్ప 2 ది రూల్ గురించి ఇపుడు హాట్‌టాపిక్‌గా మారింది..ఈచిత్రానికి సంబంధించి ఇటీవల అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన వేర్ ఈజ్ పుష్ప హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియోకు, ఐకాన్‌స్టార్



లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగాపుష్ప 2 గురించి మరో లేటెస్ట్ అప్‌డేట్‌ను విడుదల చేసింది యూనిట్.. పుష్ప చిత్రంలో మలయాళ నటుడు ఫహద్‌ఫాజిల్ పోషించిన పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర అందరినీ ఎంతగానో అలరించింది. పార్టీ లేదా పుష్ప అంటూ ఆయన చెప్పిన డైలాగ్ చాలా పాపుల్ అయ్యింది.. పుష్ప2లో కూడ ఫహద్ పాత్ర కీలకంగా ఉండబోతున్న సంగతి విదితతమే.. కొన్నిరోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఫహద్ ఫాజిల్‌తో దర్శకుడు సుకుమార్ కన్పిస్తున్న ఈస్టిల్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆయనకు సంబంధించిన ఓస్టిల్‌ను విడుదల చేశారు.. ఫాజిల్‌కు తాలూకూ ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది.. ఈ సారి ఆయన ప్రతీకారం తీర్చుకోవటానికి రాబోతున్నారు. అంటూ క్యాప్షన్‌ను జత చేశారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ ఆసోసి యేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ఐ కలయికలో ఈచిత్ర నిర్మాణం జరుగుతోంది.. పాన్‌వరల్డ్ స్థాయిలోఅత్యంత ప్రతిష్టాత్మకంగా ఈచిత్రం రూపొందుతోంది.

## అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. థర్డ్‌సాంగ్

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోవస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటోస్టూడియో, చెందు ముద్దు దర్శకత్వంలో 30వెడ్స్ 21 ఫేమ్ చైతన్యరావు లావణ్య జంటగా నటించిన సినిమా.. గతంలో విడుదలైన ఈ మూవీ మోషన్ పోస్టర్‌తోపాటు రెండు పాటలకు అద్భుతమైనస్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నటుడు సు



హాస్‌చే మరోపాటను విడుదలచేశారు.. ఈసందర్భంగా సుహాస్‌మాట్లాడారు.. తక్కువ బడ్జెట్ అయినా హైక్వాలిటీ విజువల్స్ ఉన్నాయన్నారు. హీరో చైతన్య, చెందు ముద్దుతో పాటు టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు..దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావు,హీరోయిన్ లావణ్య , సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, లిరిసిస్ట్ శ్రీనివాస మౌళి, సినిమాటోగ్రాఫర్ పంకజ్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రం ఈవేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'రుద్రాక్షపురం' టీజర్


దీక్షిక సమర్పణలో మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణి సాయితేజ, వైదూర్య, పవన్ వర్మ రేఖ తారాగణంగా ఆర్కే గాంధీ దర్శకత్వంలోకొండ్రాపి ఉపేందర్ నిర్మిస్తున్న చిత్రం రుద్రాక్షపురం.. 3కి.మీ. పక్కా యాక్షన్ థ్రిల్లర్ ఓరియెంటెడ్ చిత్రంగా రూపొందుతున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగించుకుని విడుదలకుసిద్ధమైంది.. ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ప్రముఖ నటుడు వెంకట్ ఈచిత్రం టీజర్‌ను ఆవిష్కరించారు.. టీజర్‌లో ఏదోసాధించాలని వెళ్తున్నారు.. అనుకోకుండా చావు ఎదురైంది.. భయంతో పరుగులు తీస్తే అది వెంట పడింది. యాక్షన్‌థ్రిల్లర్‌కు కావాల్సిన కంటెంట్ ఇందు లో పుష్కలంగా ఉందనేలా టీజర్‌న కట్ చేశారు.. టీజర్ విడుదలచేసిన అనంతరం హీరో వెంకట్ మాట్లాడారు.. చిత్రంలో హీరోలుగా నటించిన మణిసాయితేజకు, పవన్ వర్మకు దర్శకుడికి మీడియా సూపర్ హీరోస్ సురేష్ కొండేటి, వీరబాబు, అప్పాజీగార్లకు ఇంకా యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు టీజర్‌ను చూశాను. చాలా బాగుంది., మంచి యాక్షన్‌తో కూడిన థ్రిల్లర్ ఇదని అన్పించిందన్నారు.




# మరింత హైప్‌ను పెంచేసిన ఫస్ట్‌లుక్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్‌తేజ్ తొలిసారిగా కలిసి నటిస్తున్న చిత్రం షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది.. కేతికాశర్మ, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు, బ్రహ్మానందం, ప్రియా ప్రకాష్ వారియర్, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు





తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు.. సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ మూవీ తమిళ, సూపర్‌హిట్ వినోదయ సిత్తంకి రీమేక్‌గా రూపొందు తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి..కాగా అందరి అంచనాలను శుక్రవారం రిలీజ్ చేయనున్న ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ తప్పకుండా అందుకుంటుందంటూ థమన్ డ్రమ్స్ కొడుతున్న జిఫ్‌ను తాజాగా తమ సోషల్‌మీడియా అకౌంట్స్‌లో పోస్ట్‌చేశారు మేకర్స్. దీంతో ఒక్కసారిగా పికెఎస్‌డిటి ఫస్ట్‌లుక్‌పై పవన్‌ఫ్యాన్స్‌లో విపరీతంగా అంచనాలు పెరిగాయి.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం జూలై 28న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## భగీరథ నాగలాదేవి ..ఆవిష్కరణ

విజయనగర సామ్రాజ్య పాలకుడు శ్రీకృష్ణదేవరాయల ప్రేమకథను జర్నలిస్టు, రచయిత భగీరథ ఎన్నో ఏళ్లు పరిశోధనచేసిన నాగలాదేవి పేరుతో పుస్తకంగా వెలవరించారని, అతని ప్రయత్నాన్ని తాను అభినందిస్తున్నానని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జర్నలిస్టు భగీరథ రాసిన నాగలాదేవి పుస్తకాన్ని చంద్రబాబు ఆయన నివాసంలో ఆవిష్కరించారు.. ఈసందర్భంగా



చంద్రబాబు మాట్లాడుతూ, 44 ఏళ్లుగా భగీరథ తనకుతెలుసునని, ఇప్పటికే 15 పుస్తకాలను రచించారని, ఇది 16వ పుస్తకం అని అన్నారు. కార్యక్రమంలో నటుడు, నిర్మాతమురళీమోహన్, నిర్మాత డివికె రాజు, తెదేపా నేతలు జనార్ధన్, రావుల చంద్రశేఖరరెడ్డి తదితరులు భగీరథను అభినందించారు.

## ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్: మేం ఫేమస్...

లహరి ఫిలింస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ సంస్థలపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు కలిసి నిర్మించిన రెండో సినిమా మేం ఫేమస్..ఈసినిమాకు సుమత్ ప్రభాస్ దర్శకత్వం వహించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈసినిమాలో సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్యచౌదరి, సార్య, సిరి రాశి, నరేంద్ర రవి, మురళీధర్‌గౌడ , కిరణ్ మచ్చ, అంజిమామ, శివనందన్ సహా మొత్తం 35 మంది నూతన నటీనటులు నటించారు.. ఈసినిమా ఇప్పటికే అలరించే ప్రమోషనల్ కంటెంట్ తో



ఆడియెన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసింది.. ఈసినిమాకు శ్యామ్ దూపాటి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తు న్నారు..తాజాగా ఈచిత్రం ట్రైలర్‌నుసంధ్య థియేటర్‌లోవిడుదల చేశారు. బుచ్చిబాబు సనా, శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. గ్రామీణ నేపథ్యంలో ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగేకథగా ఈ మూవీ సాగుతుందని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది. ముగ్గురు స్నేహితులు తమ ఊళ్లో ఏ పని లేకుండా తిరుగుతుండటంతో వారి తల్లిదండ్రులుచీవాట్లు పెడుతుంటారు. ఇక ఈ ముగ్గురికీ కూడ ఎవరి ప్రేమకథలు వారికి ఉంటాయి.కానీ వీరి ప్రవర్తన వలన పిల్లను ఇవ్వటానికి అమ్మాయిల పేరెంట్స్ ఇష్టపడరు.. అనంతరం తమని తాము నిరూపించుకుని ఫేమస అవటానికి ఈ కుర్రాల్లు ఏం చేశారనేది మిగతా కథ అని తెలుస్తోంది.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, ఫన్నీఅంశాలు ఆకట్టుకున్నాయి..ట్రైలర్ యూట్యూబ్‌లో అదరగొడుతోంది.. ఈనెల 26న ఈసినిమా థియేటర్లలోవిడులకానుంది.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్‌ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.

## ఓపెన్ కేటగిరిలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, మే 18 ప్రభాతవార్త

అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఓపెన్ కేటగిరిలో అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి చెప్పారు. గతంలో మూడుసార్లు రోస్టర్ పాయింట్ అనుసరించి నోటిఫికేషన్ ఇచ్చినప్పటికి అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోకపోవడంతో రిజర్వేషన్‌ను ఓపెన్ కేటగిరికి మార్చినట్లు చెప్పారు. రథంవీధి, ఎఎస్‌పేట అంగన్వాడీ కార్యకర్త, కాశీవిశ్వేశ్వరవీధి, చిన్నమేదరవీధి సహాయకురాలు పోస్టులకు ఈ నెల 25లోగా అందరూ ధరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే రూరల్ ప్రాజెక్టు పరిధిలో తిప్పనపుట్టుగ, కవిటి, కపాసుకుద్ది, బైరెడ్లపుట్టుగ,శవశానపుట్టుగ, రాపాకపుట్టుగ, రఘునాధపురం, దొళాయిపుట్టుగ, ఆర్‌గెద్దలపాడు, ప్రధానపుట్టుగ, మఠం కంచిలి, కర్తలి, బసవపుట్టుగ, భిన్నళకొత్తూరు, సామంతపుట్టుగ, సవర గోవిందపురంలలో అంగన్వాడీ సహాయకుల పోస్టులకు, ఉప్పరపేట మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు, తలతంపరలో కార్యకర్త పోస్టుకు, అరకభద్రలో అంగన్వాడీ సహాయకుల పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు.

## క్షతగాత్రునికి ఆదుకోండి



ఇచ్ఛాపురం, మే 18 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ కాలనీ 23వ వార్డుకు చెందిన కత్తుల శంకర్(23) అనే యువకుడు పెయింటింగ్ పని చేసుకుంటూ ఒరిస్సా నుంచి ఇచ్ఛాపురం వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్‌పై జారిపడి గాయాల పాలయ్యాడు. తల్లిదండ్రులు లేని శంకర్ మేనత్త వద్ద ఉంటున్నాడు. విశాఖపట్నం కెజిహెచ్‌లో బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టి ఐసియులో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ నిమిత్తం సుమారు 5లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్ కెజిహెచ్‌కు వెళ్లి పరామర్శించారు. దిలీప్, గవరయ్య, అయ్యప్ప, సంతోష్ తదితరులు పది వేలరూపాయల ఆర్థిక సహాయం చేశారు. శంకర్‌ను ఆదుకోవాలని కౌన్సిలర్ కోరారు.

## ప్రజా సమస్యలు రాష్ట్ర టీడీపీకి నివేదిస్తాం

పలాస, మే 18 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో గ్రామాల్లో అక్టోబర్ నెలలో మొదలుపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో ప్రజలు అనేక సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వైసీపీ అసమర్థ పాలన తేటతెల్లమైంది. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, నిరుద్యోగ సమస్య, మహిళా భద్రత, అవినీతి, సంక్షేమ పథకాల్లో కోతలు, వివక్షపై ప్రజలు మా నాయకురాలకు విన్నవించుకున్నారు. ప్రతి గ్రామంలో సమస్యలతో ప్రజలు గోడు వినిపించుకున్నారు. ఈ ప్రభుత్వంలో నియంత పాలన కొనసాగుతుందే కాని ప్రజల శ్రేయస్సు పట్టించుకునే వారు లేరు. ప్రతి సమస్యను రాష్ట్ర తెలుగుదేశంపార్టీకి నివేదిస్తాం. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల వద్ద నుంచి సేకరించిన వివరాల పత్రాలను పార్లమెంటు కార్యాలయం ద్వారా నేరుగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు నివేదించి ప్రతి సమస్య పరిష్కారం దిశగా ఆలోచిస్తాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబూరావు, విఠల్, కామేశ్వరరావు, నాగరాజు, శశిభూషణ్, సప్ప నవీన్, సూరాడ మోహనరావు, జోగ మల్లి, కూర్మారావు, రామకృష్ణ, సత్యం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన చుక్కల దుప్పికి ప్రథమచికిత్స



పాతపట్నం, మే 18 ప్రభాతవార్త

పాతపట్నం సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాల దగ్గరలో గాయపడిన చుక్కల దుప్పికి పాతపట్నం అటవీశాఖ అధికారి ఆర్.రాజశేఖర్, అటవీ సెక్షన్ అధికారి ప్రథమచికిత్స చేసి అంతర్భ రిజర్వ్ ఫారెస్ట్‌లో విడిచిపెట్టారు.

## పాలబంద చెరువులో ఆక్రమణలు తొలగించాలి

### -శ్రీపోలపోలమ్మ భక్తులు డిమాండ్



ఆమదాలవలస, మే 18 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో భూములకు విపరీతంగా గిరాకీ పెరగడంతో అక్రమార్కులు ఖాళీ జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు. తెల్లవారి కన్ను పడితే రాత్రికి రాత్రే ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి బడ్డీలు గాని, షాపులు గాని పక్కా ప్రణాళికతో కబ్జా చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడ లేని ఆక్రమణలు ఆమదాలవలసలో ఉన్నాయంటే ఆ స్థలాల రేట్లు ఏ విధంగా ఉన్నాయి ఇట్టే అర్థం అవుతుంది. ఓ మాజీ కౌన్సిలర్, వైకాపా చోటా నాయకుడు పగలు తన మనుషులు చేత మున్సిపాలిటీలో తిరుగుతూ ఖాళీ జాగా కనిపిస్తే రాత్రికి రాత్రే అక్కడ బడ్డీలు ఏర్పాటు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇంచుమించు వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్లలో అనేక అక్రమార్కులకు ఈయన సూత్రధారి, పాత్రధారి అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇన్ని ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇటీవల పట్టణ నడిబొడ్డున కృష్ణాపురం రెవెన్యూ సర్వే నెంబర్129లో పాలబంద చెరువులో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసి చెరువులో 8 బడ్డీలు ఏర్పాటు చేయడంపై శ్రీ పోలపోలమ్మ గుడికి వెళ్లే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ గుడికి మంగళవారంతో పాటు ఇతర రోజుల్లో భక్తులు విపరీతంగా పెరగడంతో పరిసర ప్రాంతాల్లో ఈ షాపుల్లో కర్రలు శబ్దాలతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వీటితో పాటు మరో నాలుగు షాపులకు పక్కా ప్రణాళికలు సి ద్ధం చేస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు గర్భంలో స్థలాలను ఆక్రమించి బడ్డీలు పెట్టకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి ఇక్కడ అధికారులు అలాంటి ఉత్తర్వులు గాలికి వదిలేస్తున్నారు. ఈ పాలబంద చెరువులో ఉన్న ఆక్రమణలు తొలగించి ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా మార్చి అభివృద్ధి చేయాలని భక్తులు అటు అధికారులకు, ఇటు ప్రజాప్రతినిధులకు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభివృద్ధే ధ్యేంగా పని చేస్తున్న శాసనసభాపతి ఈ ఆక్రమణలపై దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## యువత రెప్పపాటు నిర్లక్ష్యంతో జీవితం దుర్భరం

### -యువతకు అవగాహన కలిగిస్తున్న ఎస్సై సింహాచలం

నరసన్నపేట, మే 18 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు నరసన్నపేట ఎస్సై వై.సింహాచలం ప్రధాన రహదారిపై పలుచోట్ల విద్యార్థులు మరియు యువతకు తగు సూచనలు చేశారు. యువత క్రమశిక్షణతో మెలగాలని, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటివి చేసి జీవితం దుర్భరం చేసుకోవద్దని అవగాహన కలిగించారు. రెప్పపాటు నిర్లక్ష్యంతో తల్లిదండ్రులకు గర్భశోకం మిగల్చవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటిస్తూ శిరస్త్రానం ధరించి బండి నడపాలని సూచించారు. ఇటీవల జరిగిన ప్రమాదాలు, వాటివల్ల వారి కుటుంబాలు అనుభవిస్తున్న క్షభ వర్ణణాతీతమని తెలియజేశారు. జరిగిన నష్టాన్ని తిరిగి తీసుకు రాలేమని ప్రమాదం జరగకుండా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు దిశ యాప్‌ని తప్పనిసరిగా ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. దిశ యాప్ బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

## ఉరి వేసుకుని తలయారీ మృతి



పాతపట్నం, మే 18 ప్రభాతవార్త

మండలం హరిజన గోపాలపురం గ్రామానికి చెందిన కుంచెల రాంబాబు ప్రస్తుతం ఎఎస్ కవిటి గ్రామ తలయారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల బతుకు తెరువు నిమిత్తం రెండు ఆటోలను ఫైనాన్స్ మీద కొనుగోలు చేసినట్లు, రాబడి తక్కువై సకాలంలో ఫైనాన్స్ డబ్బులు కట్టుకోలేక మనస్తాపానికి గురై గురువారం ఉదయం గ్రామ శివారులో చింత చెట్టుకి ఉరి వేసుకుని చనిపోయినట్లు మృతుని భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 160 నియోజకవర్గాల్లో తెదేపా అభ్యర్థులను పోటీలో ఉంచుతాం అని చెప్పే దమ్ముందా?

### -వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, మే 18 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో బుధవారం మినీ మహానాడు కార్యక్రమంలో ఈ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు 2024 ఎన్నికల్లో తెదేపాకి 160స్థానాలు వస్తాయంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని, 160 స్థానాల్లో గెలుపు సంగతి పక్కన పెడితే 160 స్థానాల్లో తెదేపా అభ్యర్థులను పోటీ చేయిస్తామని చెప్పే దమ్ము, ధైర్యం ఈ జిల్లా టీడీపీ నాయకులకు ఉందా అని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఈ మేరకు జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీతో కలిసి పోటీ చేస్తామని ఇప్పటి నుంచే బాహాటంగా చెప్పుకు తిరుగుతున్న ఈ జిల్లా టీడీపీ నాయకులు రేపు జనసేనతో ఒప్పందంలో భాగంగా ఎవరి స్థానాలు వదులుకోవాలో తెలియని అయోమయ పరిస్థితిలో, బయటకు మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారని, ఇలా అర్థం లేని పొంతన లేని పేలాపనలు పేలుతున్న తెదేపా నాయకులకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన శాస్తి చేస్తారని జగనన్న సంక్షేమ ఫలాలే రేపు మావైఎస్సార్ సీపీ పార్టీకి శ్రీరామ రక్ష అని మీడియా సమావేశంలో చింతాడ రవికుమార్ అన్నారు. ఈ సమావేశంలో కొప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావు, దానేటి రామ్మోహన్‌రావు, చింతాడ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఉప్పు రైతులకు నష్టం

### -నీట మునిగిన ఉప్పమడులు

సంతబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో గత రాత్రి కురిసిన అకాల వర్షానికి ఉప్పుకుప్పలు నీట మునిగాయి. దీంతో ఉప్పు రైతులకు అపార నష్టం వాటిల్లి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. గత 15 రోజుల కిందట కురిసిన అకాల వర్షంతో కుదేలైన ఉప్పు రైతులు పుండుమీద కారం చల్లిన చందాన రెండో పర్యాయములు కురిసిన వర్షం కోలుకోని దెబ్బ తీసింది. ఏటా డిసెంబర్ నుంచి జూన్ వరకు నౌపడ పరిసర ప్రాంతంలో ఉప్పు పంట సాగవుతుంది. ఉప్పు మడుల నుంచి తీసిన ఉప్పు గల్లీల వద్ద ఉంచి ఉప్పు కుప్పలు గురువారం రాత్రి కురిసిన వర్షానికి కరిగిపోయి గంగ పాలయ్యింది. మండలంలో నౌపడ, సీతానగరం, శెలగపేట, మర్రిపాడు, యామలపేట, మూలపేట గ్రామాల్లో పలువురు ఉప్పు రైతులు ఉప్పు పంట సాగు చేస్తున్నారు. చేతికి అందివచ్చిన పంట మడుల్లోనే గంగపాలు అవడంతో 50శాతం పైగా ఉప్పు పంటకు నష్టం వాటిల్లిందని లబోదిబోమంటున్నారు. గతంలో వారం రోజులుగా కురిసిన చిన్నపాటి వర్షాలకు ఉప్పు మడుల్లో ఉన్నపంట తడిసి కరిగిపోవడంతో రూ.లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఇప్పుడు పడిన వర్షంతో రైతులు కుదేలయ్యారన్నారు. వర్షానికి పూర్తిగా ఉప్పు మడుల్లో వర్షపునీరు చేరడంతో మరో పది రోజుల వరకు ఎటువంటి పని ఉండదని, ఉప్పు నిల్వ చేసేందుకు ప్లాట్‌పాం లేకపోవడం, పండిన పంటకు రక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు గట్టుపై నిల్వ ఉంచిన ఉప్పు కుప్పలకు గోదాం సౌకర్యాలులేని కారణంగా వర్షాలు వచ్చిన సమయాల్లో తాము పండించిన పంటను నష్టపోవల్సిన పరిస్థితి వస్తుందని ఉప్పు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికంగా ఉన్న ఖర్చు, కొరతగా కూలీలు, పెరిగిన డీజిల్ ధరలు ఇంకో వైపు ఇలా అకాల వర్షాలతో ఉప్పు రైతులు కుదులై మరి ఉప్పు సాగు చేయాలంటే అధిక భారమేనని ఇలాంటి పరిస్థితుల్లో తమకు అన్ని విధాలా అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి రక్షణకై 25న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



పలాస, మే 18 ప్రభాతవార్త

ఉపాధి రక్షణకై ఈ నెల 25న శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కార్మికులు అందరూ పాల్గిని జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు బి.ఆనందరావు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం పల్లిసారధి ఉపాధి కార్మికులుతో ఆయన మాట్లాడుతూ నేడు ఉన్న కార్మికులకు కనీసం లక్ష కోట్లు బడ్జెట్‌లో కేటాయించవల్సి ఉండగా 60వేలు కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇస్తున్న కూలి 250 రూపాయలు చెబుతున్న 100 రోజులు సంపాదించింది 365 రోజులు బతకాలి. పెరిగిన ధరలు వలన ఈ వేతనంతో బ్రతకడం కష్టంగా ఉందని కార్మికులు తెలిపారని ఆయన అన్నారు. సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న ఈ సమయంలో రెండు పూటలా పని చేయించడం వలన అనేక మంది వడదెబ్బకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పని ప్రదేశాల్లో టెంట్లు, ఫస్ట్ ఎయిడ్‌కిట్లు, మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు చేస్తామన్న పాలకులు ఆ దిశగా ప్రయత్నం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం 600 రూపాయలు అందరికీ అందే విధంగా చర్యలుచేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ ఎన్.మోహనరావు, చెల్లూరు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా కోసం ఇబ్బందులు పడుతున్న డ్వాక్రా మహిళలు

కంచిలి, మే 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా 3వ విడత ఆసరా నిధులు మంజూరు చేసి రోజులు గడిచినప్పటికి అధికారులు మహిళల ఖాతాల్లో వేయడానికి తాత్సారం చేస్తున్నారని పలువురు మహిళలు బహిరంగంగా పేర్కొంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేసినప్పటికి స్థానిక బ్యాంకు అధికారులు, ఐకెపి సిబ్బంది నిర్లక్ష్యం వలన బ్యాంకుల వద్ద ఆసరా డబ్బుల కోసం మహిళలంతా పడిగాపులు కాస్తున్నారు. ఒక్కరోజు లోను కట్టడం లేనయితే బెంబేలెత్తిస్తున్న అధికారులు ఆసరా డబ్బులు వచ్చి రోజులు గడుస్తున్నా వేయడానికి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పలువురు డ్వాక్రా మహిళలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## రైల్వే అండర్‌పాస్ పనుల్లో నాణ్యత లోపం



### -కూలిన రైల్వే అండర్ పాసెజ్ రక్షణ గోడ

సంతబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త

రైల్వే అధికారులు గేట్లు ఉనాన కొన్ని చోట్ల అండర్ పాసెజ్ పనులు చేపట్టింది. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలం పరిధిలో అంట్లవరం, నగిరిపెంట రైల్వేగేట్లు వద్ద ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా గత రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి అంట్లవరం అండర్ పాసెజ్ గోడ కూలిపోయింది. ఈ పనుల్లో ఎంత వరకు నాణ్యత పాటిస్తున్నారో ఇందుకు నిదర్శనంగా కనబడుతుంది. అధికారులు పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. నిర్మాణం జరుగుతున్నప్పుడు ఇలా జరిగితే ఎన్నాళ్లు ఈ పాసెజ్‌లు నిలబడతాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ పనులపై ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

కంచిలి, మే 18 ప్రభాతవార్త

నేడు విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బంద్ ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ గురవయ్య పేర్కొన్నారు. సోంపేట ఫీడర్ నుంచి వచ్చే లైన్‌లో హైటెన్షన్ లైన్లు మెంటినెన్స్ చేయబడుతుందని, అలాగే 33/11 కెవి సబ్‌స్టేషన్, 33/11 కెవి ఎంఎస్‌పల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా కంచిలి మండలంలో గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.


## రైలు ఢీకొని గొర్రెలు మృతి



పలాస, మే 18 ప్రభాతవార్త

మండలం తాళభద్ర గ్రామం వద్ద రైల్వేట్రాక్ సమీపంలో గొర్రెల మంద పట్టాలు దాటుతుండగా 40 గొర్రెలను రైలు ఢీకొట్టడంతో మృతి చెందాయి. పలాసకు చెందిన కిక్కర సోమేశ్వరరావు అనే రైతుకి చెందిన గొర్రెలుగా గుర్తించిన రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. సుమారు 5లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు చెబుతున్నాడు. 40గొర్రెలు మృతి చెందడంతో రైతు సోమేశ్వరరావు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.

# శ్రీకాకుళం వార్త



## అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు రవాణా సదుపాయాలు కల్పించాలి

### -ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

పాతపట్నం, మే 18 ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో ఏడేళ్లకొకసారి జరిగే నీలమణి అమ్మవారి ఉత్సవాల జాతరకు సంబంధించి ఇతర రాష్ట్రాలు, పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా వారికి రవాణా సదుపాయాలు కల్పించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికారులకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు లేఖ రాసారు. ఈసందర్భంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ పాతపట్నం మీదుగా రాకపోకలు సాగిస్తున్న రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలుక ు పాతపట్నంస్టేషన్‌లో తాత్కాలిక హాల్ట్ కల్పించాలని ఎంపీ రామ్మోహన్‌నాయుడు రైల్వే అధికారులను కోరారు. గుణుపూర్‌నుంచి రూర్కెలా మీదుగా వెళ్లే రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలును పాతపట్నం స్టేషన్‌లో నిలుపుదల చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈస్ట్‌కోస్ట్ రైల్వే మేనేజర్ మనోజ్‌శర్మకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు లేఖ ద్వారా కోరారు. ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన నీలమణి అమ్మవారి జాతర ఈనెల 21 నుంచి 30 వరకు జరుగుతున్న నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచివచ్చే వారంతా పాతపట్నంలోనే నేరుగా దిగేలా ఈ సౌకర్యాన్ని కల్పించాలని ఎంపీ కోరారు. రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టి రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలుకు తాత్కాలిక హాల్ట్ కల్పించాలని ఎంపీ రామ్మోహన్‌నాయుడు సదరు రైల్వే అధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంపై తీసుకున్న చర్యలపై త్వరితగతిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రాధాకృష్ణకు ఘన నివాళి



కోటబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త

మండలం తులసిపేట పంచాయతీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు టీడీపీ నాయకులు అన్నెపు రాధాకృష్ణ బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఉదయం అన్నెపు పార్థవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయనతో పాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, గుండ లక్ష్మణరావు, కె.అచ్చెన్నాయుడు(న్యాయవాది) మండలంలోని ముఖ్య నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## సాధికార కమిటీ సమావేశంలో పాల్గొన్న 'పట్నాన'

కోటబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యాలయం మంగళగిరిలో బుధవారం జరిగిన రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికారిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో టెక్కలి నియోజక వర్గం సాధికారిక కమిటీ కన్వీనర్ పట్నాన భాస్కరరావు పాల్గొని పలు సూచనలు, సలహాలు చేశారు.

## భక్తులకు అన్నప్రసాదం పంపిణీ



కోటబొమ్మాళి, మే 18 ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మవారి దేవస్థానంలో గురువారం పురస్కరించుకుని 200 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అయితే భక్తుల సహకారంతో ఈ పంపిణీ చేపట్టినట్లు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు.

## పలాసలో పట్టుబడ్డ గంజాయి

పలాస, మే 18 ప్రభాతవార్త



పలాసలో బైక్‌పై గంజాయి తరలిస్తుండగా ఆర్టీసీ డిపో వద్ద సుమారు 5 కేజీల గంజాయి ప్యాకెట్ జారిపడింది. జారిపడిన గంజాయి ప్యాకెట్‌ను ఆర్టీసీ కానిస్టేబుల్ స్వాధీనపర్చుకుని పలాస ఎస్ఇబి అధికారికి అప్పజెప్పారు. మిగిలిన గంజాయి ప్యాకెట్‌లతో బైక్‌తో పరారైన గుర్తు తెలియని వ్యక్తి. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పేదవారైతే చాలు అర్హులందరికీ సంక్షేమ పథకాలు



జలుమూరు, మే 18 ప్రభాతవార్త

మండలంలోని రాణ సచివాలయ పరిధిలోని హుస్సేనుపురం పంచాయతీ బావాజీపేట, హుస్సేన్‌పురం, తమ్మయ్యపేట గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పాల్గొని సర్పంచ్ ప్రతినిధి అర్జున్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదవారైతే అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అప్యాయంగా ప్రజల్ని అడుగుతూ ముందడుగు వేస్తున్నారు. బావాజీపేట గ్రామంలో రోడ్డు ప్రక్కన ఉన్నగోతుల్లో ఉన్న మురికినీరు ఉండడం చూసి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ఆయా శాఖాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వానగోపి, వైస్ ఎంపీపీ మురళీకృష్ణ, మండల సలహా అధ్యక్షులు పైడి విఠల్‌రావు, పిఎసిఎస్ అల్లాడ, చల్లవానిపేట అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మాజీ పీఎసిఎస్ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు,సర్పంచ్ తాడేల త్రినాధరావు, ఎంపీడీఓ రవికుమార్, ఎఓ కొంకెన సురేష్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, నాయకులు చిన్నదాము, భద్రత పర్యవేక్షణ ఎస్సై పారినాయుడు, కానిస్టేబుల్ ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీపథకంతో పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు

### -ప్రత్యేక ఆహ్వానితులు ప్రశాంత్‌కుమార్

కొత్తూరు, మే 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యావ్యవస్థలో నాడునేడు పథకం తీరును కేంద్ర బృందాలు సైతం పరిశీలన చేసి మెచ్చుకున్నట్లు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ స్థానిక విలేకర్లకు తెలిపారు. అదే మాదిరిగా ఇప్పుడు దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం శ్రీ(ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) అనే పథకానికి శ్రీకారం చుట్టడం అనేది విద్యావ్యవస్థ పటిష్టతకు అత్యంత ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య అందుతుందన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో ప్రయోగశాలలు ఉపాధ్యాయ అభ్యసన సామాగ్రి, డిజిటల్ గ్రంథాలయం ప్రమాణాలతో కూడిన బోధన, స్మార్ట్ క్లాస్‌రూం, దివ్యాంగులకు అవసరమైన బోధనోపకరణాలు, ప్రతి విద్యార్థికి సరైన గ్రేడ్ నైపుణ్యాలు కలిగి ఉండేలా వసతులు కల్పిస్తారు. ఈ పథకం కింద జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరుకు కూడా ఎంపిక చేయడం పట్ల మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారికి ప్రకటన ద్వారా ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు.

19-5Pg10:Layout 1 5/19/23 12:14 AM Page 1



# ఉత్కంఠను రేపుతున్న ఐపిఎల్ ప్లేఆఫ్స్




## లక్నో, ఆర్సీబీ జట్లు ఫైనల్‌కు చేరాలని ఫ్యాన్స్ తహతహ

**ముంబయి:** ఐపిఎల్ ప్లేఆఫ్‌బెర్తులు ఇపుడు రసవత్తరంగా మారుతున్నాయి. ఆర్సీబీ సన్‌రైజర్స్, 19న పంజాబ్ రాజస్థాన్ జట్లమధ్యజరిగే మ్యాచ్‌లతో ప్లే ఆఫ్స్‌పై ఒక క్లారిటీ వస్తుంది. పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్‌టైటాన్స్‌ను పక్కనపెడితే ప్లే ఆఫ్స్ రేసులో అనధికారికంగా ఐదు జట్లు సిఎస్కే, లక్నో ముంబయి, ఆర్సీబీ, రాజస్థాన్‌లున్నాయి. వీటిలో మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంటే రెండుజట్లు లీగ్‌నుంచి నిష్క్రమిస్తాయి. ఈ క్రమంలో కొందరుక్రేజీ ఫ్యాన్స్ ఆర్సీబీ లక్నోజట్లు ఫైనల్‌లో తలపడితే మజా ఉంటుందని ఋూవిస్తున్నారు. కోహ్లీ గంభీర్‌లమధ్య వివాదంనేపథ్యంలో ఇలాంటి ఫైనల్ జరిగితే ఆసక్తిగా ఉంటుందని చెపుతున్నారు. ఈ రెండుజట్లు ఫైనల్‌కు చేరితే సగటు అభిమానికి కావాల్సినంత మజా ఉంటుందని అంచనా. ఈ జట్లు ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మ్యాచ్‌ల్లో ఏజట్లు గెలవాలో పరిశీలించాలి. సన్‌రైజర్స్‌పై మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవాలి. రాజస్థాన్‌పై పంజాబ్, సిఎస్కేపై ఢిల్లీ, కెకెఆర్‌పై లక్నో, ముంబయిపై సన్‌రైజర్స్, గుజరాత్‌పై ఆర్సీబీ జట్లు గెలవాల్సి ఉంటుంది. అప్పుడు టేబుల్ టాపర్‌గా గుజరాత్ 18, రెండోస్థానంలో 17 పాయింట్లతో లక్నో మూడో ప్లేస్‌లో 16 పాయింట్లతో ఆర్సీబీ, నాలుగోస్థానంలో 15 పాయింట్లతో సిఎస్కేజట్లు ఉంటాయి. అదేజరిగితే క్వాలిఫయర్ వన్‌లో గుజరాత్‌పై లక్నో గెలవాలి. ఎలిమినేటర్‌లో ఆర్సీబీ సిఎస్కే జట్టుపై ఆర్సీబీ గెలవాలి. క్వాలిఫయర్2లో ఆర్సీబీ గుజరాత్ ఆర్సీబీ గెలవాల్సి ఉంటుంది ఈ విధంగా అన్నీ జరిగితే ఐపిఎల్ ఫైనల్‌లో లక్నో ఆర్సీబీ జట్లు తలపడేందుకు ఛాన్స్ ఉంటుందని నెటిజన్లు జోరుగా విశ్లేషిస్తున్నారు.

# ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలు



## పీక్స్‌కు చేరిన ఆర్సీబీ ఫ్యాన్స్ వీరాభిమానం

**బెంగళూరు:** ఐపిఎల్ టైటిల్‌సాధించేందుకు అన్నిఅర్హతలు మాజట్టుకే ఉన్నాంటూ ఆ జట్టు ఫ్యాన్స్ విచిత్రకరచేష్టలకు పాల్పడుతున్నారు. పిచ్చిపీక్స్‌కు చేరడమంటే ఇదే అన్నట్లుగా ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరి టైటిల్‌ను కొట్టాలని కోరుతూ జట్టు ఫ్యాన్స్ పూజలు చేయిస్తున్నారు. తమ జట్టు ఎలాగైనా ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలుచేయిస్తున్న ఫోటోలు ఇపుడు నెట్‌లో వైరల్ అయ్యాయి. ఆర్సీబీ గెట్ ఇంటూ ప్లేఆఫ్స్, ఎసాలా కప్ నమదే అంటూ దేవుడికి హోమాలు, పూజలుచేసారు. ఇందుకు సంబంధించిన విడియోను కూడా నెట్టింట పోస్టుచేయడంతో అదికాస్తా వైరల్ అయింది. ప్రస్తుతం ఆర్సీబీ 12 మ్యాచ్‌ల్లో ఆరువిజయాలు ఆరు ఓటములతో 12 పాయింట్లతో ఐదోస్థానంలో ఉంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆర్సీబీ ఎలాంటి అడ్డంకులు లేకుండా 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ఓడితేమాత్రం ఇతర జట్ల పలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈరోజు సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్ గెలిస్తే తమ జట్టు ప్లేఆఫ్‌కు చేరువ అవుతుందన్న ఆశలతో ఫ్యాన్స్ పిచ్చిముదిరి పూజలు చేయిస్తుండటం ఆసక్తికరంగా మారింది.



# నంబర్18తో విడదీయరానిబంధం

## ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లో నంబర్ 18 అనగానే అందరికి ఠక్కున గుర్తొచ్చేది విరాట్‌కోహ్లీ. ఆతనికి ఆనెంబరుకు విడదీయరానిబంధం ఉంది. ఇదే అంశం కోహ్లీకూడా చెప్పాడు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆతడు ఈ నంబరు తనకు ఎలా వచ్చిందో ఆ తర్వాత తనకు విడదీయరాని బంధం ఎల ఏర్పడిందో కూడా వివరించాడు. నిజానికి తన కెరీర్ ఆరంభంలో 18 ఒక నంబరుమాత్రమే. అండర్19 జెర్సీ ఓపెన్‌చేసినపుడు నాకు ఇచ్చిననంబరు అదేనన్నాడు. నాపేరుమీద ఒక నంబర్ ఇచ్చింది అప్పుడేనని ఆసమయంలో నాకు ఇచ్చిన నంబరు 18 దానికోసం ఎప్పుడూ అడగలేదు. కానీ నాకు అదేనంబరు ఇచ్చారు. కానీ ఆ తర్వాత నాజీవితంలో అది చాలా ముఖ్యమైన నంబర్‌గా మారిందని కోహ్లీచెప్పాడు. టీమిండియా తరపున మొదటి మ్యాచ్‌కూడా ఆగస్టు 18నే ఆడానని, మానాన్న కన్నుమూసినతేదీ కూడా 18వ తేదీ అని అన్నాడు. ఈఘటనలు జరగడానికిముందే నాకు ఈనంబర్ జెర్సీ ఇచ్చారని అందుకే ఈ నంబరుకు నాకూ ఏదో విడదీయరానిబంధం ఏర్పడిందని విశ్వసిస్తానని కోహ్లీచెప్పాడు. మ్యాచ్‌కువెళ్ళేటపుడు చాలామంది నా జెర్సీనంబరు వేసుకుని దాంతోపాటు నాపేరుకూడా ఉన్న జెర్సీలతోకనిపిస్తారని, ఇలాంటి పొజిషన్‌లో ఉంటానని ఎప్పుడూ ఊహించలేదని కోహ్లీ అన్నాడు.

# 20యేళ్ల యువకుడి చేతిలో జకోవిచ్ ఓటమి

**రోమ్:** టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌కు ఓటమి ఎదురయింది. అదికూడా ఒక 20 ఏళ్ల కుర్రాడిచేతిలో ఓడిపోయాడు. రోమ్‌మాస్టర్స్ సిరీస్ 1000 టోర్నీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో జకోవిచ్‌పై 6:2, 4:6, 6:2 స్కోరుతేడాతో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రునే విజయం సాధించాడు. వర్షం ఆటంకం కలిగించినా కీలకపోరులో జకోవిచ్ ఓడిపోయాడు.



అంతకుముందు మాస్టర్స్ 1000 టోర్నీలోను జకోను రునే ఓడించి చరిత్ర సృష్టించాడు. మరోసారి ఇపుడు ఇటాలియన్ ఓపెన్‌లోను ఓడించి పైచేయి సాధించాడు. దీనితో తొలిసారి జకోవిచ్, నాదల్‌వంటి టాప్ ఆటగాళ్లు లేకుండా ఫైనల్‌లో కొత్త ఆటగాళ్లే తలపడే అవకాశం వచ్చింది. గడచిన కొన్ని వారాలుగా మోచేతి నొప్పితో బాధపడుతున్న జకోవిచ్ ఈటోర్నీలోను అలాగే బరిలోకి దిగాడు. పెయిన్ కిల్లర్స్ వాడుతూ మ్యాచ్‌లను ఆడాడు. జకోవిచ్ వరుసగా 17వ సారి ఇటాలియన్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. అయితే హోల్గర్ రునే మాత్రం అద్భుతమైన ఆటతీరుతో జకోవిచ్‌ను ఓడించాడు.

# శ్రీలంకలోనే ఆసియాకప్

## త్వరలోనే ఆధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ:** భారత జట్టును పాకిస్థాన్ గడ్డపైకి పంపించేందుకు బిసిసిఐ గడచిన కొన్నేళ్లుగా నిరాకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాదిసెప్టెంబరులో పాకిస్థాన్ వేదికగా ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ ఈ టోర్నీకోసం భారత్‌జట్టుని అక్కడికి పంపించబోమని బిసిసిఐ తేల్చేసింది. అలాగే తటస్థ వేదికగా టోర్నీని శ్రీలంకలోనిర్వహించాలనిభారత్ డిమాండ్‌చేస్తోంది. అందుకు అంగీకరించని పాకిస్థాన్ కావాలంటే భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని ప్రతిపాదించింది. అయినా కూడా బిసిసిఐ అంగీకరించలేదు. ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లుకూడా సెప్టెంబులో యుఎఇ వేదికగా మ్యాచ్‌లు ఆడేందుకు



ఇష్టపడటంలేదు. అక్కడ ఎండల తీవ్రత ఆనెలలో ఎక్కువ ఉండటమే ప్రధానకారణం. దాంతో ఆసియా కప్ 2023 శ్రీలకంలో జరగడం దాదాపు లాంఛనంగా కనిపిస్తోంది. ఎసిసి ఈమేరకు త్వరలోనే ప్రకటన చేస్తుందని అందరూ అంచనావేస్తున్నారు. పాక్‌లో భారత క్రికెటర్ల భద్రతకు సమస్య ఒకటేతే దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షభం మరోకారణమని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. భారత్‌లోకూడా రాజకీయ పరంగా విమర్శలు ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వస్తుందని కేంద్రం భావిస్తోంది. అందువల్లనే భారత్‌జట్టుని అక్కడకు పంపించకూడదని నిర్ణయించింది. 2008లో ఆసియాకప్‌కోసం పాకిస్థాన్ గడ్డపైకి భారత్‌జట్టు వెళ్లింది. ఆ తర్వాత ముంబయి ఉగ్రదాడి జరగడంతో ఇరు దేశాలమధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల కారణంగా మళ్లీభారత్ జట్టు అక్కడికి వెళ్లింది లేదు.కానీ పాకిస్థాన్ మాత్రం 2016 టి20 ప్రపంచకప్‌కోసం భారత్ గడ్డపైకి వచ్చింది.



# డిప్రెషన్‌లోకి వెళ్లిన మాజీ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ

**న్యూఢిల్లీ:** జీవితం చాలా కష్టంగా ఉందని బిసిసిఐ మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ చేసిన ట్వీట్ ఇపుడు చర్చనీయాంశం అయింది. తనకు ఎవరూ సహకారం అందించడంలేదని, ఆదేవుడే అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. ఒక ఛానెల్‌స్టింగ్ ఆపరేషన్‌లో బోర్డు అంతర్గత వ్యవహారాలు మాట్లాడిన చేతన్‌శర్మ చీఫ్‌సెలక్టర్‌పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. మాజీ కెప్టెన్ కోహ్లీ, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్‌గంగూలీమధ్య ఉన్న విభేదాలు ప్రస్తావించాడు. క్రికెటర్ల ఫిట్‌నెస్ వ్యవహారాలతోపాటు బోర్డు అంతర్గత వ్యవహారాలను బయటపెట్టాడు. దీనితో విమర్శలపాలయి చీఫ్‌సెలక్టర్‌పదవికి రాజీనామాచేసాడు. అయితే తనను తప్పించే కుట్రతోనే బిసిసిఐ పెద్దలు ఈస్టింగ్ ఆపరేషన్‌కు తెరలేపినట్లు అప్పట్లో ఆయన సన్నిహితులు కూడా ఆరోపించారు. మౌనం వీడిన చేతన్‌శర్మ ఇప్పటిదాకా గడచిన జీవితం చాలా కష్టంగా తోచింది. స్నేహితులు, శ్రయోభిలాషులనుంచి ఎలాంటి సహకారం లేదు. ఆమాతారాణి ఆశీర్వాదాలైనా నాపై ఉంటాయని ఆశిస్తున్నా అని ట్వీట్‌చేసాడు. ఈ ట్వీట్‌తోచేతన్‌శర్మ డిప్రెషన్‌లో ఉన్నట్లు నెటిజన్లు భావించి ఆతడికి ధైర్యంచెపుతూ పోస్టులుపెట్టారు. కమిటీసభ్యులను మార్చిన బిసిసిఐ చీఫ్‌పోస్టులో మాత్రం చేతన్‌శర్మనే కొనసాగించింది. జైషా అండదండలతోనే చేతన్‌శర్మకు ఆపదవి దక్కిందని ప్రచారంజరిగింది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌తో అడ్డంగా బుక్ అయి పదవి వదులుకున్నాడు.

# ఇన్ఫోసిస్ వేతనాల్లో భారీ కోత

**న్యూఢిల్లీ, మే 18:** దేశంలో అన్ని కంపెనీలు నాలుగో త్రైమాసికానికి సంబంధించిన ఆదాయాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు చెల్లించే వేరియబుల్ వేతనాల విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వ్యాపార వాతావరణం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా దిగజారుతున్న తరుణంలో భారతీయ ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసిన నాలుగో త్రైమాసికానికి తన ఉద్యో గులకు సగటున 60శాతం వేరియబుల్ వేతనాన్ని అందచేయనున్నట్లు వెల్లడైంది. దీంతో చాలా ఆశలు పెట్టుకున్న టెక్కీలకు అనుకోని షాక్ తగిలిందనే చెప్పుకోవాలి. కంపెనీ ఉద్యోగులకు పంపించిన మెయిల్ ప్రకారం, ప్రతి ఉద్యోగికి కచ్చితమైన చెల్లింపు వారి సంబంధిత శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉంటుంటాయని వెల్లడించింది. అలాగే ఉద్యోగి పే గ్రేడ్, విభాగాల ఆధారంగా చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని తెలిపింది. కంపెనీ 2023లో కంపెనీ మొత్తం బలమైన పనితీరును కనబరిచిందని అంతర్గత ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు వెల్లడించింది. ఇదే సమయంలో మార్కెట్ అస్థిరతలు, ఊహించని సంఘటనలను కూడా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అమెరికా, యూరోపియన్ మార్కెట్లలో యేడాది ప్రారంభంలో జరిగిన బ్యాంకింగ్ సంక్షోభం నేపథ్యంలో ఐటి పరిశ్రమలపై పెరుగుతున్న ఒత్తిడిని తాజా పరిణామాలు సూచిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. మార్చి నెలతో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ రూ.6,128కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది డిసెంబర్ త్రైమాసికం కంటే దాదాపు 16శాతం వరకు తక్కువని తెలుస్తోంది.



# ఎస్‌బిఐ నికర లాభం రూ.16,694.51కోట్లు

**ముంబై, మే 18:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో బ్యాంకు నికర లాభం ఏకంగా 83శాతం మేర పెరిగి రికార్డుల మోత మోగించింది. జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో బ్యాంకు నికర లాభం రూ.16,694.51 కోట్లుగా నమోదైంది. ఇదే కాలంలో నికర



వడ్డీ ఆదాయం రూ.40,392.50 కోట్లుగా ఉంది. ఇది గత యేడాది కాలంలో రూ.31,197 కోట్లతో పోలిస్తే దాదాపు 29.5 శాతం అధికం కావడం విశేషం. ఆర్థిక ఫలితాలు ఉహించినదాని కంటే మెరుగ్గా నమోదు కావడంతో బ్యాంకు బోర్డు ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లకు రూ.11.30 డివిడెండ్ చెల్లించాలని సిఫార్సు చేసింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఇది జూన్ 14, 2023న చెల్లించబడనుంది. మొత్తం ఆర్థిక సంవత్సరం ఫలితాలను గమనిస్తే బ్యాంకు నికర లాభం 59శాతం పెరిగి రూ.50,232.45 కోట్లకు చేరుకుంది. ఇదే క్రమంలో మార్చి త్రైమాసికంలో బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు అక్టోబరు-డిసెంబర్ 2022 అంతకుముందు త్రైమాసికంలో రూ.98.347 కోట్ల నుంచి 7.5శాతం క్షీణించి 90,927.8 కోట్ల రూపాయలకు పడిపోయింది. జనవరి-మార్చి 2023లో బ్యాంకు స్థూల ఎన్‌పిఎ నిష్పత్తి 2.78 శాతానికి పడిపోయింది. 2021-22 జనవరి-మార్చి కాలంలో 7,237.45కోట్ల రూపాయల నుంచి మొండి బకాయిలు, ఆకస్మిక కేటాయింపులు ఈ త్రైమాసికంలో దాదాపు సగానికి తగ్గి రూ.3,315.71 కోట్లకు చేరుకున్నాయి. నాలుగవ త్రైమాసికం 2023 కోసం దేశీయ నికర వడ్డీ మార్జిన్ 44 బేసిస్ పాయింట్లు యేడాది ప్రాతిపదికన పెరిగి 3.84 శాతానికి చేరుకుంది.

# వాణిజ్యం

## 10 సంస్థలపై సెబి రూ.50 లక్షల జరిమానా

**ముంబై, మే 18:** బిఎస్ఇలో అక్రమ స్టాక్ ఆప్షన్‌ల విభాగంలో ట్రేడింగ్‌లో పాల్పడినందుకు పది సంస్థలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపించింది. ఆ సంస్థలకు మొత్తం 50 లక్షల రూపాయల జరిమానా విధించింది. సెబి 10 వేర్వేరు ఆర్డర్‌లలో పది సంస్థలపై ఐదు లక్షల రూపాయల చొప్పున జరిమానా విధించింది. ఈ పది సంస్థలు ఓరోప్లస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, బాబా ఐరన్ ఇండస్ట్రీస్, అట్లాంటిక్ ఇన్వెస్ట్ అడ్వైజరీ, అవినాష్ వి మెహతా హెచ్‌యుఎఫ్, నవనీత్ అగర్వాల్ అండ్ సన్స్ హెచ్‌యుఎఫ్,



నీరజ్ గాంధీ హెచ్‌యుఎఫ్, అథ్వానీ శ్రీచంద్, అవిరల్ గుప్తా, ఆయుషీ అగర్వాల్, సలోని రుయా ఉన్నాయి. రెగ్యులేటర్ బిఎస్ఇలో లిక్విడ్ స్టాక్ ఆప్షన్స్ విభాగంలో భారీ రివర్సల్ ట్రేడ్‌ను గుర్తించిన సెబి ఈ నిర్ణయం తీసుకుంది. సెబి ఏప్రిల్ 2014 నుంచి సెప్టెంబర్ 2015 వరకు సెగ్మెంట్‌లో నిమగ్న మైన కొన్ని సంస్థల ట్రేడింగ్ కార్యకలాపాలను పరిశోధించింది. ఈ సంస్థలు పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించాయని సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పిఎఫ్‌యుటిపి నిబంధనలు అంటే మోసపూరిత, అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నిషేధం. రివర్సల్ ట్రేడ్‌లు వాస్తవిక స్వభావం లేనివిగా పరిగణించబడుతున్నాయని రెగ్యులేటరీ తెలిపింది. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఫైనాన్షియల్ సర్వీసెస్ రిజిస్ట్రేషన్ సర్టిఇఫికెట్‌ను సెబి రద్దు చేసింది. అలైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్ఎస్ఇలో నమోదిత సభ్యుడు, ఎన్ఎస్‌డిఎల్ డిపాజిటరీ పార్టిసిపెంట్. గతంలో కూడా సెబి కొన్ని సంస్థలకు జరిమానా విధించింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మే 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలకు అమ్మకాల ఒత్తిడితో క్షీణించాయి. చివరికి సెన్సెక్స్ 128.90 పాయింట్లు క్షీణించి 61,431.74 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 46.60 పాయింట్లు నష్టపోయి 18,135.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హీరోమోటో కార్ప్, హిండాల్కో వంటి కంపెనీలు లాభాల్లో ముగిసాయి. అదేవిధంగా దివీస్ ల్యాబ్, అదానీ పోర్ట్స్, ఐటిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐషర్ మోటార్స్, టైటాన్, ఎల్‌అండ్‌టి, బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా కంపెనీల వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి షేరు 2.05శాతం క్షీణించి రూ.418.85 వద్ద నిలిచింది.




# వెబ్ సర్వీసెస్‌లో అమెజాన్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

**ముంబై, మే 18:** భారత్‌లో 2030నాటికి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో రూ.1.05 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టే ప్రణాళికలను 'అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్) ప్రకటించింది. దేశంలో క్లౌడ్ సేవలకు పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. డేటా సెంటర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లలో పెట్టనున్న ఈ పెట్టుబడుల వల్ల 1.31 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఎడబ్ల్యుఎస్ అంచనా వేసింది. నిర్మాణాలు, వాటి నిర్వహణ, టెలీకమ్యూనికేషన్స్ సహా మరికొన్ని రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపింది. 2016-2022 మధ్య ఎడబ్ల్యుఎస్ దేశంలో రూ.30,900 కోట్ల పెట్టుబడులు పెట్టింది. తాజాగా ప్రకటించిన రూ.లక్ష కోట్లతో కలిపి 2030 నాటికి భారత్‌లో కంపెనీ పెట్టుబడులు రూ.1.36లక్షల కోట్లకు చేరుతాయి. దీనివల్ల భారత స్థూల దేశీయోత్పత్తికి రూ.1.94 లక్షల కోట్లు సమకూరుతాయని కంపెనీ తెలిపింది. కంపెనీకి భారత్‌లో రెండు డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్‌లు ఉన్నాయి. ఎడబ్ల్యుఎస్ ఏషియా పసిఫిక్ ముంబై రీజియన్‌ను 2016లో ప్రారంభించారు. ఎడబ్ల్యుఎస్ ఏసియా పసిఫిక్ హైదరాబాద్ రీజియన్‌ను 2022లో తెరిచారు. మరింత పటిష్టమైన వర్క్‌లోడ్‌లను రన్ చేసేలా భారత కస్టమర్లకు ఈరెండు రీజియన్‌లుఎలాంటి జాప్యంలేకుండా సేవలు అందిస్తున్నాయని కూడా ఎడబ్ల్యుఎస్ తెలిపింది.



# పేమెంట్స్ బిజినెస్‌లోకి జొమాటో..

**న్యూఢిల్లీ, మే 18:** ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో పేమెంట్స్ సర్వీసెస్ వ్యాపారంలోకి వచ్చింది. సొంతంగా యుపిఐ సర్వీస్ అందించనుంది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి జొమాటో యుపిఐ పేమెంట్స్ సర్వీసులను స్టార్ట్ చేసింది. తమ యూజర్లు నేరుగా వ్యక్తులు, వర్తకులకు జొమాటో యుపిఐ ద్వారా పేమెంట్స్ చేసుకునే సౌకర్యం తీసుకొచ్చింది. ఇందుకోసం యూజర్లు జొమాటో యాప్‌లోకి వెళ్లి తమ యుపిఐ ఐడిని జనరేట్ చేసుకో వచ్చు. దీన్ని సులభంగానే క్రియేట్ చేసుకోవచ్చు. వినియోగదారులు జొమాటో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి అకౌంట్‌ను తెరవాలి. అందులో యాక్టివ్ జొమాటో యుపిఐ ఆప్షన్‌ను ఎంచుకొని నచ్చిన జొమాటో యుపిఐ ఐడిని సెలక్ట్ చేసుకోవాలి. అనంతరం మొబైల్ నంబర్ను ఇచ్చి బ్యాంకు అకౌంట్‌ను జత చేసిన తర్వాత జొమాటో యుపిఐ జన రేట్ అవుతుంది. దాని ద్వారా జొమాటో యాప్ తోనే పేమెంట్స్ చేసుకోవచ్చని ఫుడ్ డెలివరీ సంస్థ తెలిపింది. దాంతో ఇకపై తమ యాప్‌లో ఏదైనా ఫుడ్ ఆర్డర్ చేయాలనుకుంటే గూగుల్‌పే, పేటిఎం, ఫోన్‌పే వంటి యాప్‌లకు రీడైరెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉండదని, నేరుగా యుపిఐ చెల్లింపులు జరపవచ్చని తెలిపింది.




# అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, మే 18:** అంతర్జాతీయంగా ప్రయాణ సమయాల్లో వ్యయాలకు సంబంధించి అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల (ఐసిసి) వినియోగాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెమిటెన్స్ పథకం (ఎల్ఆర్ఎస్) పరిధిలోకి తీసుకుని వస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ఒకటి తెలిపింది. దీని ప్రకారం అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ మారకంలో చేసే వ్యయాలు ఇకపై ఎల్ఆర్ఎస్ పరిధిలోకి వస్తాయి. ఒక రెసిడెంట్ రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా సంవత్సరానికి గరిష్టంగా 2.5 లక్షల డాలర్ల వరకూ వ్యయం చేసే అవకాశం ఏర్పడింది. 2.5 లక్షల డాలర్లు, లేదా మరేదైన విదేశీ కరెన్సీలో దానికి సమానమైన మొత్తానికి మించిన చెల్లింపులకు ఆర్‌బిఐ నుంచి అనుమతి అవసరం అవుతుంది. అంతర్జాతీయ క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎల్ఆర్ఎస్‌లో చేర్చడానికి సంబంధించి విదేశీ మారక నిర్వహణ సవరణ



రూల్స్, 2023ని మంత్రిత్వ శాఖ మే 16న నోటిఫై చేసినట్లు ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌బిఐతో సంప్రదింపులతో తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.